
40, పైసలు
31-10-69
ఆంధ్ర సచిత్ర వార పత్రిక


అన్నిశుభకార్యములకు
శుభప్రదమైన
పానీయం
గోల్డ్ స్పాట్
GOLD SPOT

గించరాదని హిందీలో మాత్రమే ప్రసంగించాలని వారు (జ. సంఘంవారు) సభలో వాదించి' అంటూ వ్రాసుకుపోయారు. జనసంఘంవారు శ్రీ రాధాకృష్ణన్ గారిని హిందీలో మాత్రమే ప్రసంగించాలని ఎప్పుడూ అన్న గుర్తు లేదు. వారిని వారి మాతృభాషలో అయినా ప్రసంగించమని కోరారు.

హిందీ మీద ద్వేషం వుంటే వుండవచ్చు. అంతే కాని తెలిసీ తెలియని వివరాలతో జనసంఘం వారిని ఈ విధంగా అపనిందల పాలు చేయప్రయత్నించడం అంత మంచిది కాదేమో.

తెలుగువారికి తమ భాష మీద అభిమానం లేకపోగా హిందీ ప్రాంతీయులకు తమ భాష మీద అభిమానం వుంటే అదేమో తప్పుగా ప్రచారం చేయడం భావ్యం కాదు. హిందీని తెలుగువారి మీద రుద్దడం ఎప్పుడూ జరగదు. తెలుగు ప్రాంతంలో కార్యకలాపాలు ప్రభుత్వానివి సైతం తెలుగులో జరిగితే హిందీ ప్రసక్తియే లేదు.

తెలుగుకు ఇంగ్లీషు కన్నా హిందీ దగ్గర భాష. ఇంగ్లీషు హిందీ రాని తెలుగు వారెవరైనా ఈ విషయం అంగీకరిస్తారు.

పె. ల. నా. రాజు (బిలాస్‌పూర్)

ముగ్గురు మూర్ఖులు

'ముగ్గురు మూర్ఖులు'లోని ముగ్గురూ రామాటాడుకునేసంభాషణ చదువుతుంటె వాళ్ళు మూర్ఖులు కాదు, మేధావులు అని అనిపిస్తోంది. ఈవారం (17.10.69) సంచికలో ముగ్గురు మూర్ఖులు శీర్షికలో రబాత్ సమావేశం గురించి వ్రాస్తూ మనది సెక్యులర్ రాజ్యం కనుక మనదేశాన్ని

ఉత్తరాలు

ఆహ్వానించకపోవటంలో తప్పు లేదన్నారు. అక్కడ రాజా నిజం మత సమేయం లేనిదేశం మనది అని మన నాయకులు ఘోష పెడుతుంటారు. రబాత్ సమావేశం విషయంలో సెక్యులర్ అనే విషయం ఎందుకు గుర్తు లేదు!

ఉత్తర వియత్నాం ప్రభుత్వం శ్రీ కౌల్ రాకను వాయిదా వేసుకున్నది అని వ్రాస్తూ మన ప్రభుత్వం ఆ విషయాన్ని అవమానంగా తీసుకొనలేదు — అని వ్రాశారు. ఇందుకు మరొక ఉదాహరణ న్యూయార్కు నుండి తిరిగి వచ్చాక, మన విదేశాంగ శాఖామాత్యులు శ్రీ దినేష్‌సింగ్ అన్న మాటలు వారు 'రబత్ సమావేశంలో భారత దేశంకు అవమానమేమి జరగలేదు. మనమేమీ బాధపడనక్కరలేదు' అంటూ తెల్పారు. 'ముగ్గురు మూర్ఖులు' శీర్షిక ద్వారా, పాఠకులకు చక్కని ఆలోచనా శక్తిని రేకెత్తిస్తున్న శ్రీ 'మహేష్' అభినందనీయులు.

—ఎల్. ఎస్. ఎన్. శర్మ., (నడిగూడెంక లపి,)

గేయం

10.10.69 ఆంధ్రపత్రిక వారపత్రిక సంచికలో, ప్రచురించిన 'శిశిర' గారి 'అభాగ్యోపాఖ్యానం' చదివి తెలుగు తల్లి దుస్థితికి కంట తడిపెట్టని ప్రవాసాంధ్రులు లేరు. ఈ కష్టిటి సందేశాన్నైనా, తెలుగు కుహనా జనులు, ఆలకిస్తారన్నదే నా ఆశ. 'శిశిర' గార్కి నా అభినందనలు.

—జి. జయలక్ష్మి, (కౌటూర్, మ. ప్ర.)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 31—10—'69

శ్రీ సౌమ్యనామ సం॥ ఆశ్వయుజ బ. బహుళ షష్ఠి,

సంపుటము: 63 సంచిక: 7

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు:
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీథి, మద్రాసు-1

పోస్టుద్వారా

సంవత్సర చందా	26.00
6 మాసముల చందా	13.00
3 మాసముల చందా	6.50

విషయసూచిక

ముఖచిత్రం: 'కథానాయకుడు'లో జయలలిత,



సర్వనాశన సమరం
సమయానికి లోబడిపోయాను ఎంతఅదృష్టం?
గేటుదాటిన మంత్రులకు స్వస్తి -ఇందిర చర్య!
లోపలి జబ్బు!
బెంగాల్ ఫ్రంటు
కేరళ ఫ్రంటు
స్వతంత్ర కాంగ్రెసు
ఇది కలయేనా?

నాసర్ - ఇస్రాయిల్ - కాంగ్రెసులో యుద్ధాలు

కాంగ్రెసు పార్టీ అంతఃకలహాల తీర్మానం ఇస్రాయిల్—నాసర్ పద్ధతి మీద ఉన్నట్లు తోస్తోంది. ఇస్రాయిల్‌ని అరబ్బు నేల మీద నుంచి తుడిచి వెయ్యాలని నాసర్ సంకల్పం, సిండికేట్‌ని నాశనం చెయ్యాలని మేడమ్ గాంధి సంకల్పం. ప్రస్తుతం యుద్ధపు [illegible] ఆమె చేతుల్లోనే ఉన్నాయి. [illegible], పదవి, పోస్టులే స్థానాలు ఉన్నాయి. ఆమె, ఆమె అనుచరులు కలిసి పత్రికలలో విమర్శలని [illegible] సారవేశారు. దీని కోసం వివిధ విధానాలని అనుసరించారు. [illegible] సంపాదకుడు మారిపోయాడు. [illegible] శ్రీ [illegible] శ్రీ ఫ్రాంక్ మొరేస్ [illegible] ప్రజాస్వామ్యం [illegible]

ప్రధానికీ ఇబ్బందే

నేటి భారతదేశంలో [illegible] పరిస్థితి ఎలాగ ఉందో ఒక పెద్ద [illegible] ప్రధాన శీర్షికని బట్టి గ్రహించవచ్చును. ప్రధానమంత్రికి ఇబ్బంది పెట్టటానికి అఖిలభారత కాంగ్రెసు కమిటీ వారు అక్టోబరు 30వ తేదీన [illegible] 'నోటీ' ఇంచబోతున్నారు. ఈ 'నోటీ' సూక్ష్మార్థం ప్రభుత్వం బెంగుళూరులో ఆమోదం చేసిన 10 అంశాల ఆర్థిక విధానాన్ని అమలుపరచటం లేదని, అని ఈ శీర్షిక కింద ఉంది.

బెంగుళూరు ఆర్థిక విధానం ఎలా తయారు అయిందో? అది మేడమ్ గాంధిగారు [illegible] కదా? [illegible] ఏ సందర్భంలో రాసినది? అది రబాత్ [illegible], ప్రధానమంత్రి కుటుంబ స్నేహితుడూ అయిన మియాఁ ఫఖ్రుద్దీన్ అలీ అహమ్మద్‌కి రాసిన ఉత్తరంలోని కదా? ఈ ఉత్తరం ఆధారంగానే కదా కొంతమంది తీర్మానం తయారు చేశారు? దీనివల్ల ప్రధానమంత్రికి వచ్చే ఇబ్బంది ఏమిటి?

బ్యాంకుల జాతీయ పథకం తయారు చేసినవారు శ్రీ టి.టి. కృష్ణమాచారిగారు. బెంగుళూరు తీర్మానం తర్వాత ఈ పని జరిగింది. ఈ పని వల్లనే భారతదేశంలో పెట్టుబడి నిలిచిపోయిందని మేడమ్ గాంధిగారే అన్నారు. దీనిని పొగిడినవారు వ్యాపారస్థులు, రాళ్లు విసురుకొనేవారు, రిక్షావాళ్లు లాగేవారు.

...బాద్‌షాఖాన్ వల్ల...

ఈ దేశం ఎప్పుడెప్పుడు నుంచీ శ్రీ బాద్‌షాఖాన్ కాంగ్రెసు నాయకులని 'స్వార్థపరులనీ, ఉద్యోగాల కోసం పోరాడేవారినీ', [illegible] ఇటువంటి మాటలు చెప్పారు. ఈ మాటలు ప్రధానమంత్రిని ఇబ్బంది పెట్టటం లేదా?

...రబాత్ వల్ల కాదా?

రబాత్ ఇస్లామిక్ సమావేశం నుంచి మనని [illegible] ప్రధానమంత్రికి ఇబ్బంది కలిగించటం లేదా? శ్రీ ఎస్. ఎస్. మిశ్రా [illegible] పత్రికలో పెద్ద ప్రకటన ఒకటి చేశారు. అది ఇబ్బంది పెట్టేదిగా లేదా?

మేడమ్ ఇందిరాగాంధిగారు తను విధానాలని బలపరుస్తున్నంత మాత్రాన కమ్యూనిస్టులు (పత్రికలు) ఆమె పక్షాన ఉండటంలో ఆశ్చర్యం లేదు. రూపాయి మారకం విలువ తగ్గించినప్పుడు వారు చేసిన విమర్శ ఎంతో తీవ్రంగా ఉండింది.

కమ్యూనిస్టుల ఉపాయంలో పెద్ద రహస్యం ఏమీ లేదు. కాంగ్రెసుని విభాగించాలి, నాశనం చెయ్యాలని వారి ధ్యేయం. కాంగ్రెసు ఒక్కటే కదా భారతదేశంలో నిలకడ కలది! ఢిల్లీ 'పేట్రియట్' పత్రిక చదివిన వారందరికీ ఈ సంగతి అర్థం అవుతుంది. మేడమ్ గాంధిని కమ్యూనిస్టులు బలపరచటంలో అర్థం ఇదే.

సవాళ్ళు...


అక్టోబరు 9వ తేదీన ప్రధానమంత్రిగారు, జగజీవనరామ్ గారు ([illegible] కొత్త అధ్యక్షుణ్ణి అంటున్నారు) రబాత్ [illegible] మియాఁ ఫఖ్రుద్దీన్ అలీ అహమ్మద్, అభినవ శివాజీ యశ్వంతరావు బల్వంతరావు చవాన్ కాంగ్రెసు అధ్యక్షుడికి ఒక ఉత్తరం పంపారు. కాంగ్రెసు అధ్యక్షుడి పద్ధతి నియంతృత్వ పద్ధతిగా ఉన్నదని వారందరూ ఆరోపించారు. శ్రీయుతులు కమలాపతి త్రిపాఠి, సి. సుబ్రహ్మణ్యంలని కార్యాచరణ సంఘంలో నుంచి తీసివెయ్యటం ఈ ఆరోపణకి ఆధారం అయింది. ఇది అవగానే మేడమ్ గాంధిగారు మరొక పర్యటన మీద వెళ్లారు. శివాజీ అఫ్జల్‌ఖాన్‌ని ఆలింగనం చేసుకుంటూనే ఉదరాన్ని పొడిచాడు, ఇది చరిత్రలో ఒక అంశం. [illegible] సవాలు చేస్తూ మేడమ్ గాంధిగారు అన్నారు. తమని బలపరుస్తున్న వారందరినీ బయటికి తోసి వేస్తున్నారు. అని. 'ఈ సవాలుని స్వీకరించటం జరుగుతుంది.' అన్నారు. అసలు వారి పక్షం వారే [illegible] శ్రీ సి. బి. గుప్తాని, [illegible] శ్రీ దేశాయిని బంధించి వేద్దామని చూస్తున్నారు. [illegible] శ్రీ సంజీవరెడ్డిని బలపరచారు. శ్రీ ఎల్. ఎన్. మిశ్రా కలకత్తాకి వెళ్లి అతుల్యఘోష్‌ని తమ పక్షానికి మార్చుకుందామని చూస్తున్నారు. తమ పక్షం ఒకటే ఉందని మేడమ్ గాంధిగారు అంగీకరించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప ఈ మాట ఉత్తరాలేమీ రాయలేదనీ, అసలు పార్టీ నియమ నిబంధనల ప్రకారం ఏది పరిస్థితి [illegible] అడిగామనీ వెల్లడించారు. అంతే, కాంగ్రెసు ఆఫీసులో అనవసర మాటలు ప్రధానమంత్రికి అంద చెయ్యటం జరుగుతోందన్న మాట. ఇది పోలీసు రాజ్యం గుర్తు. ఈ పెత్తనాల్లో శ్రీయుతులు త్రిపాఠి, సుబ్రహ్మణ్యంలు మరికొంత కాలం కాంగ్రెసు కార్యాచరణ సంఘంలో ఉండ గలుగుతున్నారు. కనీసం, వారిద్దరికీ అక్టోబరు 30వ తేదీన జరిగే సమావేశానికి రమ్మని ఆహ్వానం వచ్చింది.

అంతరాత్మ లేని మంత్రులు

మేడమ్ గాంధిగారు రాజధానికి రాగానే, 'పార్టీలో ప్రమాదం ఏమీ లేదు.' అంటూ కొందరు మంత్రులు అది తీసివేశారు. వీరికి ఈ సారి 'అంతరాత్మ' అనే [illegible] లేదు. అంతఃపుర ఉద్యోగాలు పట్టుకున్నారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు రాయబారాన్ని నడిపిస్తున్నారు. ఇది గమనించదగ్గది. రాయబారం



ఆంధ్రప్రదేశ్ 'నాట్యసంఘము' ఆధ్వర్యమున, ఉత్తరాంధ్ర ప్రాంతీయ సంఘమువారు ఏర్పాటుచేసిన నాటిక పోటీలలో ఉత్తమ నాటకముగా ఎన్నుకోబడిన "ఇదే ఆత్మహత్య" దర్శకుడు శ్రీ పి. రంగనాథరావు బహుమతిని స్వీకరిస్తున్నప్పటి ఛాయాచిత్రం. ఈ నాటకము వరకు శ్రీనివాస్ పోషించిన "ఆదినారాయణ" పాత్ర ఉత్తమ నటునిగా ఎన్నికచేశారు.

చెయ్యటానికి ఆయనే తగిన వ్యక్తి. ఎందుకంటే శ్రీ మొరార్జీదేశాయిని ఓడించి మేడమ్ గాంధిని ప్రధానమంత్రిని చెయ్యటానికి ఆయన చాలా కృషి చేశారు. ఆయన నెహ్రూ కుటుంబానికి ఆప్తమిత్రుడని అందరికీ తెలుసు. శ్రీ కామరాజుకి కూడా ఆయనంటే నమ్మకం ఉంది. ఆయనకి అమెరికా అంటే, ఇష్టంలేదు, రష్యాపక్షపాతం ఉంది. బ్యాంకులని జాతీయం చెయ్యటం అనేది ఆయన ఆలోచనే. ఇంకా చెప్పాలంటే, వ్యయంమీద పన్ను (దానిని తర్వాత రద్దు చేశారు,) ఏన్యుటీ డిపాజిట్ స్కీము కూడా ఆయన సృష్టించినవే. ఇక శ్రీ ఎస్. కె. పాటిల్, ఇతర సిండికేట్ సభ్యులమీద ఆయన అభిప్రాయాలకి మంచి ప్రచారం ఉండేది.

'ప్రమాదపరిస్థితి లేదు'

ఇటువంటి పెద్దమనిషి మధ్యవర్తిత్వం మేడమ్ గాంధికి నచ్చి ఉండాలి. కాని, ఆమె మాత్రం, 'పార్టీలో ప్రమాద పరిస్థితి ఏర్పడలేదు', అని ఊరుకున్నారు. ఇక మధ్యవర్తిత్వం ఎందుకు. రాయబారి ఎందుకు?


శ్రీ టి. టి. కె. రాజధానిని వదిలి చాలా కాలం అయింది. అందుచేతనే కాంగ్రెసుసంరక్షణా ఆపేక్ష ఆయనలో జనించి ఉండవచ్చు. మేడమ్ గాంధిగారు భారతదేశం మీద తమ పాలన వదులుకోవటానికి సిద్ధంగా లేదు. శ్రీ చవాన్ పిల్లి మంత్రం ఆమెకి తోడ్పడింది. బాబూ జగజీవన్‌రామ్‌గారు ఆమెని సమర్థించకపోరు — అది ఆయన శ్రేయస్సు కోసమే అయినా. ఈ రాజకీయాల ధర్మమా అంటూ ఆమెకి బాబూజీ ఎంత ముఖ్యమయిన వ్యక్తో తెలిసింది. వారిద్దరూ ఒకరినొకరు బలపరుచుకుంటున్నారు. మేడమ్‌గాంధిగారు వారిని ఆదాయంపన్ను గొడవ నుంచి రక్షిస్తున్నారు. వారు కేంద్రమంత్రిగా ఉన్నంతకాలం వారి అనుచరుల సంఖ్య తగ్గదు. ఇది అంతపెద్దదికాకపోయినప్పటికీ అతిశయోక్తి వల్ల పెరుగుతూ వచ్చింది. ఇక 'షెడ్యూల్డ్‌కులం' అనేది రాజకీయంగా ప్రయోజనాలు కలది. అధికారంలో ఉన్న వారినిబట్టి ఇది వారి వైపు మొగ్గు చూపుతుంది.

సంధి వద్దా!

అసలు సంధి అనేది కుదరనివ్వని వారు ప్రధానమంత్రివర్గంవారే. ఎలాగయినా ఎదుటివారిని కార్యాచరణ సంఘంలో నాశనం చెయ్యటానికి నిశ్చయించుకున్నారు. దేశంలో అరాజకం పెరిగిపోయి కమ్యూనిజం రాకుండా చూడాలని అంటె శ్రీ టి. టి. కృష్ణమాచారిగారు దేశం ఒకసారి పర్యటించటం మంచిది.

ఒకవేళ శ్రీ టి. టి. కె. మధ్యవర్తిత్వం మేడమ్ గాంధి గారికి అనుకూలంగా ఉండకపోతే, శ్రీ కృష్ణమాచారి తీర్పుని ఆమె శిరసావహిస్తారా? సంతకం పెట్టి తప్పించుకున్నవారి మాటలకి విలువ ఏమిటి? న్యూఢిల్లీని మూడు సంవత్సరాలకి వెనుక వదిలి వెళ్లిన శ్రీ కృష్ణమాచారిగారికి కొన్ని విలువల మార్పుల గురించి తెలియక పోవచ్చు.

కాంగ్రెసుపార్టీ ఐకమత్య తీర్మానం నాసర్—ఇస్రాయిలీ పద్ధతిమీద ఉన్నట్టుంది. నాసర్ ఇస్రాయిల్‌ని పూర్తిగా నాశనం చెయ్యటానికి పూనుకున్నట్టే మేడమ్‌గాంధిగారు సిండికేట్‌ని... ●



నిరంతర త్రయం

మల్లాది సూరిబాబు



■ నిరంతర త్రయం! యిదేమాట మన స్సులో ఎందుకనోగాని పదేపదే మారు మ్రోగింది.

'నేలను దిగిన విమానం ఆగిపోయింది.

'ప్రొఫెసర్ శివచరణ్' అని మెత్తటి కంఠం తియ్యగా పిలిచింది.

'ఎస్ ప్లీజ్' అని తలఎత్తి ఆటువంక చూశాను.

'మిమ్మల్ని అరెష్టు చెస్తున్నాం'

నేను ఏదో చెబుదామనుకున్నాను. కాని నా గుండెకు గురిపెట్టిన రివాల్వరు చూడ గానే, చెప్పడం అనవసరమనిపించింది.

'పారిపోవడానికి ప్రయత్నం చెయ్యటం వృధా'

'ఆ ఆలోచన నాకు యింతవరకూ రాలేదు'

దిగిపోతున్న తోటి ప్రయాణీకులు నా వంక తిరిగి తిరిగి చూస్తున్నారు.

ఒకతను నాకు వినబడేలాగా 'స్మగ్లర్' అని అన్నాడు.

నన్ను బంధించిన వారివంక ఒక్కసారి చూచి 'అయామ్‌రెడీ' అని అన్నాను.

'పద!' అని ఒక కంఠం ఆజ్ఞాపిం చింది. ఒక రివాల్వర్ నా వెన్నున నాటింది.

విమానం దిగి ఎయిరోడ్రోమ్‌లో ఇంట ర్నేషనల్ లాంజి లోకి వచ్చాం!

ఒక ఆఫీసరువచ్చి 'ట్రాన్సిట్‌పాసెంజర్' అని అడిగాడు. నా ప్రక్కనున్న ఆఫీసరు 'డిపోర్టేషన్' అని అన్నాడు.

నేనేం మాట్లాడలేదు. ఆకాశమంత కోపం వస్తోంది. అంతలోనే పెద్ద పెద్ద పెట్టున నవ్వాను.

'ఎందుకా నవ్వు?' అని అడిగారు.

'అతిథులకి మీ దేశంలో యిచ్చే మర్యాద యిదన్నమాట?'

'నువ్వు అతిథివి కాదుగా!'

'నా ఎక్సిక్యూటివ్ బ్యాగ్ తీస్తే అందులో మీ దేశం పంపిన ఆహ్వానపత్రం వుంటుంది: అంతేకాదు మా అంబాసిడర్‌కు ఫోనుచేస్తే ఆయన నన్ను గురించి హామీ యివ్వగలడు'

'ఆయన ఆజ్ఞ మీదటనే నిన్ను అరెష్టు చేస్తున్నాం'

నేను ఒక్కక్షణం ఏం మాట్లాడ లేదు

'దిస్ ఈస్ ఎ క్రేజీ వరల్డ్' అని అన్నాను.

'కీప్ మూవింగ్' అని నా వెంటవున్న వాళ్లు అన్నారు.

కష్టమ్సు కౌంటరు దగ్గరకు వచ్చాం! లౌడ్‌స్పీకరులో ఎవరిదో కంఠం విని, వినిపిస్తోంది. 'ప్రొఫెసర్ శివచరణ్ ఫ్రమ్ ఇండియా ఎ ఫ్రెండ్ ఈజ్ వెయిటింగ్ ఫర్ యూ' నేను ఉలిక్కిపడ్డాను.

నా కోసం వేచియున్న ఈ స్నేహితు డెవరు?

నేను ఈ దేశం వస్తున్నట్టు ఎవరికీ తెలియపరచలేదే!!

పోలీసులకి తెలిసినట్టుగానే పీళ్లకూ తెలిసివుండవచ్చు. లౌడ్‌స్పీకర్ మళ్లీ మళ్లీ హెచ్చరించింది. కష్టమ్సు డిపార్టుమెంటు దాటగానే నా కళ్లు ఆనందంతో మిల మిలా మెరిసాయి.—

మా దేశపు అంబాసిడర్ అక్కడ నిల బడి వున్నాడు. కాబట్టి నాకోసం వేచి

యున్న స్నేహితుడు ఈయనే అన్నమాట!!

ఆయిన్ను చూడగానే నేను నమస్కారం చేసాను. నన్ను ఆయన గుర్తుపట్టలేదు.

నాకు వళ్లుమాలిన కోపం వచ్చింది. ఏదో చెబుదామని అనుకొన్నాను.

'టేక్ హిమ్ టు సోలాటి' అని ఆయన అన్నారు.

'సోలాటి'!! చాలా ఖరీదైన హోటలు పేరు. నేనేం మాట్లాడలేదు.

హోటలుకు చేరాం. వాళ్లు నన్ను 605 రూమ్‌లో దిగబెట్టి వెళ్లిపోయారు.

గది బయట ఆరున్నర అడుగులు పొడుగు రెండువందల యాభై పౌనుల బరువుగల వ్యక్తి నిలబడి వున్నాడు.

నేను గది తలుపు తీసుకుని బయట వరండాలోకి వెళ్లబోయాను. 'స్టే ఇన్ యువర్ రూమ్' అని సింహగర్జనలాంటి ఆజ్ఞ వినిపించింది. నేను ఉలిక్కిపడి వెనక్కి తిరిగాను. అతని చేతిలో రివాల్వరు నా గుండెకు గురిపెట్టి వుంది.

ఆ మనిషి వంక ఒక్కసారి పరకాయించి చూశాను. ఇతన్ని ఎక్కడో చూశాను అని మనస్సు పదే పదే చెబుతోంది.

ఎప్పుడా? ఎక్కడా? అని మనస్సుని పదే పదే ప్రశ్నించాను.

రివాల్వరు యింకా చేతిలోనే వుంది. అతని ముఖంలో చిరునవ్వు కనిపించింది.

'మనిలా' అని అన్నాడు.

నేను ఉలిక్కిపడ్డాను.

'నంద్యా!'

లిడో—డెస్ నౌడా. బొమ్మదగ్గర

నా మనస్సు ఒప్పుకోవటానికి యిష్టపడటం లేదు.

'999 విత్ అవుట్ ఫిల్టర్స్'

నో! నో!

మిస్ సోని పకావన్!!

'ఉద్దమ్ సింగ్??'

దటీజ్ రైట్'

ఇద్దరం ఒక్కసారి నవ్వాం!!

'గడ్డం తీశేశావేం?'

మనుష్యులు గుర్తుపట్టనంత కాలమే మన బ్రతుకులు.'

'ఇదంతా ఏమిటి?'

'అనవసరపు ప్రశ్నలు అడగకపోవడమే మంచిది!!

'కెన్ ఐ స్లీప్?'

'ష్యూర్'

పడుకున్నానన్న మాటేగాని కంటికి నిద్దర దూరమైంది మనస్సులో వెయ్యి గొంతుకలతో అడిగిన ప్రశ్న

ఏమిటి యిదంతా.

టెలిఫోను ఎంత సేపటినుంచి మోగుతోందో నాకు తెలియదు.

నేను కలత నిద్దరలోనే 'హలో!' అని అన్నాను.

అవతలి కంఠం 'సోన్యా! అని తియ్యగా అన్నది. నేను 'శివచరణ్!' అని అన్నాను.

మళ్లీ ఆ తియ్యటి కంఠం—'రాం సింగ్?' అని అన్నది నేను ఉలిక్కిపడి 'సోన్యా?' అని ఆశ్చర్యంలో అడిగాను.

'చేప ఎగిరింది!' అని ఒక మొగకంఠం అటునుంచి పలికింది.

నేను ఆశ్చర్యపడి—'ఎందుకని?' అని అడిగాను. యీసారి ఆడకంఠం 'పక్షి యీదింది' అని అన్నది. నాకు మంచికోపం వచ్చింది. 'డోన్ట్‌వేస్ట్ మై టైమ్!'

మొగకంఠం 'టెన్ గ్రాండ్' అని అన్నది.

'ఫూల్స్' అని నేను టెలిఫోను పెట్టేశాను.

మళ్లీ టెలిఫోను మ్రోగింది—నేను చిరాగ్గా 'ఆపరేటర్' అని అన్నాను.

'రేపు బౌద్ధనాథ్ మందిరం—పొద్దున్న పదిగంటలు.

'వాట్!'

అవతల ప్రక్కన టెలిఫోను పెట్టేశారు.

మర్నాడు ఉదయం తొమ్మిది గంటలకి కాన్ఫరెన్స్‌కి బయలుదేరాను.

నావెంట ఉద్ధమ్‌సింగ్ కూడా వున్నాడు కారువచ్చింది. కారులో యిద్దరు పరాయి వాళ్లున్నారు.

నేను సందేహించాను—'ఫ్రెండ్స్'...అని అందులో ఒకతను అన్నాడు. నేను తటపటాయించాను.

'బాడీగార్డ్స్' అని ఉద్ధమ్ సింగ్ అన్నాడు.

'నేను మన అంబాసిడర్ని కలుసుకోవాలి'

'సారీ నాట్ పాజిబుల్?'

'వై?'

'హి హాజ్ లెఫ్ట్‌ఫర్ ఇండియా'

'ఐసీ!!'

ఇంతలో ఒక వ్యాను పోలీసులు వచ్చారు. అందులో నిన్న నన్ను అరెస్టు చేసిన ఇనస్పెక్టరు కూడా వున్నాడు ఇంకొక జీపులో కొంతమంది పోలీసు ఆఫీసర్లు వున్నారు.

'ఎందు కిందంతా?'

మీరు ఇండియాకు క్షేమంగా చేరేదాకా యీ ఏర్పాట్లు చెయ్యవలసిందని ఆజ్ఞ.

'ఓ. కె. లెటజ్‌గో.'

మాకార్లు ట్రాఫిక్ థర్డ్ లేన్‌లో వెళ్లడం మొదలపెట్టాయి.

పోలీసులు వెయ్యికళ్లలో మా కారుని కనిపెట్టి చూస్తునేవున్నారు.

ఒకచోట ట్రాఫిక్‌సిగ్నల్ రెడ్‌లైట్ చూపించగానే మాకార్లు ఆగాయి. ఎదుట నుంచి ఒకకారు రివ్వునవచ్చి మమ్మల్ని దాటి వెళ్లిపోయింది,

బ్రహ్మాండమైన వెలుగు... శబ్దం... తరువాత ఏం జరిగిందో నాకు తెలియదు.

అంతా చీకటి!!!

ఈ చీకటి ఎన్ని యుగాలకి తొలగిందో తెలియదు. కన్ను తెరిచేసరికి అంతా అయోమయంగా వుంది.

ఒక్క విషయంమాత్రం తెలుసు అది హాస్పిటల్ కాదని. కన్నులముందు ఎటు చూసినా చీకటే.

'ఉద్ధమ్‌సింగ్' అని పిలిచాను.

ఒక చల్లటిచెయ్యి నా నుదుటిమీద సోకింది; ఒక మెత్తటి కంఠం 'పడుకోండి.'

కాని నిద్దరే దూరమయింది. ఆకంఠం ఎక్కడో ఎప్పుడో విన్నట్టుగా లీలగా గుర్తు. కాని ఆ వ్యక్తి యిక్కడెందుకుంటుంది?

అనేక వసంతాల క్రితం ఒకనాటి పున్నమినాడు గులాబిరంగు చీరకట్టుకువచ్చింది.

'లైట్ ప్లీజ్!' అని అన్నాను.

నిశ్శబ్దం చీల్చుకుంటూ ఒక నిట్టూర్పు వచ్చింది. మనస్సు ఎంతో తేలిక అయింది.

ఒక మెత్తటిచెయ్యి నా చేతిని తనచేతిలోకి తీసుకుంది.

'మెహర్' అని పిలిచాను.

'మరిచి పోలేదన్నమాట' అని ఉర్దూలో ఆ కంఠం ప్రశ్నించింది. నా

మనస్సు ఆనందంలో వెఱ్ఱివరుగులు తీసింది.

'నిన్ను చూడనీ ఒక్కసారి ప్లీజ్' అని అన్నాను.

లైటు వెలిగింది. నా జీవితంలోకి మళ్లీ వసంతమొచ్చింది.

'మెహర్! మెహర్' అంటూ చేతులు జాచాను. ఆమె నా కౌగిలిలో యిమిడి పోయింది.

'ఎన్ని యుగాలకి నిన్నుచూశాను'?


'పన్నెండు పంవత్సరాలు' అని ఒక

మొగకంఠం బదులు పలికింది. నేను ఉలిక్కిపడి అటు చూశాను. మెహర్ సిగ్గుపడి నాకు దూరమైంది.

ఆనందంతో నా మనస్సు వెల్లువలా పుబికింది. కాని అంతలోనే — నిజం నన్ను తాచుపాములాగా కాటేసింది.

ముఖం ప్రక్కకి తిప్పుకుని వడుకున్నాను.

అతను 'నేను! గుర్తు పట్టలేదా ?'



అని అడిగాడు.

'ఆరువేల వంవత్సరాలనుంచి గుర్తు పట్టడానికి ప్రయత్నం చేస్తున్నాం' అని అన్నాను.

'నేను నీకు స్నేహితుడిని.'

'పన్నెండు నంవత్సరాలక్రితం!

'సింగ్ పో మీదకూడా నీకు కోపమేనా?'

'దయచేసి వెళ్లిపొండి యిక్కడ నుంచి. ప్లీజ్ గో ఎవే!'

'నా మాట వినవూ' అని మెహర్ అడిగింది.

'నన్ను బాధపెట్టి చంపకండి. వెళ్లిపొండి దూరంగా వెళ్లిపొండి' అని బిగ్గరగా అరిచాను

లైటు ఆరిపోయింది.

'ఐయామ్' సారీ అని అతను అన్నాడు

మెహర్ కన్నీరు నాకు వినిపిస్తోంది

హే భగవాన్! అని నా మనస్సు ఆక్రోశించింది.

చీకటిలో ఏదో నీడ నా దగ్గరకు నడిచి వచ్చింది,

స్లీప్ మై ఫ్రెండ్ స్లీప్ వెల్!!' అని అన్నది. కండలోకి సూది కసుక్కున గుచ్చుకుంది.

మళ్లీ మెలుకువ వచ్చేసరికి ఎన్ని యుగాలు గడిచిందో నాకు తెలియదు

'మెహర్' అని పిలిచాను

ఉద్ధమ్‌సింగ్ ముఖం కనిపించింది

'నువ్వా!' అని అన్నాను

'నేనే' అని అన్నాడు

'అంటే అదంతా కల అన్నమాట'

'కలకాదు నిజమే'

'ఐతే మరి వాళ్లేరి ?'

'ఇందాకనే వెళ్లారు. ఇప్పుడే వస్తారు'

'రియల్లీ !'

'ఎస్.'

థాంక్‌యూ! థాంక్‌యూ!

మనస్సు ఒక్కసారి పన్నెండు వసంతాలు వెనక్కి పరుగెత్తి పారిపోయింది.

ఢిల్లీ కరోల్ బాగ్‌లో ఆగింది. 1955 సంవత్సరం! దసరా విజయదశమి గడచిన రెండు రోజులకి నేను ఢిల్లీలో అడుగుపెట్టాను.

అది చాలా విచిత్రమైన సంవత్సరం. కొత్తగా ఉద్యోగంలో చేరటం! మొదటి సారిగా ఢిల్లీరావటం!





బందీ గోద్రెజ్ నం.1లో చేయబడింది

గోద్రెజ్ నం.1 యొక్క మృదు మధురమైన గులాబీ పరిమళం, స్నానంచేసిన తరువాత, చాలా సేపు మీ వెనువెంట తారాడుతూ ఉంటుంది. మీగడ వంటిదాని పుష్కలమైన నురుగు మీ చర్మాన్ని లాలిస్తుంది; దానిని అతిక సౌందర్యవంతం చేస్తుంది.

గోద్రెజ్ నం. 1 విస్తారమైన మన్నిక గల, సౌందర్యపు సబ్బు.

నిరంతరత్రయం

అన్నింటికన్నా ముఖ్యం — మొదటిసారిగా జీవితంలో ప్రేమను పొందటం !!!

ఆ రోజు అన్నిరోజులలాగానే ప్రారంభమైంది. ఉదయం ఎనిమిది గంటలు కొడుతూవుండగా నా గదిలో టెలిఫోను మ్రోగింది.

మా జనరల్ మేనేజరు కంఠం. నేను గుడ్‌మార్నింగ్ చెప్పేలోపలే—

'రేపు సాయంకాలం బయలుదేరి ఢిల్లీ వెళ్లు. అక్కడ రెండు నెలలపాటు ఎక్సిబిషన్‌లో మనసంస్థ తరపున పని చెయ్యి, ఇంటిదగ్గర కావలసిన ఏర్పాట్లు నేను చేస్తాను.'

నేను ఏదో చెబుదామనుకున్నాను. అవతలి కంఠం 'గుడ్‌లక్' అని పలికింది అంతటితో ఆగిపోయింది.

ఈ ఢిల్లీ ఎక్సిబిషన్ సంగతి నేను విన్నాను. కాని దాని బాధ్యత నామీద పడుతుందని ఏనాడు నేను అనుకోలేదు. కారణం రెండువేలకు పైగా జనాభా వున్న మా సంస్థలో నేను అందరికన్నా జూనియర్ని.

అతిరథుల్ని మహారథుల్ని వదిలి ఈ అంగుష్ఠ మాత్రుడిని ఈ పనికి ఎందుకు నియమించారా అనేదే ఆనాడు మథన పెట్టిన జటిల సమస్య.

దానికి సమాధానం ఢిల్లీలో దొరికింది.

నేను ఢిల్లీకి చేరిన నాటి ఉదయం చలి మెండుగానే వుంది.

నన్ను కలుసుకోవడానికి స్టేషనుకు ఇద్దరు వ్యక్తులు వచ్చారు.

ఒకాయన సుదర్శన్‌సింగ్, రెండవ అతను రామ్‌మోహన్. ఇద్దరూ నాకు అపరిచితులు కాని మా అందరిపని ఒకచోటనే.

'మీకు ముఖర్జీగారి బరసాతీలో మకాం ఏర్పాటు చేశాం.' అని అన్నారు.

ఆయన ఎవరూ అని అడిగాను. 'ఫారిన్ ఎఫైర్స్' అని సమాధానం వచ్చింది.

అది మూడంతస్తులమేడ. మేడమీద గది మా ముగ్గురికి. నన్ను గదిలో వదిలి పెట్టి వాళ్లు 'రిలాక్స్' అంటూ వెళ్లిపోయారు.

రిలాక్సేషన్? దానికోసమనే కిటికీ దగ్గరకు వచ్చి నిలబడ్డాను.

ఎదురుగా మేడమీద ఒక అందాలభరిణ, నిలబడి వుంది.

నేను చిరునవ్వుతో పలకరించాను. కొంటెతనాల కోపంతో నావంక చూచి గిరుక్కున వెనక్కితిరిగి క్రీగంట నన్ను పలకరించి—

చిన్నది హొయలు చూపుతూ చెంగున లేడిలా ఒక్కంగలో మాయమైంది.

'హలో సాబ్ !' అని ఒక కమ్మటి కంఠం పలుకరించింది. వెనక్కి తిరిగి చూశాను. ఒక ఆడపిల్ల నిలబడి వుంది.

ఆ అమ్మాయి అందం అంతా కంఠంలోనే వుంది.

నేను ఆశ్చర్యంగా ఆ వ్యక్తివంక చూశాను.

'నేను ముఖర్జీగారి అమ్మాయిని.' అని యింగ్లీషులో అన్నది. 'మిమ్మల్ని లంచ్‌కి రమ్మంటున్నారు' అని అన్నది.

నేను ఒక్కక్షణం తటపటాయించాను. ఆపిల్ల నా సంకోచం గ్రహించిందో ఏమో.

చిరునవ్వు నవ్వి 'మై ఫాదర్ వాంట్‌మీ టు సేదట్ యుఆర్ యువర్ ఫ్రెండ్స్'

'థాంక్‌యూ అండ్ థాంక్సు టు యువర్ ఫాదర్'.

'దెన్ కమ్ ఎలాంగ్' అని అన్నది.

ఇంగ్లీషుభాష అంటే నాకు ఎప్పుడూ పక్షపాతమే.

అనేకమంది యింగ్లీషు చాలా బాగా మాట్లాడేవాళ్లతో నాకు పరిచయం వుంది.

ఆ చిన్నది ఎంత కురూపో ఆ కిన్నరసాని కంఠం అంత మధురాతిమధురం. అందుకనే కాబోలు అటునుంచి చూపు మరల్చుకోలేకపోయాను.

ఈ పని మొరటుగా తోచిందేమో చిన్నదాని ముఖంలో రవ్వంత చిరుముడిపాటు కనిపించింది. మాట్లాడకుండా మేడదిగి క్రిందకు వెళ్లిపోయింది.

దూరంగా ఎక్కడినుంచో 'రామయ్యా! వస్తావయ్యా మైనే దిల్ తుఝుకోదియా!'

అని పాట వినిపించింది ... ఆ పాట వచ్చినవైక్కే చూశాను ఎదుట యింటి కిటికీ తలుపు మళ్లీ తెరుచుకుంది.

ఆ చిన్నదాని వాడి చూపులు యిటే కనిపిస్తున్నాయి.

మాట్లాడకుండా మేడ దిగి క్రిందకు

వచ్చేశాను.

ముఖర్జీగారు నా కోసం కనిపెట్టుకుని వున్నారు నన్ను చూడగానే 'వెల్‌కం టు కాపిటల్' అని అన్నారు.

'థాంక్యు సర్. ఇట్ ఈజ్ వెరీ కైండ్ ఆఫ్ యు' అని అన్నాను.

ఆ చిన్నది నా ఎదురుగుండా వున్న కుర్చీలో కూర్చుంది.

'యు హావ్ ఆల్‌రెడీ మెట్ మై డాటర్ మిస్ రేణుక' అంటూ ఆ చిన్నదాన్ని పరిచయం చేశారు.

నేను లేచి నిలబడి 'అయామ్ ఆనర్డ్ టు మీట్ యు' అని అన్నాను'

'థాంక్యు' అని ఆ చిన్నది అన్నది.

ముఖర్జీగారు నావంక చూసి నవ్వుతూ.

'యు షుడ్ హావ్ బీన్ బోరన్ యిన్ ఫ్రాన్స్' అని అన్నారు.

నేను ఆ పిల్లవంక చూశాను. సిగ్గుతో కాబోలు తల వంచుకుంది.

'మీరు గొప్ప విద్వాంసులని విన్నాను' అని ఆయన నాతో అన్నారు.

'నేను విద్యార్థిని మాత్రమే' అని అన్నాను.

'మీరు యీ వూళ్లో రెండునెలలు వుంటారని విన్నాం!'

'మీ అందరి దయవుంటే అల్లాగే వుందామనివుంది కాని యిది చాలా పెద్ద ఎగ్జిబిషన్, నావల్ల ఏంసాధ్యమో నాకు తెలియటంలేదు.'

'డోన్ట్ యు వర్రీ' అని ఆయన అన్నారు.

బ్రహ్మాండమైన అట్టహాసంతో ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. రోజూ వేలకొలది జనం చూడటానికి వచ్చేవాళ్ళు. మధ్యాహ్నం రెండు గంటలనుంచి రాత్రి పది గంటలదాకా జరిగేది. దేశంలోని అన్ని రకాల అన్ని ప్రాంతాలజనం వేలం వెర్రిగా వచ్చేవారు.

అనేక వేలమంది రావటం జరిగింది. అందులో ఏ ఒక్కవ్యక్తి నన్ను పలుకరించడంగాని చిరునవ్వు ఒలికించడంగాని ఏనాడు జరగలేదు.—

ప్రశ్నలు వెయ్యడం వాళ్ళవంతు, విసుగు లేకుండా సమాధానం చెప్పటం నావంతూ.

ఇల్లా యీ తతంగం, నెలరోజుల పాటు గడిచింది.

ఒకరోజు మిట్ట మధ్యాహ్నమే చల్లటి వెన్నెల వచ్చింది. జనం అట్టేమంది లేరు. నేనూ నా మిత్రులు ఆ రోజు పనికి కావలసిన ఏర్పాట్లు చేసుకుంటున్నాం.

ఒక్కసారి వెయ్యి కోయిలలు కూశాయి. హేమంతంలోనే వసంత మొచ్చినట్లు అనిపించింది.

'చరణ్ సాహెబ్' అని రేణుక కంఠం పిలచింది. నేను పిలుపు వచ్చిన దిక్కు చూశాను. రేణుక వెనుక సిగ్గుతో దాగిన చిన్నారిని చూశాను.

వ్యా స ర చ న పో టీ

ప్ర శ్నా వ ళి

'అవును' లేక 'కాదు' కింద ✓ ఈ గుర్తు పెట్టాలి.

		అవును	కాదు
1.	ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలవారి భాష, సంస్కృతులు వేరు	......	......
2.	1—11—1956 ముందు తెలంగాణా ప్రాంతం ఆంధ్ర ప్రాంతంకన్నా వెనుకబడి ఉండేది.	......	......
3.	ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలు కలిసి ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడకుండా ఉండటానికి తగిన ప్రయత్నం జరగలేదు.	......	......
4.	ఆంధ్ర ప్రాంతంలో ఇంగ్లీషు భాషకిఉన్న ప్రాముఖ్యత తెలంగాణాలో ఉర్దూకి ఉండేది. నేటి పరిస్థితులలో ఇది తెలంగాణా ప్రాంతానికి చెందిన ఉద్యోగులకి కొంత ఇబ్బంది కలిగిస్తోంది.	......	......
5.	ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత తెలంగాణా ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు.	......	......
6.	అభివృద్ధి జరిగినా ఎదురుచూసినంతగా జరగలేదు.	......	......
7.	దీని బాధ్యత ప్రభుత్వానిది.	......	......
8.	దీని బాధ్యత ఆంధ్ర ప్రాంతం నాయకులది.	......	......
9.	దీని బాధ్యత తెలంగాణా ప్రాంతం నాయకులది	......	......
10.	దీని బాధ్యత రెండు ప్రాంతాల నాయకులది	......	......
11.	దీని బాధ్యత తెలంగాణా ప్రాంతం ప్రజలది.	......	......
12.	దీని బాధ్యత ఆంధ్ర ప్రాంతం ప్రజలది.	......	......
13.	దీని బాధ్యత రెండు ప్రాంతాల ప్రజలది.	......	......
14.	తెలంగాణా ప్రాంతం వారికి ఉద్యోగ, విద్యా సంరక్షణలు అవసరం.	......	......
15.	తెలంగాణా ఉద్యమం శాంతియుతంగా జరిగింది.	......	......
16.	తెలంగాణా ఉద్యమం తీవ్రంగా జరిగింది.	......	......
17.	తెలంగాణా సమస్యకి పరిష్కారం తెలంగాణా ప్రాంతాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఒక ఉపరాష్ట్రంగా ఉంచటమే.	......	......
18.	తెలంగాణా సమస్యకి పరిష్కారం వీలయినంత త్వరలో విడి తెలంగాణా రాష్ట్రాన్ని ఏర్పరచటమే.	......	......
19.	తిరిగి రాష్ట్ర పునర్నిర్మాణసంఘం (ఫజల్ అలీ కమిషన్ వంటిది) ఒకదానిని ఏర్పరచాలి.	......	......
20.	రిఫరెండమ్ లేక ప్రజాభిప్రాయ సేకరణకి ఏర్పాట్లు చెయ్యాలి.	......	......

పంపినవారి ....

పూర్తి చిరునామా ....

....

నిరంతరత్రయం

ఎవరో చెప్పవలసిన అవసరంలేదు. ఎదురింటి చిన్నది. నేను ప్రాణువులాగ నిలబడ్డాను.

నేను తెప్పరిల్లుకునేలోపలే రేణుక 'చిరునవ్వు పలికింది' సర్దార్ సుదర్శన్ సింగ్ వాళ్ళని చూచి 'వెల్‌కం' అని అన్నాడు.

'థాంక్యూ' అని వాళ్ళిద్దరూ మా 'స్టాల్' లోపలికి వచ్చారు.

రాంమోహన్ వాళ్ళకు అక్కడవున్న సామానులన్నీ చూపించి వాటిని గురించి చెబుతున్నాడు. రేణుక శ్రద్ధగా వింటుంది. వచ్చిన చిన్నదాని ముఖంలో పరధ్యానం కనిపిస్తోంది.

'రండి కాఫీ తాగివద్దాం,' అని సుదర్శన్‌సింగ్ అన్నాడు.

'మీరు వెళ్ళిరండి' అని ఆ చిన్నది అన్నది.

నన్నుకూడా రమ్మన్నారు. కాని అంత స్టాల్ వదిలిపెట్టివెడితే ఇబ్బంది. అందుకని నేను రానన్నాను.

చిన్నదికూడా కాళ్ళు నెప్పులుగావున్నాయి రాలేనని అంది.

రాంమోహన్ నా వంకకు చూసి 'జాగ్రత్త!' అంటూ చిరునవ్వుగా అన్నాడు!

వాళ్ళు ముగ్గురు వెళ్ళిపోయారు. మేము ఇద్దరం మిగిలాం. చిన్నది ఎటో చూస్తూ నిలబడ్డది.

'నేను కూర్చోండి' అని అన్నాను.

'థాంక్యూ!' అన్నది కూర్చొని. ఒక్క క్షణం పరాకుగా ఏదో ఆలోచించి

'ఆ దూరంగా వున్న బోర్డు ఒక్కసారి చదవండి!' అని అన్నది

నేను ఉలిక్కిపడ్డాను. 'ఎందుకని?' అని అడిగాను.

ఏమీలేదు. మీకు కళ్ళజోడు అవసరమేమోనని

'నాకా?'

'మీకే! చాలా అవసరం అని అనుకుంటాను. లేకపోతే నేను మా అమ్మ మీకు ఒకలాగానే కనిపిస్తున్నట్లున్నాం.

నేను ఒక్కసారి గతుక్కుమన్నాను. నాలుగు రోజులు క్రితం జరిగిన సంఘటన

గుర్తుకు వచ్చింది.

ఎదురింటి కిటికీ చాటున నిలబడ్డ మనిషిని చూసి నేను 'రామయ్యా వస్తావయ్యా

మైనే దిల్ తుఝుకో దియా!' అని పాడాను. ఆ పాటకు బదులుగా రోజా వచ్చే చిరునవ్వు రాలేదు సరికదా కిటికీ తలుపు పగిలిపోయేటంత శబ్దంతో మూసుకు పోయింది.'

'నిజమే నాకు కళ్లజోడు చాలా అవుసరం' అని సమాధానం యిస్తూ 'మీ పేరు అడగవచ్చా' అని ప్రశ్న వేశాను.

'రేపు ప్లాజా దగ్గర అడగవచ్చు' అని సమాధానం వచ్చింది

ఎన్ని గంటలకి?

'మ్యాటనీ ఆటకు.'

'థాంక్యూ!'

రేణుకా వాళ్లు తిరిగి వచ్చేటప్పుడు మా కోసం కాఫీ టిఫిను తీసుకు వచ్చారు. మేం కాఫీ త్రాగుతూ వుండగా రేణుక నా దగ్గరకు వచ్చి మెల్లిగా 'థాంక్సు చెప్పరేం?' అని అల్లరిగా అడిగింది.

'రేపు సాయంకాలం చెబుతాను' అని అన్నాను.

మర్నాడు మధ్యాహ్నం పదకొండు గంటకి నాకు హఠాత్తుగా పెద్ద పెట్టున కడుపులో నెప్పి వచ్చింది.

రాంమోహన్, సుదర్శన్‌సింగ్ నన్ను రెస్టు తీసుకోమని వాళ్లు యిద్దరు 'సుమాయిష్'కు వెళ్లిపోయారు.

రేణుకు మేడ మీద కు వ చ్చిం ది. 'ఆరోగ్యం ఎల్లా వుంది?' అని ఆదుర్దాగా అడిగింది:

'డాక్టరు దగ్గరకు వెడుతున్నాను.'

'నా స్నేహితురాలి ఆరోగ్యంకూడా చెడిపోయింది.'

'పాపం!'

రెండున్నర కాకుండా ప్లాజా థియేటరు దగ్గరకు చేరాను.

దాదాపు అరగంటసేపు కనిపెట్టుకుని వున్నాను. ఒళ్లంతా కళ్లు చేసుకుని చూశాను. క్షణమొక యుగంగా గడిచింది.

(ముగింపు పై వారం)

ఆంధ్రసచిత్రవారపత్రిక

తెలంగాణా వ్యాసరచన పోటీ

తెలంగాణా ఉద్యమం గురించి ఎవరికి ఎటువంటి అభిప్రాయం ఉన్నప్పటికీ అది మాత్రం పెద్దపెట్టున జరిగినదని ఇంచుమించు అందరూ అంగీకరిస్తున్నారు. ప్రస్తుతం ఈ ఉద్యమం తీవ్రత కొంత సడలి పోయింది. కాబట్టి 'తెలంగాణా సమస్య' గురించి పాఠకుల అభిప్రాయాల సేకరణకి వీలు ఉందని మాకు తోచింది.

అభిప్రాయ సేకరణ ఎదురు పేజీలో పడిన ప్రశ్నావళి ద్వారా కొంత వీలవుతుంది. కాని, అభిప్రాయ సేకరణతోబాటు వ్యాసరచన పోటీని ఒక దానిని ఏర్పరచి పాఠకుల సూచనలని కూడా వివరంగా సేకరించ వచ్చునని మాకు అనిపించింది.

అందుచేత 'తెలంగాణా సమస్య పరిష్కారం ఎలా వీలవుతుంది?' అనే వస్తువు మీద ఒక అరఠావు పేజీ (ఎక్సర్సయిజు పుస్తకం పేజీకి రెండురెట్లు) మించని వ్యాసం సిరాతో రాసి, నింపిన ప్రశ్నావళితో బాటు పంపి అభిప్రాయ సేకరణలని, వ్యాసరచన పోటీని జయప్రదం చెయ్యవలసినదిగా ఆంధ్రసచిత్రవారపత్రిక తెలంగాణా చదువరులని కోరుతున్నాము

మాకు ఉత్తమం అని తోచిన మొదటి మూడు వ్యాసాలకి ఈ విధంగా బహుమతులు ఇస్తాము.

మొదటి బహుమతి రు. 150

రెండవ బహుమతి రు. 125

మూడవ బహుమతి రు. 100

పోటీలో గెలిచిన వ్యాసాలు, అభిప్రాయ సేకరణ వివరాలు వీలయినంత త్వరలో ఆంధ్రసచిత్రవారపత్రికలో ప్రచురిస్తాము.

నిబంధనలు

1. ఈ పోటీ తెలంగాణా ప్రాంతానికి మాత్రమే పరిమితమయినది.
2. ప్రశ్నావళి, వ్యాసం జతపరిచి పంపాలి. ప్రశ్నావళికింద పంపినవారి పేరు, చిరునామా స్పష్టంగా రాసి ఉంచాలి. ప్రశ్నావళి జతపరచబడని వ్యాసాలు పరిశీలించబడవు
3. ప్రశ్నావళి వ్యాసం ఉంచిన కవరుమీద తెలంగాణా వ్యాస రచన పోటీ అని స్పష్టంగా రాయాలి.
4. వ్యాసం రాతప్రతి మీద కూడా తెలంగాణా వ్యాసరచన పోటీకి అని స్పష్టంగా రాయాలి.
5. వ్యాసం రాతప్రతిమీద రచయిత(త్రి) పూర్తి పేరు, చిరునామా రాసి ఉండాలి.
6. ఒక ప్రశ్నావళి కాగితంతో ఒక వ్యాసం మాత్రమే పంపవచ్చు
7. రచనలు స్వంతమయినవనీ, దేనికీ అనుకరణ, అనువాదం కాదనీ, పోటీలో పాల్గొనే వారందరూ హామీ ఇవ్వాలి
8. రాతప్రతులు ఎట్టి పరిస్థితులలోనూ త్రిప్పిపంపబడవు
9. పోటీ తుది నిర్ణయం ఆంధ్ర సచిత్రవారపత్రిక సంపాదకుడిదే ఈ విషయమయి ఎట్టి సందర్భంలోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు
10. గడువు తేదీ: వ్యాసాలు, ప్రశ్నావళి ఉన్న కవర్లు 15—11—1969 నాడు గాని, అంతకిముందుగాని మా కార్యాలయం చేరాలి.
11. ప్రశ్నావళి, వ్యాసం పంపే కవర్లు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, 7, తంబు చెట్టి వీధి, మదరాసు — 1 కి పంపాలి. వ్యక్తుల పేర్లు రాయరాదు.

తెలంగాణా సమస్యపై ఉత్తరాలు—ఒక సమీక్ష

[తెలంగాణా సమస్య, ఉద్యమంపైన వచ్చిన కొన్ని ఉత్తరాలలోని ముఖ్యాంశాలని ఈ కింద వేస్తున్నాము. ఇంతటితో ఈ శీర్షికకి సంబంధించిన ఉత్తరాలనిగాని, వాటిలోని ముఖ్యాంశాలనిగాని వెయ్యటం ఆపివేస్తున్నాము— సం]

* యం. జగన్నాథం, జనచర్ల... అన్యాయము చేసినది ఆంధ్ర ప్రజలు కారు. సింబాలిజమునకు టోపీలు ధరించారే ఆ మంత్రులు...

* వి. హరినాథ్, ముదిగొండ... మీరు 'విశాఖ ఉక్కు' ఉద్యమంలో తగులబెట్టలేదా? పగులగొట్టలేదా?

* అల్లూరు శరశ్చంద్ర, హైదరాబాదు... (వీరు కొన్ని లెక్కలు ఇచ్చారు. వీరి ప్రకారం, 1956 నుంచి 1966 దాకా తెలంగాణా ప్రాంతంలో 760 గ్రామాలకి విద్యుత్ సౌకర్యం లభించింది. ప్రభుత్వం లెక్కల ప్రకారం 1956-57 నుంచి 1968-69 కి తెలంగాణా ప్రాంతంలో విద్యుత్ సౌకర్యం కల గ్రామాల, నగరాల సంఖ్య 18 నుంచి 1939 దాకా పెరిగింది. ఆంధ్ర ప్రాంతానికి 1956-66 దాకా వీరు 3524 సంఖ్య చెప్పారు. కానా 1956-57 నుంచి 1968—69 దాకా విద్యుత్ సౌకర్యం లభించిన గ్రామాల, నగరాల సంఖ్య 545 నుంచి 4049 కి పెరిగినట్లు ప్రభుత్వం లెక్కలు చెప్తున్నాయి. 1956-57 నుంచి 1968—69 దాకా తెలంగాణా ప్రాంతంలో 10,672 శాతం పెరుగుదల, ఆంధ్ర ప్రాంతంలో 643 శాతం పెరుగుదల—రాశి.) 'ఫాక్ట్స్ ఈజ్ ట్రూత్' ఈ ఫాక్ట్సని వాళ్ళు కాదనలేరు...

* పి. యాదగిరి, సికింద్రాబాదు... 'పేర తెలంగాణా నాది, వేరు తెలంగాణా కాదు' అని వ్రాసినది ఎవరో కవికాదు. కమ్యూనిస్టువారు వ్రాసిన గోడలమీది వ్రాతలు'...

* యం. ప్రభాకర్, వరంగల్... అరవై లక్షల ఖర్చుతో అండర్ బ్రిడ్జి నిర్మించా అంటే హమ్మో ఎంత బాగా ఉందో అనుకుంటారు ఎవరయినా కాని ఆరడుగుల వైశాల్యమైనా లేదని తెలిస్తే గుండెమీది చెయ్యి ముక్కుమీదికి వెళ్ళక తప్పదు...

* ఎ. ఎల్. రెడ్డి, కోవెలదిన్నె... 'పండ్లూడ గొట్టుకోవటానికి పర్వతము పోవాలా?' అన్నట్లు మిగులు నిధులు తేల్చటానికి భార్గవాలు, లలిత్‌లు కావాలా?...

* పి. రాములు, సికింద్రాబాదు... కొన్ని వేలమంది ఆంధ్రులు ప్రభుత్వోద్యోగాలలో ఉన్నవారు. కోటిన్నరమంది తెలంగాణా వారికి అసంతృప్తికి కారకులు అయ్యారు. వారే అసంతృప్తి పడకపోతే తెలుగునాట ఈవిధమైన సంఘటనలు చెలరేగేవి కావు...

* ఎన్. అనిల్‌చంద్రగౌడ్, హైదరాబాదు... నాకు తోచినంతవరకు ఈ సమస్యకు ఒక్కటే పరిష్కారమార్గం. తెలంగాణా ప్రాంతంలో వేర్పాటు విషయమై జనవాక్య సేకరణ జరిపి తదనుగుణంగా మార్పులు చేయాలి. అప్పుడుగాని సాధారణ ప్రశాంత పరిస్థితులు తిరిగి నెలకొల్పబడవు...

* ముకురాల రామారెడ్డి, మహబూబ్‌నగర్...(వీరు 'సత్తెకాలపు సత్తెయ్య'తో జరిపిన టెలిఫోన్ సంభాషణ ఊహించి రాసినట్లు తోస్తుంది!)... ఈ మధ్య వ్రాయటమే, వ్రాస్తే పంపటమే మానేశాను. ఏం చెయ్యను? నేను వ్రాసిపంపిన భావాలన్నీ ప్రసారమయ్యాకనో ప్రచురించబడ్డాకనో, ఏ ఆరునెల్ల తర్వాతనో నా రచనలు వాపస్ అవుతున్నాయి. 1963 లో పంపిన రచన కిందటినెలలో ఎన్నో అడ్రసులు వ్రాయించుకొని తిరిగి వచ్చింది...

* మహమ్మద్ అలావుద్దీన్, నల్లగొండ... (శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి గారు) తెలంగాణాలో ఎంతోమంది సమర్థులగు నాయకులుండగా తన చెప్పు చేతలలో ఉండేవారినే మంత్రులుగా తీసుకున్నారు...

* కె. సి. కిషన్‌రావు, హైదరాబాదు... ఈ నాడు పలుకుబడి గలవాళ్ళే అన్నీ అందుకుంటున్నారు. ప్రత్యేక తెలంగాణా అయితే కూడా అంతే. కష్టము మనది. ఫలితము వినాయకులది. గొర్రెదాటులాగా కాకుండా మనం మన బుర్రలనుకూడా ఉపయోగించి ఉండాల్సి ఉంటుంది...

* విలాస్, కటక్... స్త్రీని అవమానించటం కార్యరూపంలో చేతగానప్పుడు గోడలమీద బొమ్మలుగీసి బూతులు వ్రాసి సంతృప్తిపడటం అసలైన పురుషత్వము గల్గియున్న పురుషుల లక్షణమేనా?...

* వై. రత్నాకరరావు, హైదరాబాదు... ఆంధ్రులు తెలంగాణావారిని అంటీముట్టనట్టుగా, తమకన్న తక్కువవారిగా, తెలుగురాని దద్దమ్మలుగా విద్యాసంస్కారం లేని వాళ్ళలా చూస్తారు...

* వి. వి. మోహన్, హైదరాబాదు... అర్ధరాత్రివేళ గూండాలతోవచ్చి గోడలపై ఆంధ్రప్రదేశ్ వర్ధిల్లాలి జై ఆంధ్ర! అని వ్రాయించిన దెవరు?...

* టి. నరేంద్ర, విశాఖపట్నం... అర్థంలేని 'తెలంగాణా ఉద్యమం' పేరుతో తెలుగుభాషను ఖూనీ చేసేస్తున్నారు. ఉత్తరాలను కొంచెం పరిశీలించి ప్రచురించమని మనవి. ఈ ఉత్తరం ప్రచురిస్తారుగా—లేక నేనుకూడా బెదిరించాలా?...

ఉత్తరాలు రాసేవారికి మనవి

ఉత్తరాలు రాసేవారు ఈ కిందివి గమనించగోరుతాము.

—రచనలలో ఇంగ్లీషు లిపి వాడరాదు.

—రాసేవారి పూర్తిపేరు చిరునామా ఉత్తరంలో ఉండాలి. అంతా తెలుగు లిపిలోనే ఉండాలి.

—అన్ని ఉత్తరాలూ వ్యక్తుల పేర కాక సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రికకి రాయాలి.

—సంపాదకుడు

శుస్తీవల్ల నీరసమా ?



బిడ్డల వికాసములో లోటా ?



ఆకలి లేదా ?



ఆరోగ్య క్షీణతయా ?



—అయితే వింకోలా-12 ఎందుకు తీసుకోరు ?

...ఇదే మీ ఆనందమయమైన ఆరోగ్య జీవితానికి మార్గము

వింకోలా-12 అద్భుతమైనది. క్షణంలో ఎంత స్ఫూర్తినిస్తుందో!
మీరు శక్తివంతమైన అనుభూతిని పొందుతారు. మీరు
జీవితమాధుర్యాన్ని చవిజూడ గోరుతారు. వింకోలా-12
ఆనందదాయకమైనదేగాక; మీ రక్తములోని ఎఱ్ఱకణములను సృష్టించు
శక్తివంతమైన లోహ పదార్థమును సమకూర్చి, మీలో ఉత్తేజమును తిరిగి
ప్రసాదించును. విటమిన్ బి-12 ఆకలిని పెంచి, పటుత్వమును వృద్ధిచేయును.
ఆరోగ్యక్షీణతను నిర్మూలించుటకు ప్రఖ్యాతి చెందిన భారతీయ ఔషధము
ద్రాక్షారిష్టతో పాటు ఆరోగ్యమును ప్రసాదించి, బలము,
పటుత్వము, సౌష్ఠవమునకు కావలసిన ఖనిజ లవణములు, విటమినులు గలవు.



వింకోలా-12 సేవించి
ఆనందమయమైన ఆరోగ్యజీవితమును అనుభవించండి.

వింకోలా-12

రుచియైన విటమిను - ఖనిజపు టానిక్

హిందర్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్, కలకత్తా

SHILPI-SPL 1/68 TEL.



మని + షి = మనిషి

ప్రాణపండ్ రంగనాథ్

■ సాయంత్రం—

మనిషి మనసులోని మనిషిని మేలు కొలిపి అభినయం చేయమని ప్రోత్సహించే సూత్రధారి.

రాబోయే చీకటి కాంతకు ఆహ్వానం పలుకుతోంది పశ్చిమదిక్కాంత కర్పూరం వెలిగించి—

నగరంలో సాయంత్రం — నాగరికత రంగుల్లో నడచిపోతున్న సోకం, వల్ల త్రాచువలె మెరుస్తున్న తారురోడ్లు, రోడ్లు సాగిసాగి కంకరరోడ్డులో కలిసి పోయింది. అక్కడ అస్తమిస్తూన్న సూర్యుడికన్న యెర్రగ మండుతున్న కంకర రోడ్డుప్రక్క పెంటకుప్పలు మనిషి పతనానికి నిదర్శనాలు. దోమలు జనాభా సమస్యలేకుండ పురుళ్లు పోసుకొంటున్న అప్పుత్రులు.

అప్పుత్రులకు కొంచెం దూరంగా రావి చెట్టు, రావిచెట్టుకు యెదురుగ వేప్పచెట్ల బందాలు.

ఆ చూపూ, ఆగాలి తనవేననీ, సొంతం చేసుకొనే శక్తి ఉందనీ యే కలుపుమొక్కనూ యెదగనీయక వేళ్లు పాతుకుని విస్తరించింది రావిచెట్టు.

తన నాశ్రయించిన పక్షుల కాశ్రయ మిచ్చినట్లే యిచ్చి వాటి ఖర్మానికి అవే పోతాయని కాబోలు ఆకులు రాల్చేసింది— పరోపకారానికి ఉపకరిస్తున్నాయని చేతులు నరుక్కునే మహానుభావుడిలా,

రావిచెట్టు కొమ్మకు మాపికలు వేసిన, మాసినబట్ట ఊయల, ఊయలలో అద మరిచి నిద్రపోతున్న పసిజీవి ... అనుభ వించిన ఆనందానికి ప్రతిఫలంగా పుట్టి అనుభవాలలో పెరుగుతున్న ప్రాణి.

కొమ్మక్రింద, కొంచెం దూరంలో గోనె పట్టామీద ఒకామె పడుక్కొని మూల్గుతున్నది—కష్టాల్లోకూడా కామవు తప్పదని.

ఆమెకు కొంచెం దూరంలో మరో గోనెపట్టామీద మధ్యవయస్కుడైన మనిషి పడుకొన్నాడు. బాణంవలె వంగిన ప్రక్క యెముకలు, వెన్నెముకపూసలు అతనివే... పెరిగిన గెడ్డాన్ని దువ్వుకుంటూ విడని చిక్కులాంటి జీవితంగురించి విసుగు కొంటున్నాడు.

అతడికి యెదురుగ రావిచెట్టు వేరుకు కట్టేసిన కుక్కపిల్ల నిలబడి నాలుకతో గాలి పీలుస్తున్నది. అది మధ్యమధ్య యజమానిని, యజమానురాలినీ చూస్తూ మట్టిని వాసన చూస్తోంది.

గోనెపట్టాలో చుట్టి కట్టిన పొట్ట గిల్టుగిన్నెలు, చింపిరి గుడ్డలు రావి మొదలులో విశ్రాంతి తీసుకొంటున్నాయి. వారి ఆ సామగ్రి వాళ్లజీవితం 'సంచార జీవి మనిషి' అని చాటి చెప్తున్నాయి. ఆ ప్రాచీన సత్యం చాటి చెప్పడమే వాటి బ్రతుకుకు సార్థకత. అప్పటినుండి యిప్పటివరకు యెప్పటివరకూ ఇలా సంఘర్షణలో మనిషి భాగస్వామి అనుకొనే టందుకు నాళ్లు వకరణాలు.

గోని పట్టామీది ఆమె మూల్గుతూ ఆకాశం వైపు, ఆకాశంమీద రక్తవర్ణం వైపూ చూస్తున్నది—పెదువులో రక్తం వేస్తున్న ఉరకలు ఆపివేయాలని యత్నం చేస్తోంది.ఆమె మాటి మాటికి రోడ్డు వైపు, ఊయల లోనికి ఆశగా చూస్తోంది.

రోడ్డుమీద ... నాగరికత కార్లలో, రిక్షాల్లో, సైకిళ్లమీద; వయ్యారుల నడకల హొయలలో అందంగా, ఆనందంగా నాట్యంచేస్తోంది.

ఉన్నట్టుండి—గోని పట్టామీద అతడు లేచి కూర్చున్నాడు. రోడ్డువైపుచూచి గెడ్డం పీక్కున్నాడు.

'నాయాల్ది! యింకా నాలేదు—యేడకు పోయిందో ముండ—' అని రోడ్డువైపు మరలచూచి పడుకొన్నాడు. యజమాని లేవ డం తనదగ్గరకు రాకుండా పడుకోవడం చూచి కుక్కపిల్ల బాధగా మూల్గింది.

అతడు మరల లేచాడు—'నాయాల్ది! దయా దాక్షిణ్యం యే పట్టానా లేదు...ఆ కుక్కగుంట మూడెట్టా గిలగిల లాడ్తుందో? నాయాల్ది' అని గొణుక్కొని మరల పడుక్కొన్నాడు మత్తుగా.

సన్నగా మూలుగుతున్న ఆమెకీమాటలు వినిపించాయి. నాలుగురోజులుగ నాగడానికి మెతుకు కంచిలేదు. మడిసి బ్రతుకుందనే

ధ్యాస లేకుండా ఆ కుక్కగురించికోసం మొగుడు పడుతున్న బాధ ఆమెకు బాధగానే ఉంది.

'గడించుకొన్న దుడ్డు తాగే పోతే యిూడా పాణాలున్నాయన్కోవద్దా'— ఆమె నిరసంగానే అంది కోపంగా.

'ఏంటదే— నేను తాగానా! యెడు సెప్పాడే? వాయాల్డి —యిూయ్యాల కూలే లేదాయె'— పెళ్లానిక్కి సమాధానంతో పాటు సమాధాన పర్చాలనే ధ్యాస కనబడుతోంది.

'ఈ యాసాలకేంలే—తెచ్చిన దంతా మందయ్య కొట్టుకాడ గానుల్లోపోసే పిళ్లకిత్తావ్—పైగా అనువు యెడ్తావ్— ఆళ్లు నా పాణాలు తీత్తున్నారు'—ఆమె మూల్గుతూ, ఆయాసంగా, కసిగా అంది. అతడులేచి తూలుతూ ఆమెదగ్గర కొచ్చాడు. కుక్కపిల్ల తోక ఆడిస్తోంది.

'తిత్తే తీసేయే—వాయాల్డి —నత్తే సినా ముఖం తెల్దా—' అతడు ఆమె పక్కలో కూర్చున్నాడు. నాలుగు రోజులనుండి ఆమె పడుతున్న ప్రసవవేదనకు జాలిగా చూశా డతడు. అదే ఆమెకు ఊరట— ఊపిరి... నొప్పులు ఆరంభమై మధ్య మధ్య వస్తున్నాయి కాని పురుడు వచ్చేందుకు సహకరించే పెద్ద నొప్పులకోసం ఆమె నిరీక్షిస్తోంది.

'ఏంటిసే—సెట్టుమీదాడికి యెడాది— పొట్టలో కుర్రనాగన్నకు—' అతడు ఆమె కడుపు తడిమాడు. ఆమెకు ఆ బాధలో కూడ కొంచెం సిగ్గు కలిగింది. ఆమె ముఖంలో సిగ్గు అతడు గుర్తించలేని స్థితిలో ఉన్నాడు.

అసలు ఆమె సిగ్గుకంత ప్రాధాన్యం లేదు.

ఏ కలిగిన మహారాజు యింట్లోనో అయితే ఆ సిగ్గువిలువ యెర్రతామర పూవులు, ఆసిగ్గు ఖరీదు గులాబుజాములు. కాని ఆ రోడ్డుప్రక్క అర్ధాకలి ప్రేగు లతో ఆకలి చావులతో? రోజులు వెళ్ల బుచ్చుకునేవాళ్ల సిగ్గుకేమంత ప్రాధాన్యం లేదు—ఆనందం అసలే కాదు.

ఆరిపోయిన హారతిపళ్లెం దాచేసుకుంది పశ్చిమ దిక్కాంత. పసుచీకటిపోయి వెన్నెల వచ్చింది—బాధలో కృశించిపోయిన మనిషి లోని ఆశలా.

'ఏటిసే! కుర్ర నాగన్నను గురించి తలుస్తున్నా వెంటే— నీకేటి బంగారం— నీ కడుపే బంగారం— నీకడుపే పంట— వాయాల్డి తినపోయినా నీ కడుపు పండక మానదే— దిగులు పడకే పేయిది నీ తత్తం... నాలుగువాళ్లు నొప్పులడ్తే కాని పసవమవదే—' అతడు ఈ మాట లంటూ లేచి తూలుతూ తపగోని పట్టా మీద కొచ్చాడు. ఇంకా దగ్గరకు వస్తాడు కదాని యెదురుచూచిన కుక్కపిల్ల మొర గడం మొదలుపెట్టింది యజమాని కూర్పే గానే. మొరిగిన ధ్వనేకాని, మొరగడంలో శక్తిలేదు... ఉత్సాహం లేదు.

ఆమె కడుపులో జరుగుతున్న కదలి కకు మెలిదిరుగుతోంది.

నిద్రాణమైన జీవి చైతన్యం నింపు కొని అంధకారంలో నుండి యిక్కడకు— యేదో వెలుగుతుందని పొట్ట చింపుకొని బయటపడాలనే సంకల్పంతో తల్లిని మెలిదిప్పుతోంది.

'ఒలే రామా! అట్టె అరిశావంటే పీకనొక్కేత్తాను—జాగత్త—ఆ—' అతడు కుక్కపిల్లవైపు కసిరిచూచి పట్టామీద పడుకొన్నాడు.

ఆ కసురుకు కుక్కపిల్ల నోరుమూసే సింది. అదీగాక యజమానురాలి కదలికను గుర్తించింది కాబోలు జాలిగా చూస్తుండి పోయింది.

ఆమె అటాయిటు పొరలుతోంది. అతడు గుర్తించే స్థితిలో లేడు. గుర్తించినా అలాంటి సమయాలలో మగాడికన్ను అడదే అక్కరకు వస్తుంది.

రోడ్డుమీద కార్లు సైకిళ్లు రిక్షాలు వయ్యారినడకల జవరాళ్లు, జవరాళ్ల నడు ములమీద యువకుల చేతులు వెన్నెల కాంతిలో కదిలిపోతున్నాయి — ఆనందం కోసం— కాదు స్వర్గాన్ని కౌగలించు కొందుకు...

అతడు గొణుగుతున్నాడు' ఆమె పొరలు తున్నది. నాలుగు రోజులై తిన్నతిండి. అది యినా పసిడి ముత్యం కూలిచేసి, మొగుడికి తెలియకుండా పెట్టింది కనుక తింది. పసిడి ముత్యం పేరుకు పసిడేకాని, పేరులో యున్న ముత్యం అక్షరాలున్న మనిషి. పిల్లలంటే వల్లమాలిన ప్రేమ...... కాని గొడ్రాలు తన పిల్లల్నే కన్నబిడ్డల్లా చూసుకొంటుంది. ఆ ప్రేమే తమను కలి సింది. ముత్యం పెంచిన పలుగురు బిడ్డలు గంగలో కలిసిపోయారు. ఊయలలో బిడ్డ కేడాది దాటింది. బాలారిష్టాలు దాట లేదు. రోగంతో తీసుకొంటున్నాడు. ముత్యం నిప్పులాంటి మడిసి. ముత్యంలాగానే మంచిది.

మొగుడు సంపాదించింది తాగుడుకే చాలదు. పైగా ముత్యం తెస్తే తింటాడు. నాలుగురోజులనుండి యే ఆధారంలేదు. కడు పులో కాళ్లుపెట్టుకునున్నారు. ముత్యం పట్నంలోకి వెళ్లింది. ఇంకా రావాలి. ముత్యమే ఆ కుటుంబాన్కి ఊపిరి. ముత్యం రావాలనే ఆశకన్న వస్తే యేదో ఒకటి తెస్తుందనే కోరికే వాళ్లను నిరీక్షింప జేస్తోంది. కుక్క రోడ్డువైపు చూస్తోంది.

ఆమె పొరలుతోంది...కళ్లల్లో చీకట్లు శరీరంలో నిస్సత్తువ... దానికితోడు కడుపు లోని పిల్లాడికి పాలు యివ్వాలి. కడు పులో పెరుగుతున్న ఆనందం తాలూకు బరువుకు ఆహారం అందించాలి. తన నెత్తురుకే బలం లేదు. ఇక ఆ జీవాలకేం బలం యివ్వగలదు.

అందులో ప్రసవ సమయం. స్త్రీకి జీవ న్మరణ సమస్య. ఆమె దొరలుతున్నది... కుక్క గొలుసు లాగుతున్నది. అతడు గొణుగుతున్నాడు.

'వాయాల్డి! యెడ తిర్గుతున్నాదో రాసి — డొక్క వాయల్చే సేత్తాను ... సత్తుంటే యిూడ దానికేమక్కర్లేదూ గొడ్డుమోతు ముండ. యెంతేడ్చినా పిల్ల బడ్తేగా ఆకట్టం తెలీడాన్కి. కొవ్వేక్కి వాయాల్డి తిర్గుతున్నది'—అతడు రోడ్డు మీది వెన్నెల్లోకి చూస్తున్నాడు. అవే మూలుగుతున్నది గొడ్డులా.

రోడ్డు పవతల బండరాయిమీద సిగ రెట్ యెర్రగ కాలుతున్నది — మండాలని యిల్లిస్తున్నట్లు, సిగరెట్ త్రాగే మనిషి తాలూకు ముక్కు, కళ్లు ఆ యెరుపు కాంతిలో అస్పష్టంగా కన్పడుతున్నాయి.

బండరాతిమీద రాపిడెట్టు నిడ పడు తోంది—అది అతనికి, అతని భావి కార్య క్రమానికి మద్దతుయిచ్చి భద్రతచే కూరుస్తోంది. అతని కనులు నిరీక్షణగ మారుతున్నాయి. గత నాలుగు రోజులనుండి నిరీక్షణలోనే అలిసిపోయిన అతని కనులు ఈ రాత్రి పట్టుదలగ ప్రకాశిస్తున్నాయి.

ఆ వాతావరణంలో ఒక రకమైన

స్తబ్ధత యేర్పడింది. ఆగుడిపోతున్న శవం ముందు నిలబడిన మనుష్యుల ముఖాల్లా ప్రకృతిలో గంభీరవిషాదాలు పేరుకున్నాయి.

ఆమె బాధ భరించలేక చేతులతో కడుపు తడుముకుంటున్నది. అతడు యేం చేయలేక [illegible] గుకొంటున్నాడు. కుక్క గొలుసులా [illegible] బాలిగ చూస్తూండి పోయింది. బండరాయిమీద 'సిగరెట్' నిర్విరామంగా వెల్గుతోంది.

ఆ స్తబ్ధ వాతావరణంలో ఒకవిధమైన సంచలనం లేవదీస్తూ ఆమె వచ్చింది. ఆమె వయస్సు ముప్ఫై లోపు. ఏ బంగారు ప్రతిమకో జీవం వచ్చి ఆ కట్టుదిట్టాలలో ఉండలేక పారిపోయి వచ్చినట్లుంది ఆమె తీరు.

ఆమె బంగారు శరీరానికి భగవంతుడు ప్రసాదించినది జలతారు చీరలు కాదు

మనిషి...

నగం బట్ట. ఆమె నివాసానికి సౌధాలు కాదు రావిచెట్టు నీడ. పూరిగుడిసె కట్టుకుందుకైనా ఆమె జీవితం స్థిరమయినది కాదు సంచార జీవితం—

ఆమె వయ్యారానికి కప్పించని ఆ అదృష్టదేవత విసిరినది పశుత్వంతో కామం తీర్చుకొనే మొగుడు—

ఆమె కనులలోని నిగనిగలకు విధి పెట్టినది దారిద్ర్యం కాటుక.

ఆమె వచ్చింది. రాక తప్పదు కనుక వచ్చింది. వచ్చింది కనుక అతడు చూశాడు. బండరాయిమీద సిగరెట్ ఆనందంగా చూసింది. కుక్కపిల్ల 'కుయ్ కుయ్' మంది. వస్తూనే ఆమె చుట్టూ పరికించింది.

ఈ నాలుగు రోజులనుండి తమకు నీడ కల్పించిన రావిచెట్టు. తన ప్రాగుబోతు మావ...తన సవతి...తమ నాశ్రయించుకొని పెరుగుతున్న కుక్కపిల్ల. ఆమె కనులు రోడ్డుప్రక్క బండరాయిమీదకు మరిలాయి.

నిరీక్షణలో ఖర్చయిపోయిన వేడిని పూడ్చుకోవాలని అతడు మరొక సిగరెట్ వెల్గించుకుని గర్వంగా కాలుస్తున్నాడు. ఆమె దీర్ఘంగా నిట్టూర్చింది.

వెన్నెల రావికొమ్మలలోంచి భూమ్మీద పెడుతున్న ముగ్గుమీద మూలుగుతున్న సవతి దగ్గర కొచ్చిందామె.

'ఏం అక్కా! నొప్పులొస్తున్నాయా బాగా!'—ఆమె అంది ప్రసవవేదన పడుతున్న ఆమె కడుపురాస్తూ... 'ఊ'—అందామె...

ముప్ఫయ్యేళ్ళ పడుచు యెదలో రాయి దభాల్న పడింది. నిరాశగా ఆకాశం వంక చూచింది. ఇవేమీ పట్టనట్లు తెల్లగా, నీలంగా, యెర్రగా నక్షత్రాలు మెరుస్తున్నాయి. 'అందులో ఓ నక్షత్రం ఈడకూడ పడరాదూ అట్లాగైతే యెంత బాగుండును' — అనుకుంది పడుచుగుండె.

వచ్చిన చిన్న యజమానురాలు ఎంతకూ తనవైపు రాకపోవడంతో కుక్కపిల్ల యేడుస్తున్నట్లు మొరిగింది.

'ఏరా రాముా! యింకా నిద్రోలేదా? తొంగోరా! నాయాల్డి! యే అద్దరేత్రికో వత్తాది' — అంటున్నాడు అతడు లేచి నడుస్తూ,

ఇంకో రెండడుగులు వేస్తే రోడ్డుయెక్కి యెళ్లిపోతాడు. నిద్రరాని కండరాలకు నిద్ర తెప్పించే ఔషధం లభించే చోటుకు.

పడుచు గుండె దడదడ లాడింది. పరుగునవచ్చి — 'ఏం మావా! తాగిసినావ్ తొంగో'—అంది అతన్ని వెనక్కు నెట్టుకుంటూ.

'పోయేముండా! పిల్లరట్టుక సత్తుంటే— ఒసేయి నీ అక్కకు నాగన్న బుడతాడే. పిడాదుండే—ముత్తీ! దుడ్డేం తెచ్చావే'— అతడు పడుచును ముందుకు తోస్తూ తూలుతూ ఆమె మొల తడిమాడు.

ఆమె అదిరిపడింది. మొలలో రూపాయుంది. అవసరావస్తే పనికొస్తుందని దాచింది తను. మావ కళ్లబడితే కష్టమని సప్పుడు కాకుండ ఉంటుందని కాగితంగా మార్చింది. కాని పట్టుబడిపోయింది,

డాక్టర్ కబుర్లు

మూర్ఛవ్యాధి - వైఖరులలో మార్పు

మూర్ఛ వ్యాధిని చూసి ఎందరో భయపడతారు ఇదొక అంటురోగం అన్నట్లు భావిస్తారు. ఈ వైఖరిలో మార్పులు వస్తున్నాయి, ఇంకా రావాలి.



నేటికాలపు మందులు మూర్ఛవ్యాధికి బాగా గుణం ఇస్తున్నాయి. వీటి వెలకూడా తక్కువే.

కొందరు అంటారు, 'ఈ మందులు రోగం రాకుండా అరికడ్తాయి కాని దానికి కారణం అయిన లోపాన్ని నిర్మూలించవు' అని. నిజమే; కాని ఇందులో తప్పేముంది. ఒకసారి భోజనంచేస్తే ఆకలిపోతుందా?

అతిమూత్రవ్యాధి ఉన్నవారు ఎప్పుడూ మందు పుచ్చుకుంటూనే ఉండాలి. గుండెజబ్బు ఉన్నవారూ అంతే. కాఫీ, సిగరెట్టు - అన్నీ మత్తుమందులే కదా?

మూర్ఛవ్యాధిని చూసి భయపడనవసరం లేదు, అసహ్యించుకోనవసరం లేదు.

హెచ్. ఎల్. హార్ష్ వెల్
(కాపీరైటు)

తప్పించుకోవాలనుకుంటుండగానే అతడు జేబులో కాగితం బయటకు లాగాడు.

'నాయాల్ది! రూపాయే. కావే...అమ్మ యెట్టుకుండా తాగొచ్చు — మా మంచి ముత్తైతే' — అని వెకిలిగ నవ్వుతూ అతడు రోడ్డు కెక్కేశాడు. బండరాయిమీద సిగరెట్ ఆనందంగ మండుతోంది. పడుచు గుండెలో దిగులు. ఏమీ చేయలేని నిస్సహాయత. బండరాయివైపు చూచింది — 'పగబట్టిన తాచుపాములా సిగరెట్ పొగ బుసలుగొడ్తున్నట్లుంది. పగబట్టిన తాచు దేన్నిబడ్తే దాన్ని కరవదు. తను కోరిన మనిషినే కాటువేస్తుంది. అలానే కోరిక పగబట్టిన కాలనాగు.

ఇంతలో ఊయలలోని బిడ్డ సిరసంగ యేడుపు మొదలుపెట్టింది. పడుచు పరుగున అటుపోయి ఊయల అటుయిటు కదుపుతూ లోపల బిడ్డను చూచింది — ఏవో కబుర్లు చెప్పింది.

కబుర్లతో కాలం గడుస్తుందికాని కడుపు నిండదు. నిండని కడుపు కాలాన్ని దొర్లించదు. ఆమెకు విసుగుకన్న యేడుపు యెక్కువవుతోంది.

పడుచు తన శరీరం; శరీరంలోని నిమ్నోన్నతాలు చూసుకొంది. ఎక్కడా బింకం చెడని మాంసపు ముద్దలు — ఊయల్లో బిడ్డ చూపుతున్న ఆహారం నిల్వలు.

తనకా భాగ్యం లేదు. తల్లి కడుపు నుండే పుట్టినా తనకు కన్న తల్లి అయే అదృష్టం లేదు. పడుచు తన రొమ్ములు బలంగా నొక్కుకుంది.

బిడ్డ పోరుపెట్టి యేడుస్తున్నది. కుక్క 'కుయ్ కుయ్'మని అరుస్తున్నది. ఆమె గొడ్డులా మూలుగుతున్నది. పడుచు ఊయల ఊపుతూ బండరాయి వైపు చూచింది. సిగరెట్ అక్కడలేదు. ముందుకు వస్తోంది. అలా యెందుకు రోడ్డుదాటి వస్తోందో పడుచుకు తెలుసు.

సిగరెట్ కుక్కపిల్ల దగ్గర ఆగింది. ఒంగొని యేదో క్రింద పెట్టింది. కుక్కపిల్ల కరకరలాడిస్తూ తింటోంది. సిగరెట్ ఊయల దగ్గర కొస్తోంటే పడుచు గుండె దడదడలాడుతోంది. సిగరెట్ ఆమె దగ్గరగా వచ్చి క్రిందపడి కాలిక్రింద నలిగి పోయింది. అతడు జేబులోంచి బిస్కట్లు రెండుతీసి ఊయల్లో బిడ్డకు పెట్టాడు. బిడ్డ యేడుపు మానింది కాని వెక్కిళ్లు వస్తున్నాయి.

అతడు మరికొన్ని బిస్కట్లు తీసి పడుచు కిచ్చి ప్రసవవేదన పడ్తున్న ఆమె కిమ్మన్నాడు. ఆశ్చర్యంగా పడుచు ఆ బిస్కట్లు ప్రసవ వేదన పడ్తున్న ఆమె చేత తినిపించింది. అతడు సిగరెట్ వెలిగించుకొని రావిమాను కావలి వైపుకు నడిచాడు. కూర్చున్నాడు. పడుచు అక్కడకు వచ్చింది.

'మీ సొంగానికి యెన్నో దండాలు' — అంది పడుచు. అతడు నవ్వి — ఆమె పమిట లాగాడు. ఆమె కుంచించుకు పోయింది.

అతడు జేబులోనుండి పది కాగితం తీసి గాలిలో ఆడించాడు.

'అంతే' — ఆమె యేమనుకుందో? తిరుగు ప్రశ్నవేసింది. అతడు మరొక పది కాగితం తీశాడు. ఆమె నవ్వింది. కాదు వికారంగా పళ్లు చూపింది. ఒళ్లు విరిచింది.

వెలకట్టలేని ప్రకృతి ఆనందానికి వెల కట్టి ఆమె అవసరాన్ని ఆసరాగా తీసుకొని యీ నాలుగు రాత్రులనుండి ఆమె పొందుకోసం తపిస్తున్న అతడు ఆమె

లిట్ క్విజ్ నం 57 — 18 క్లూలు

సేవ కావలసివచ్చినపుడు మరియు కో[illegible]నప్పుడు మాత్రమే ప్రశంసించబడుతుంది.

2. [illegible] దీనినిగురించి ప్రతిఒక్కరూ సలహా నివ్వేందుకు / వాదించేందుకు సిద్ధంగా వుంటారు.

3. ప్రతియుగము/పురాణము తన నాయకులను కలిగి యుంటుంది. వారు తన స్వీయ దృష్టిలో గతించినవారందరికంటె గొప్పవారే.

4. శ్రీమంతవంశం/ధనం ఈనాడుసైతం కొంతమేరకు గౌరవాన్ని కలిగిస్తుందనే సత్యాన్ని నిరసించుట నిష్ప్రయోజనం.

5. ఎక్కువమంది జనులకు పూర్తిగా కార్యము విరమణ/పరివర్తన సంభవనీయమైన అత్యంత చెడ్డ విషయం.

6. మనుష్యుడు నిర్భయుడు/అమరుడు.

7. పారిశ్రామిక క్రాంతియొక్క చాల గట్టి సామాజిక ప్రభావములలో నొకటి జనాభా యొక్క సాంద్రత/చలనశక్తిలో వృద్ధియే.

8. ఏదైనా నిర్ధారిత విషయంపట్ల భావుక/యుక్తివిరుద్ధ యోచనాపద్ధతి యొక్క వికాసమందు ఇతిహాసం ఒక మహత్వపూర్ణ భాగమైయున్నది.

9. ఇతర జీవిత వస్తువులవలెనే మానవ ప్రకృతియొక్క కేంద్రీయ విజ్ఞానం లాలస/వికాస్ అయివున్నది.

10. నిజమైన వినమ్రత/సజ్జనతయొక్క సారం స్వార్థ ఉపేక్ష.

11. మనుష్యుడు అనిమితరూపంలో జిజ్ఞాసు/అన్వేషకుడు అయివున్నాడు.

12. జనులు స్వతంత్రము / ప్రేమను గోల్పోయినపుడు వారు ప్రేరక శక్తిని గోల్పోవుదురు.

13. ఏ మనుష్యుడు జీవనంపట్ల తన సర్వస్వమును సమర్పణ చేస్తాడో అతడిని స్వయంగా జీవనం/ప్రేమ నిరసించదు.

14. ఏదైనా సమస్య నైతిక/రాజనీతిక ప్రశ్న అయినయెడల అది సామాన్యంగా చాల తీవ్రమైన అభిప్రాయాలకు గురియౌతుంది.

15. సమయం పెద్ద మరియు గాఢ శూన్యతను కల్పిస్తుంది. మరి దానిలో జాతులు / ధర్మములు మరియు జాతులు పడిపోతాయి.

16. సర్వశ్రేష్ఠ కవిత / నీతి దీర్ఘకాలమందు అత్యధిక సంఖ్యాకులకు ప్రీతికర మౌతుంది.

17. మానవునిలో గల సర్వవ్యాపక న్యూనత ఏమనగా అతడు ఏ వస్తువునైనా దానివల్ల వంచితుడు గాకుండా వున్నంతవరకు దానిని లెక్కచేయుడు/వాంఛించడు.

18. మానవ అదృష్టం, అతి తీవ్ర జగడం / ఉత్కంఠామార్గమును అనుసరించుచున్న యెడల నిరుత్సాహ మరియు నిరాశ యుతంగా అంతమై తీరుతుంది.

No. 57: 18 CLUES

(1) Advice / Service is only appreciated when it is wanted and requested.

(2) Education is something everyone is ready to Advise / Argue about.

(3) Each Age / Epic has its own heroes, who in its own eyes are greater than all that went before.

(4) It is no use denying the fact that Birth / Wealth, even today, commands some measure of respect.

(5) To most people, a complete Cessation / Change of activity is the worst thing that can happen.

(6) Man is Dauntless / Deathless.

(7) One of the most striking social effects of the industrial revolution has been the increase in Density / Mobility of the population.

(8) History is an important component in the developement of Emotional / Irrational thinking on a given topic.

(9) The central law of human nature as of other living things is Greed / Growth.

(10) The essence of true Humility / Nobility is neglect of self.

(11) Man is endlessly Inquisitive / Inventive.

(12) When men lose Liberty / Love they lose motivation.

(13) Life / Love cannot deny itself to the person who gives life his all.

(14) When an issue becomes a Moral / Political question, it generally draws very intense opinions.

(15) Time causes large and deep vacuities, down which Nations / Religions and races descend.

(16) The best Poetry / Policy is that which in the long run pleases the greatest number.

(17) It is a universal failing in man that he does not Value / Want a thing until he has been deprived of it.

(18) The human lot is bound to end in disappointment and despair if it pursues the path of passionate Warring / Yearning.

గమనిక: పై క్లూలు ప్రసిద్ధ గ్రంధకర్తల పుస్తకములనుండి తీసుకొనబడినవి. అవి పూర్తి వాక్యములు మరియు తేరువేరుగా పూర్తి అర్థవంతమైనవి. గ్రంధకర్తలు, వారి పుస్తకములపేర్లు అపిషియల్ సొల్యూషన్ తో పాటులిట్ క్విజ్ పేజీలో ప్రచురించబడును.

మనిషి...

విష్టంవచ్చినట్లు అనుభవించాడు.

'ఈ దరిద్రంలోపడి చావకపోతే మెయిను బజారులో గది తీయించి యిస్తాను అక్కడుండకూడదూ — నీకు మహారాజభోగం వస్తుంది' అతడు ఆమెని ముద్దుపెట్టుకుంటూ అడిగాడు.

ఆమె శుష్కంగా, అయిష్టంగా నవ్వింది. అతడు లేచాడు. ఆమె బట్ట సర్దుకుంది. అతడు సిగరెట్ వెల్గించుకున్నాడు.

'ఏం చెప్పవుకాదేం?—'అతడు రెండు పదులు ఆమె చేతిలోపెట్టి అడిగాడు. ఆమె ఆ బహుమానం చూచి నవ్వుకొంది.

'నాలుగు నాళ్ళుగా తిండిలేదు. సంపాదించింది మావ త్రాగుడుకే అయిపోద్ది... నాయువ్వ పురిటి సమయం. ఇప్పుడు దుడ్డు కావాలి. ఈ యెధవ పనికి దిగను' అందామె ముఖం చేతులలో దాచుకొంటూ. అతడు ఆమెను ఆఖరుసారిగా ముద్దుపెట్టుకున్నాడు.

'నా యమ్మ ల్డీ! ఇంకా యెధవ యేషాలేసే యిలా బలిసింది— ఛావ్ లంజా!' — అంటూ ఇక్కడకు వచ్చిన అతడు లేని బలం తెచ్చుకొని కర్ర విసిరాడు. ఆ కర్ర సిగరెట్ ఆసామీ నుదురుకు తగిలింది.

'అబ్బా!'—అంటూ నేలమీద బోర్లా పడ్డాడు. అతణ్ణి పట్టుకోవాలని పరుచు ప్రయత్నించడంలో రూపాయి కాగితాలు క్రిందపడ్డాయి. అతడి నుదురునుండి కారిన రక్తం ఆకాగితాలమీద పడింది ఆమె కాగితాలు తీసుకొనే లోపల—'అబ్బా!'అంటూ గోనిపట్టాలమీద ఆమె చివరిసారిగా బిగ్గరగా అరిచి దీర్ఘంగా మూల్గింది. పడుచు అటు చూచింది.

చైతన్యం పింపుకొన్న బిడ్డ రక్తపు మడుగులో పొర్లాడుతూ జీవయాత్ర కుపక్రమించాలనే ధ్యాసతో కేరుమంది.


రక్తం మడుగులో బిడ్డ
రక్తంతో తడిసిన డబ్బు

ఆమె అటు వెళ్ళింది. అతడు డబ్బు తీస్కొని తూలుతూ రోడ్డు దాటుతున్నాడు.

వెన్నెల్లో నగరం వెలిగిపోతోంది.

మహానగరంలో వెన్నెల వెలిగిపోతోంది.

దీపావళి ప్రత్యేకాకర్షణ : బహుమతులాయకమైన లిట్‌క్విజ్



క్రొత్త రికార్డు

శ్రీ ఆర్. పి. జోషి, హరిష్‌కుంజ్, స్లేగ్రౌండ్ రోడ్, విలెపార్లే (తూర్పు) బొంబాయి—57 లిట్‌క్విజ్ వీక్లీ నెం. 55 లో రూ. 30,000/— గెల్చుకొన్నారు.

ఒక తప్పుతో ఎంట్రీలు పంపిన 22 మంది ఒక్కొక్కరు రూ. 455/— పొందిరి. మినిక్విజ్ లో 189 మంది ఒక్కొక్కరు రూ. 61/— పొందిరి.

లిట్‌క్విజ్ నెం. 57 అధికార ఎంట్రీ ఫారము

బహుమతుల మొత్తం రు. 65,000. ఆఖరు ముగింపు తేదీ 5-11-69 బుధవారం

ADDRESS: LITQUIZ No. 57, ALANKAR, BALARAM STREET, BOMBAY-7. (W B)

సూచిక: 1) ఒక్కొక్క కాలంలో మీరు వద్దనే పదమును కొట్టివేయండి. (2) ఒక కూపన్‌మాత్రం పంపినచో ఇతర కూపనులను కొట్టివేయండి. (3) ఎంట్రీరుసుము M.O. ద్వారా పంపినచో, పోస్టాఫీసునుండిపొందిన M.O. రసీదును ఎంట్రీ ఫారమునకు జతపరచవలెను. M. O. రసీదు లేని ఎంట్రీలు నిరాకరింపబడును. (4) I. P. O. క్రాస్‌చేయవద్దు. అది లిట్‌క్విజ్ నెం. 57, బొంబాయి—7 వారికి చెల్లించునట్లు ఉండవలెను.

	Re. 1	1		Re. 1	2		Re. 1	3		Re.	4
1	ADVICE	SERVICE	1	ADVICE	SERVICE	1	ADVICE	SERVICE	1	ADVICE	SERVICE
2	ADVISE	ARGUE	2	ADVISE	ARGUE	2	ADVISE	ARGUE	2	ADVISE	ARGUE
3	AGE	EPIC	3	AGE	EPIC	3	AGE	EPIC	3	AGE	EPIC
4	BIRTH	WEALTH	4	BIRTH	WEALTH	4	BIRTH	WEALTH	4	BIRTH	WEALTH
5	CESSATION	CHANGE	5	CESSATION	CHANGE	5	CESSATION	CHANGE	5	CESSATION	CHANGE
6	DAUNTLESS	DEATHLESS	6	DAUNTLESS	DEATHLESS	6	DAUNTLESS	DEATHLESS	6	DAUNTLESS	DEATHLESS
7	DENSITY	MOBILITY	7	DENSITY	MOBILITY	7	DENSITY	MOBILITY	7	DENSITY	MOBILITY
8	EMOTIONAL	IRRATIONAL	8	EMOTIONAL	IRRATIONAL	8	EMOTIONAL	IRRATIONAL	8	EMOTIONAL	IRRATIONAL
9	GREED	GROWTH	9	GREED	GROWTH	9	GREED	GROWTH	9	GREED	GROWTH
10	HUMILITY	NOBILITY	10	HUMILITY	NOBILITY	10	HUMILITY	NOBILITY	10	HUMILITY	NOBILITY
11	INQUISITIVE	INVENTIVE	11	INQUISITIVE	INVENTIVE	11	INQUISITIVE	INVENTIVE	11	INQUISITIVE	INVENTIVE
12	LIBERTY	LOVE	12	LIBERTY	LOVE	12	LIBERTY	LOVE	12	LIBERTY	LOVE
13	LIFE	LOVE	13	LIFE	LOVE	13	LIFE	LOVE	13	LIFE	LOVE
14	MORAL	POLITICAL	14	MORAL	POLITICAL	14	MORAL	POLITICAL	14	MORAL	POLITICAL
15	NATIONS	RELIGIONS	15	NATIONS	RELIGIONS	15	NATIONS	RELIGIONS	15	NATIONS	RELIGIONS
16	POETRY	POLICY	16	POETRY	POLICY	16	POETRY	POLICY	16	POETRY	POLICY
17	VALUE	WANT	17	VALUE	WANT	17	VALUE	WANT	17	VALUE	WANT
18	WARRING	YEARNING	18	WARRING	YEARNING	18	WARRING	YEARNING	18	WARRING	YEARNING



MINIQUIZ

ADVICE	SERVICE	MORAL	POLITICAL
ADVISE	ARGUE	NATIONS	RELIGIONS
AGE	EPIC	POETRY	POLICY
BIRTH	WEALTH	VALUE	WANT
CESSATION	CHANGE	WARRING	YEARNING

ఈ క్విజ్ ప్రవేశమునకుచెందిన నిబంధనలను, షరతులను పాటించుటకు అంగీకరిస్తున్నాను. మరియు కాంపిటీషన్ ఎడిటరుగారి నిర్ణయమును తుది నిర్ణయముగాను, న్యాయబద్ధమైనదిగాను అంగీకరించుటకు ఆమోదిస్తున్నాను. ప్రతి కూపనుకు ఎంట్రీ ఫీజు రు. 1/— ఈ పూర్తి ఎంట్రీఫారము (4 కూపనులకు) ఫీజు రు. 4/—M. O. రసీదు/I P.O./లిట్‌క్విజ్ క్యాష్ రశీదు/ప్రైజు కార్డు జతపరుస్తున్నాను. నాటి నెం. ....

57 (ASVP)

CAPITAL LETTERS

NAME ....

....

ADDRESS ....

....

....

ఈ పూర్తి ఫారమును కత్తిరించిపంపవలెను

రాఖీ రశీదులకు మరియు ఎక్కువ ఎంట్రీ ఫారములకు
Eskay Enterprises,
C/o. G. V. S. SAIKUMAR,
4-1-213, హనుమాన్ టెక్డీ, హైదరాబాదు


* లిట్‌క్విజ్ వీక్లీ ఉచిత కాపీని అడిగి తీసికోండి.

* మా ఎంట్రీ ఫారమునకై 26—10—69 తేదీగల ఆంధ్రపత్రిక చూడండి.

ఆఖరు ముగింపు తేది: 5—11—69
సొల్యూషన్ ఆంధ్రప్రభ . 9—11—69
* సొల్యూషన్ వెంటనే పొందుటకు 10 పైసల స్టాంపు స్వంత అడ్రసుగల కార్డును వెంటనే పంపవలెను.

పరివేషం

సీరియల్



శిఖా వెంకటరమణ

జరిగిన కథ

జయ మేనమామ కొడుకు కాళిదాసు. చదువుల కోసం మద్రాసుకి వస్తారు. అక్కడ జయకి సాంబు కనిపిస్తాడు. సాంబు జయని గుర్తు పడతాడుగాని, జయ సాంబుని ఎరగనంటుంది. సాంబు కాళిదాసుతో తన కథ చెబుతాడు. జయ సాంబుని గుర్తుపట్టినట్టు చెబుతుంది. మార్గరెట్ సాంబుని ప్రేమించిన వ్యక్తి. కాళిదాసు భారతి భార్యాభర్తలవుతారు. జయ గర్భవతి అవుతుంది. కాళి సాంబుకోసం వెతుకుతాడు. అతను దొరకడు. జయ కాళిదాసు కొడుకునే తన స్వంతకొడుగ్గా పెంచుకుంటుంది. రఘురాం నిజంగా జయ కన్నకొడుకే అని తెలుసుకుని భారతి కుమిలిపోతుంది. రఘురాం ఇల్లు విడిచిపెట్టి కన్నతండ్రిని వెదకడానికి బయల్దేరుతాడు. మోహన్ ఉమని తన దానిగా చేసుకోవాలనుకుంటాడు.

13

ఉమ వలపుపిలుపులతో మైమరచిపోయిన మోహన్‌కి పగలేదో, రాత్రేదో అంతు చిక్కడంలేదు. కాలం క్రిరుచక్రాల శబ్దం వినిపించని మహత్తర లోకాలలో పరుగులు పెడుతున్నాడు. కన్నకడుపు తీపి రంపపుకోత అయిపోయి ముక్కలు చేస్తూంటే భారతి చాటుమాటుగా యెన్నోసార్లు నౌకర్లని కబురు పెట్టింది. వచ్చిన నౌఖర్లు గేటుదగ్గర గూర్ఖా అదిలింపుకే భయపడి బితుకు బితుకుమని గుప్పెట్లో ప్రాణాలు వుంచుకుని మరీ బయటికి పరుగుపెట్టేవారు. అతనినోరు మెదపగలిగే శక్తిలేకుండా చేసుకున్నాడు. అధరామృతంతో పాటు స్వర్గ ద్వారాలకి తిన్నగా తీసుకుపోయే మరో అమృతాన్ని అతను నిశ్చింతగా యథేచ్ఛగా గ్రోలుతున్నాడు.

మోహన్ మంచినిషాలో వుండగా క్రింది హాల్లో జరిగే గొడవ లీలగా వినిపించింది;

'ఒక్కసారి ఆ యమ్మగారి పేణం కొట్టుకుపోతుండాది. బాబుగారిని పంపించండమ్మగోరూ' అది నౌఖరుగొంతు.

'లేరు'

'యే దిక్కు పోయుండారు తల్లీ'

''యేట్లోకి' అది ఉమకంఠం. మోహన్ చెవిగూబలు పగిలిపోయేయి. అతని మత్తు వదిలిపోయింది. కాళ్ళు వేళ్ళాపడినా లాభం లేకుండా వుంది. నౌఖరుగొంతులో నిరాశ తాండవం చేస్తోంది. మోహన్ అడుగులు ముందుకు సాగి తలుపులుమూసి వుండడంతో ఆగిపోయేయి.

సాయంత్రం కాఫీ తీసుకువచ్చినప్పుడు ఉమని నిలదీసి ప్రశ్నించేడు: 'ఇలా చేస్తున్నందుకు మీనాన్న పెద్ద న్యాయాధిపతి కదా ఆయనకి సిగ్గులా లేకపోయింది ఉమా!'

ఉమ విలాసంగా నవ్వింది: 'హ్హాహ్హా... సిగ్గు దేనికి?'

'మీరు చేస్తున్నపనికి'

'ఓం' కళ్ళు చిత్రంగా తిప్పుతూ అన్నది:' వ్యవహారం చాలావరకు వచ్చిందన్నమాట. చూడు మోహన్! నువ్వు యీ యింట్లో కాలు యే పరిస్థితిలో మోపావో మరిచి పోయినట్లున్నావు.'

'అంటే?'

'పూర్‌బోయ్' ఉమ అతని పక్కనే కూర్చుని భుజం మీద చేయి వేసి 'నువ్వొక్క అమాయకుడివి. నిన్ను ప్రేమించిన ఉమ కాదు ఈ ఉమ' అన్నది.

'ఉమా!'

'ఆశ్చర్యం దేనికి? కలవాళ్ళు కలిమిని కోరుకోవడంలో తప్పులేదు మోహన్. మాకు డబ్బుంది నిజమే. కానీ మా కన్నా డబ్బుగల వాళ్ళని చూసినప్పుడు ఆ అంతస్తుని చేరుకోవాలనుంటుంది. ఇది యెంతో సాధారణమైన విషయం. దీని కిన్ని ఆర్భాటాలెందుకు?'

మోహన్ దిగ్భ్రాంతుడైపోయాడు. చాలా కాలం తరువాత కిటికీలోకి చూస్తూ అది అస్తమించుతున్న సాయంసంధ్యగా గుర్తించేడు.

ఉమ చెబుతోంది : 'నిన్ను అడ్డం పెట్టుకుని యిన్నాళ్ళూ నాటకం ఆడేను. క్షమించమని అడిగేందుకు నాకు అవసరం

లేదు. సంఘం కోసం డాక్టరు కాలేదా గారబ్బాయిని కీలుబొమ్మలా వుపయోగించుకున్నాను.'

'వ్వాట్'

'అదంతే'

మోహన్ భుజంమీద ఉమ వేసిన చేతులను చాలా సున్నితంగా తీసేశాడు. 'అర్థం అయింది. నేనెంత మోసపోయేను. వజ్రాన్ని గాజుముక్క అని భ్రమపడ్డాను. గడ్డిపూలని పూజా సుమాలనుకుని మురిసిపోయేను. ఎంత తప్పిదం చేశాను. రెండు స్త్రీ హృదయాల మధ్య అగాధం లాంటి వ్యత్యాసం కనిపిస్తుంటే చూడలేక గుడ్డివాడినైపోయేను.'

'సంప్రదాయాల్ని మంటగలిపి; ఆదర్శాల పేరిట ముసుగులో గుద్దులాడాము. పుట్టుకకీ సంప్రదాయాలకీ అవి నా భావసంబంధం వున్నదని మరిచిపోయేను. చదువూ విజ్ఞానపు నిచ్చెనల నాధారంగా సదాచారాలని చేరుకోలేరని యెందుకు గ్రహించేనుకాను?'

'యిప్పుడు విచారిస్తున్నావా?'

'హూఁ' అతను విచారంగా నవ్వేడు: 'యిప్పటికైనా విచారిస్తున్నాను. అయినా ఆలశ్యం అయిపోయిందనే నా బెంగ. నేను వెడుతున్నాను.'

'యెక్కడికి ?'

'అదంత ముఖ్యవిషయం కాదు నీకు'

ఉమ గలగలా నవ్వింది: 'అఫ్‌కోర్స్. మనలోమాట. నువ్వు నలుగురు పెద్దల సమక్షంలో దేవుడి గుడిలో పెళ్ళిచేసుకున్న విషయం మరిచిపోతున్నావు'

వుండేల్ దెబ్బ తాకిన విహంగంలా అదిరిపడ్డాడు మోహన్. వెనక్కి రెండడుగులువేసి ఉమ మోహన్ని రెండు చేతులతో పైకెత్తి ఆ కళ్ళల్లోకి గుచ్చి చూస్తూ: 'నువ్వు మతిపోయి మాట్లాడటం లేదు కదా' అన్నాడు.

'యేం బుజువు కావాలా?'

'యేమిటి ఉ... యిది. ఇలా యెప్పుడు జరిగింది ? యెవరు చేశారు ? నేనే కట్టానా నీకు మెళ్ళో పుస్తెల్ని, యెలాంటప్పుడు.'

'నువ్వు మా మూడ్‌లో లేవు'

'అంటే తాగించి నన్ను సర్వనాశనం చేశావన్నమాట'

'యస్ అఫ్‌కోర్స్'

'ఉమా!'

'యెగిరిపడకు మోహన్. మేలిమి బంగారంలా మిసమిసలాడిపోతున్నావు. అందంలో మరెవ్వరూ నిన్ను మించలేరు. డబ్బు మనిషిని యెంత నీచపు పనికైనా సిద్ధం



శేయిస్తుంది.'

'నీకిప్పుడేం తక్కువైందని?'

'చెప్పానుగా వున్నవాళ్ళకీ వున్నంత ఆశ.'

'నావల్ల నీకు వచ్చే డబ్బు తక్కువ. ఆసంగతి తెలుసా?'

'యెందుకు తెలీదూ. మాకారు ఖరీదు చేయదు నీ వాటా.'

'మరైతే యెందుకిలా చేశావు?'

'నిన్ను అడ్డం వేసుకుందుకి.'

'యూ యిడియట్' అతను నిలువెల్లా వణికిపోతూ అన్నాడు: 'యెంత మోసం. నువ్వు ప్రేమించానని పార్కులకీ, షికార్లకీ తిప్పుతే అదంతా నిజమే అనుకున్నాను. నువ్వు వలవంతా నింపి వుత్తరాలలో ముంచెత్తి నన్ను ఆరాధిస్తూ వస్తే అది నీకు నాపట్ల పూజ్యభావం అనుకున్నాను. అవన్నీ పైపై నటనలనుకోలేకపోయేను. యెంత భ్రమలో కొట్టుకుపోయేను? మించిపోయింది లేదు. నేనీ యింట్లో క్షణం వుండను. గతాన్ని యిద్దరూ మరిచిపోవడం శ్రేయస్కరం'

'అదలా సాధ్యంకాదే.'

'యెందుకు కాదు?'

'నిన్ను పెళ్ళి చేసుకున్నాను కనుక'

'ఆ పెళ్ళి చెల్లదు?'

'చెల్లించగలను. నేనెవరినో తెలుసా?'

మోహన్ మాట్లాడలేదు ఆ పైన. అతను కళ్ళు మూసుకొని ఆలోచిస్తున్నాడు. పతనమైన అతని బ్రతుకు దాహ

పరిలిప్తం

టంగా స్వైరవిహారం చేస్తూ నవ్వేళపాలు చేస్తున్నది. ఆ వూహతో అతను నిలువెల్లా చలించి పోతున్నాడు.

'యేమిటి ఆలోచిస్తున్నావు?'

'యేం నీకు చెప్పాలా?'

'చెబితే నీకే మంచిది.'

'నా మంచిచెడ్డల బాధ్యత యింకా నీమీద వుంచాలా.'

ఉమ తీక్షణంగా వోసారి చూసి మేడ మెట్లమీంచి క్రిందికి దిగిపోయింది. అలా వెళ్ళిందంటే రాత్రికిగానీ రాదు. పందిరి మంచానికి ఆనుకునివున్న కిటికీకి దగ్గరగా తలగడచేర్చి దానిమీద మోచేతిని ఆన్చి, బుగ్గన చెయ్యిచేర్చి, సంధ్యని పారద్రోలుతూ ఆక్రమిస్తున్న నిశీధివైపు నిశితంగా చూస్తున్నాడు మోహన్. అతని అంతరంగం కుతకుతలాడి పోతోంది. యెదురేలేని యేకచ్ఛత్రాధిపత్యాన్ని వహించిన మహారాజా సర్వమూ పోగొట్టుకుని సామంతుడి క్రిందికే దాసిగా వచ్చినట్టు మధన పడసాగేడు. అతను చాలా కాలంగా మెట్లు దిగడం కూడా మానేశాడు. అన్ని పదుపాయాలూ అక్కడే జరుగుతూ ఉమ మురిపించే లోకానికి తీసుకువెడుతూంటే అతనికి క్రిందికి దిగే ఆలోచనే రాలేకపోయింది. ఉమ కట్టుకథే అల్లిందో లేక మోసం చేసి తనని మత్తుపెట్టి బలవంతాన మైకంలో వున్నప్పుడు తాళి కట్టించేరో

అది అసత్యం యెంతవరకూ నిజమో కూడా అర్థంకాలేదు. బయట దట్టంగా చీకట్లు అలుముకున్నాక అతను మంచం మీద నిద్ర పటేస్తూండి పోయేడు.

'నన్ను పెళ్ళి చేసుకుంటానని ప్రమాణం చేశావు. యిప్పుడు లోకం యేదో కూస్తున్నదని పిరికిగా పారిపోవడం నీ ధర్మం కాదు.'

'నీకు నేనేం ప్రామిస్ చేయలేదే'

'యెంతమాట అంటున్నావు. మోహన్ ఆస్తి, అంతమ్తూ నాపరం చేసుకోమని నువ్వేగా చెప్పింది'

'నేను మగవాడిని. నా యిష్టాన్ని నువ్వు అనుసరించడం అది నీ ఖర్మ!' కృతఘ్నత దోబూచులాడుతోంది పురుష కంఠంలో.

'నీ వుద్దేశ్యం నాకు అర్థం కావడం లేదు. ఆ నాడెందుకు మోహన్ని లోబరుచుకోమని చెప్పేవు?'

'వాడి మీద నాకు కక్ష కనుక'

'దేనికి?'

'దౌర్జన్యంగా నా ప్రెసిడెంట్ పదవిని రాబట్టుకోలేకపోయేను.'

'అందుకు యిలా చేయడం ధర్మం అవుతుందా?'

'నాన్సెన్స్. ఈ ధర్మపన్నాలు నాకు యిష్టం లేవు.'

'మోహన్ని యెంతో నీచంగా చూశాను. అతనిపట్ల అన్యాయంగా ప్రవర్తించేను — యిందుకు కారణం నువ్వు. నీ చదువు చూసి, నీ మాయమాటలు నమ్మి సర్వనాశనం అయేను.'

పురుష కంఠం హాయిగా నవ్వింది:

'నువ్వెందుకిలా చేశావు? నన్ను తెగ పొగిడి అనుభవించిన శరీరాన్ని నీకు అర్పిస్తానంటున్నాను. యెందుకింత దగా చేస్తావు? ఒకప్పుడు నమ్మకంగా అడుగులకి మడుగులొత్తావు, గుర్తుకు రావడం లేదూ?'

'అదంతా గతం.'


'నామీద నీకేమీ అపేక్ష లేదా?'

వెర్రి ప్రశ్న.

'అంటే?'

'ఆడదానిమీద ఆపేక్ష—సారీ—మోజు మగవాడికి యెప్పుడూ వుంటుంది.

'అన్నంటే వెర్రి ప్రేమతో నేను ఎన్నో



కళాకా: ఆడించినట్లు ఆడి పాడించినట్లు పాడి చివరికి యిలా నిన్ను రెండ్రుకాళ్లా పట్టుకుని ప్రార్థించే స్థితికి వచ్చేను.'

'అది అనవసరం.'

'ఎందుకని'

'నేను విలాసపురుషుడిని కనుక'

'అంటే నేను అటువంటిదాన్నా'

'అటువంటి దానివని అనడంలేదు నేను. ఏటువంటిదానివి కాకపోతే అటువంటి మోహన్ ముక్కుకి తాడు పోయగలవు.'

'నన్ను నమ్మలేవా?'

'ఆ పని నాకు పట్టదు. నేను మగ వాడిని. అంతే'

'యెంత కృతఘ్నుడివి?'

'అది నీ అసమర్థత'

'నే నిప్పుడేం చేయను'

'నాకు తెలీదు'

'ఈ విషయం నాన్నకి తెలుస్తే'

'మోహన్‌మీద తోసేయ్ అందుకేగా వాడి నాశ్రయిస్తే'

ఉమ యేడుపు...మరో పురుషకంఠంలో కాఠిన్యం. మోహన్ కళ్లు క్షణం ధైర్యన్ల కమ్మినట్లయ్యేయి. వీల్లేదు. తను తప్ప తాగిన మాట నిజమే. రాత్రింబవళ్లు ఆ మైకంలో సర్వం మరిచిపోయినదీ యథార్థమే. కానీ ఉమని అతను యెన్నడూ ముట్టుకోలేదు. వీల్లేదు. తక్షణమే వెళ్లి పోవాలి.

'ఎక్కడికి?' తలెత్తింది అంతరాత్మ.

'యెక్కడికైనా సరే', మోహన్‌లో చలించని విశ్వాసం ధైర్యాన్ని నూరి పోస్తోంది. 'ఇందుకా తను ఈ యింటికి వచ్చింది. బంధువర్గాన్ని దూరం చేసుకుని బికారి అయిపోయేందుకా తను ఈ గడపలో కాలుపెట్టింది. ఒక్కనాటికీ అలా జరగకూడదు.' పక్కమీంచి లేచి ఒళ్లు దులిపరించుకున్నాడు. జీవితంలో మొట్ట మొదటిసారి కనిపించని దైవాన్ని మనసారా ప్రార్థించేడు. అతని మనసు పశ్చాత్తాపంతో దగ్ధం అయిపోతోంది. పాప పుణ్యాల గురించిన నిర్ణయం జేరిజారిపోతోంది మనసులోనే. అంతరాత్మ చితికి చితికి పోతోంది. తప్పనిసరిగా ఉమ నిర్లక్ష్యంగా వదిలివెళ్లే వేనిటీబాగ్ తెరిచి అందులోంచి నోట్లకట్ట చేతికి తీసుకున్నాడు. ఆ కట్టని తలదిక్కింద దాచేసి [illegible] భ్రమ కల్పించ పాగేడు. తూరుపుచుక్క పొడిచేవరకూ పరీక్షిస్తూండి పోయేడు. ఉమ వచ్చింది. అతని వొంటిమీద చేయివేసి చూసింది. అతను రోజూలాగే నిద్రలో మునిగిపోయేడు, తలుపు దగ్గరగా వేసుకుని మెట్లమీదుగా వెళ్లిపోయింది. కళ్లు తెరిచి నిట్టూర్పు విడిచేడు. ఎక్కడికి వెళ్లాలన్న తలంపే లేదు. నిర్వేదం ఆవహించిందా మనసులో. తూర్పు తెల్లవారక ముందే మెట్లపక్కనే విస్తారంగా అల్లుకుని వున్నమామిడి చెట్టుమీదికి ప్రయాసగా యెక్కి అటుమంచి పిట్టగోడమీదుగా రోడ్డుమీదకి దూకేసి బ్రతికి పోయేవన్న భావనలో పరుగు అంకించుకున్నాడు. చేతిలో సంచీని గుండెల్లోకి షర్టు మధ్యభాగంలో దించి స్టేషన్‌వైపు దారితీశాడు. అప్పుడే ఉదయరేఖలు ప్రపంచంలోకి తోసుకు వస్తున్నాయి.

* * *

ముప్పారు యిరవై సంవత్సరాలు పిండి మానూగుమీసాల మాతన యౌవ్వనంలో అడుగుపెట్టి సీమదొరల్ని సైతం ధిక్కరించే జయరామ్ హుషారుగా ఈల వేసుకుంటూ చేతిలో క్రికెట్‌బాట్‌ని దూరంగా విసిరేసి తండ్రివున్న గదిలోకి అడుగు పెట్టి అతని భుజంమీద చేయివేసి 'యేం డాడీ! చాలా అర్జంటుగా పిలిచేరట. ఆట మాంచి పట్టులోవుంది, అయినా వచ్చేశాను. యేంకావాలి మీకు. యెనీ కూల్‌డ్రింక్ ... లేక షికారా', అన్నాడు.

అతని పరధ్యానం వదిలిపోయింది. కొడుకుని ముందుకి రమ్మని కుర్చీలో కూర్చోమని సైగచేశాడు. కాస్సేపాగి గొంతు పెగల్చుకుని అన్నాడు: 'నావాళ్లంతా పోయేరోయ్. మనం మిగిలేం—కట్టుకుందాం అనుకున్నవాళ్లు దగా చేశారు. ప్రేమించినవాళ్లు మోసంగా చిక్కుపోయి నన్ను దుఃఖంలోకి తోసేశారు. యెవరికి తోచింది వాళ్లు చేస్తున్నారనుకో మనం యింక వెళ్లిపోవాం'

'యెక్కడికి డాడీ'

'యిండియాకి'

'అక్కడెవరూ లేరంటున్నారు మీరు. వెళ్లి యేంచేస్తాం. యిక్కడైతే ఫ్రెండ్స్ వున్నారు. [illegible] అంతా వున్నారు ... పిచ్చివాడివి!' అతను వ్యర్థంగా నవ్వేడు: 'నేనూ పిచ్చివాడినే. మనం యిండియాకి వెళ్లాలి. చాలా ఆలస్యం అయిపోయింది యిప్పటికే. తాతగారు...యెంత చిత్రంగా మాట్లాడుతున్నావు. ఆయన నిన్ను యెన్నడైనా పిలిచేరా జయరామ్ — అన్నిటికీ ఆయనతో అడుగడుగునా పేచీ పెట్టుకుంటూనే వున్నాను. నాతో బాటు నువ్వూ విరోధివైపోయేవు. వాళ్లు మనుష్యులు కారు. పక్కి కసాయిగుండె వాళ్లది'

'పోనివ్వండి డాడీ'

'అన్నీ పోనిస్తూనే వున్నాను. అసలు అంత దారుణంగా ప్రవర్తించినందుకు కూడా నోరు మూత వేసుకున్నాను. మీ అమ్మ... ఆ యిప్పుడెందుకు. మనం త్వరలో అన్నీ తేల్చుకోవాలి. వెళ్లిపోదాం యిండియా', అతను తెగ హడావిడి పడుతున్నాడు. కొడుకు మాట్లాడలేదు. అంత కుమించిన యెదురు ప్రశ్నలు వేసే అలవాటులేదు అతనికి. ఇప్పటికే ఒకటికి రెండు ప్రశ్నలు అదనంగా వేసినందుకు కించపడుతూనే వున్నాడు. 'నువ్వు అన్నీ పర్దేశేయ్;' అతను కొడుకును వుద్దేశించి అన్నాడు.

అతని కళ్లముందు కాలం కేలండర్లా పలిగి చివికి శిథిలం అయిపోయిన సుదీర్ఘములైన యిరవైఅయిదు సంవత్సరాలు కుదిపి లేపుతున్నాయి. శిథిలం అయి పోయినా స్మృతి కోల్పోలేదన్నట్లుగా.

చుట్టూ ఖరీదైన మందులతో ఆపరేషన్ సామాన్లతో రకరకాల మందుల వాసనతో ఆ రూమ్‌కే అంకితం అయిపోయేడతను. డాక్టర్ సాంబశివం ... ఎం. బి. బి. యస్.; ఎఫ్. ఆర్. సి. యస్. (లండన్) చాలా అందమైన అక్షరాలతో అతనిపేరు పగిషీ చెక్కబడి ద్వారబంధానికి వేల్లాడుతోంది. కుర్చీలో కూర్చునివున్న అతను తల పైకెత్తి చూశాడు. యెదురుగా మారేజ్ రేట్ ఎవ్వుతూ తీయించుకున్న ఫోటో.

'నేను చెప్పలేదా నీకు నా హృదయం నీకోసం పరితపించి పోతూనేవుంది. జీవితంలో తప్పటడుగు వేయకూడదు. నేను బ్రతికేది ఒక యిండియన్‌కోసం. అతను తప్పకుండా యేదో ఒకరోజున వస్తాడు. అప్పటివరకూ సహనంగా నిరీక్షించాలను

కున్నావు. నా ప్రేమ పవిత్రమైనది. అందుకే తిప్పితిప్పి నాదగ్గరకి చేర్చింది' మార్గరేట్ అతన్ని రెండు చేతులతో మెప్పించింది.

ఇంటికి తీసుకువెళ్ళి సకలమర్యాదలూ చేసింది. గిరిధర్ కాన్సర్‌తో బాధపడుతూ హఠాత్తుగా కళ్ళుమూశేడు. రాఘవరావు గారికి చెప్పాలనుకుని, కొంతకాలం తల్లి తృప్తికోసం చిన్న డిస్పెన్సరీ తెరిచి ఆబాధ్యతల్లో మునిగిపోయి తన వునికిని తెలియ చేయలేక పోయేడు. మార్గరేట్ సాంతం విని శాంతంగా అడిగింది. 'అయితే జయ నీకు కనిపించలేదా!'

సాంబశివం వులిక్కిపడ్డాడు. తెప్పరిల్లి నెమ్మదిగా అన్నాడు. 'నన్ను క్షమించు మార్గరేట్. మద్రాసులో వుండగా ఆలోచించలేదు నీ గురించి. కాలం మనుషుల్ని యెలాగైనా లొంగదీసుకుంటుంది.'

'జయని నువ్వు పెళ్ళిచేసుకోలేదా?' సాంబశివం మొహం వివర్ణమైపోయింది. దావానలంలా దహించుకుపోయే హృదయాన్ని జయగురించిన ప్రస్తావన మార్గరేట్ నోటివెంబడి రాగానే యిదమిద్ధం తెలీని ద్వైదీభావనలో కొట్టుమిట్టులాడేడు. గరళం లాంటి ఆవేదన గుండెల్ని కోసేస్తోంది. వచ్చివెలక్కాయగొంతు మధ్యగా యిరుక్కున్నట్లు అనుభూతి కలిగింది. 'మాట్లాడవేం సాంబశివం' మార్గరేట్ అలనాటి యౌవనప్రాంగణంలో అడుగుపెట్టి విరిసి కోరికలు విప్పుకత్తుల్లా విలవిహారం చేస్తూంటే తను వోడిపోతూ అందుకు కారణ

కుడ్యైన సాంబశివాన్ని వేధించిన పడుచు పిల్లకాదు. ప్రాజ్ఞురాలై కావలసినంత విద్యనీ విజ్ఞానాన్ని జీర్ణం చేసుకుని ప్రేమోపహతురాలై నిరంతరం యెక్కడో కొన్నివేల మైళ్ళదూరంలో తన ఆరాధనకి అంకురార్పణచేసిన సాంబశివంకోసం వేయి కళ్ళతో లక్షలకొద్ది ఆశలతో కోట్లకొద్ది నిరీక్షణా దృక్కులతో యెదురు చూస్తూనే వుంది.

కాలం గడిచింది. కొన్ని సంవత్సరాలు దొర్లిపోయేయి. ఈ మధ్యకాలంలో ఓడలు బళ్ళా, బళ్ళు ఓడలూ అయేయి. వూళ్ళు మారాయి. చిన్నలు పెద్దలయేరు. పెద్దలు వృద్ధులయి, ఆ వృద్ధులే వాడిద రాలిపోయేరు. అయినా [illegible]


పరితప్తం

సాయం సమయాల్లో అస్తమిస్తున్న పశ్చిమాద్రి సూర్యబింబంవైపు విశాలమైన దృక్కులతో ఆనాటికి నిరీక్షణ చాలించి 'యివాళ రాలేదు' అనుకునేది అంతర్గతంగా. ఆరని మనోవేదన పంచుకునే కనీసపు స్నేహితులుకూడా మార్గరేట్‌కి లేరు. వున్నకాలంతో బ్రతుకుని జోడించి కాలం నిర్ణయించే న్యాయంకోసం యెదురు చూడసాగింది. తను వస్తున్నట్లు కేబుల్ అందగానే నిజమో, అబద్ధమో అర్థంకాక స్థాణువైఅయి నిలబడిపోయింది. వస్తానన్న అతను రానే వచ్చేడు, నోటమాటరాక నిర్ఘాంతపోయి చూడసాగింది.

అతను, మార్గరేట్ తేరుకుని వేసే ప్రశ్నలకి కదిలి కదిలి యేడ్వసాగాడు. 'అసలేం జరిగింది? జయ నిన్ను చేసుకోనన్నదా? నువ్వంటే యిష్టం లేదన్నదా? నీమీద కనీసం ప్రేమచూపలేక పోయిందా? నువ్వెళ్ళేసరికి పెళ్ళైపోయిందా?

అన్నిటికీ అతను మౌనం వహించేడు. మార్గరేట్ తల్లి తండ్రులతో విషయం చెప్పింది. అందుకు మార్గరేట్ తండ్రి సాంబశివాన్ని ఆదరంగా ఆహ్వానించి నెమ్మదిగా అతని భుజంమీద చేయివేసి తన అభిప్రాయాన్ని వెల్లడి చేశాడు: 'మిష్టర్ సాంబశివం నువ్వు చర్చిలో పెళ్ళిచేసుకుంటావంటే నాకేమీ అభ్యంతరంలేదు. నా హోదాకి పలుకుబడికి యేమాత్రం లోపం రానివ్వకుండా జరుగుతూ ఘనంగా చెప్పుకునేట్లు ఆడంబరంగా, వైభవోపేతంగా చేస్తాను. ఏమంటావ్?'

'ఎక్స్క్యూజ్ మి సర్,' సాంబశివం కుర్చీ



లోంచిలేచి బయటికి వచ్చేశాడు.

మార్గరేట్ అతనికి యెదురుగా కొత్తగా గతి తప్పకుండా ఫ్యాక్టరీవాళ్ళు వేసిన కాగితపు వాముమీద చేరగిలబడి కూర్చుని అడిగింది: 'ఇక్కడ అప్పుడు గడ్డి వుండేది గుర్తుందా?'

అతను తల వూపాడు.

'పెళ్ళికి నువ్వెందుకు విముఖంగా వున్నావు. నాతో వివరంగా యేదీ చెప్పడం లేదు. నాకెవరూ లేరంటావు. అందరూ దగా చేశారంటావు. జయ సంగతి చెప్పవు. ఇండియాలో జరిగిన విషయం...అంత విన కూడని మనిషినా నేను.'

'అలాగని నేనన్నానా మార్గరేట్' సాంబశివం మంచి నిషాలో వున్నాడు.

'నువ్వెందుకిలా తాగుతున్నావు?' మార్గరేట్ కళ్ళల్లో విషాదం గూడుకట్టుకున్నది.

అతనన్నాడు: 'నిషాలో మాంచి ఖుషీ చేయవచ్చును మార్గరేట్. జయ యింత పని చేస్తుందనుకోలేదు. ఇప్పుడు నిజంగానే సిగ్గుపడుతున్నాను. మా యిండియన్ల పవిత్రత గురించీ, ఆచార వ్యవహారాల గురించీ చాలా ఉపన్యాసాలు యిచ్చేవాడిని నేను. సంఘం, సదాచారం అంటూ నిన్ను వూదరగొట్టించేవాడిని. అయినా నీకెంత సహనం. అన్నిటినీ ఓపిగ్గా వింటూ వుండేదానివి. ప్రేమ అంటే మా వాళ్ళదే అని సగర్వంగా చెప్పేవాడిని. ఇప్పుడని పిస్తోంది...పవిత్రతా, పాపం, పుణ్యం అంటూ మా వాళ్ళు సంఘం కళ్ళు మూస్తున్నారని. నో మొరాల్టీ ... అంతా మిథ్య. ఎవరికి యెవరూ లేరు.'

'జయ తడిగుడ్డతో గొంతు కోస్తుందనుకోలేదు. చాపక్రింద నీళ్ళమాదిరి నా కొంప కూల్చింది. నా గుండెలో చిచ్చు పెట్టింది. నన్ను సర్వనాశనం చేసింది.'

'ఏం చేసింది?'

'కులటా, పతిత, కళంకిని ...... చెడిపోయింది. యేంచేయాలి? రహస్యంగా బిడ్డని కన్నది. వాడు చచ్చిపోయేడు. వాళ్ళంతా డాక్టర్లు మార్గరేట్! చచ్చిపోక పోయినా చంపగలిగే సాధనాలూ, తప్పించుకునే ఉపాయాలూ యెన్నో వుంటాయి. రాఘవరావు గారిని యెలా నమ్మించేరో ఆయన మద్దతు తీసుకుని స్కాండల్ కాళిదాసు మరదలికి

పోతాను యిక్కడ.'

మార్గరేట్ నిలువెల్లా వణికి పోయింది. కంపిత స్వరంతో అతన్ని నిలదీసి అడిగింది: 'నువ్వేనా ... నువ్వా ఈ మాట అంటున్నది. నన్ను వల్లెత్తుమాట అననిచ్చేవాడివి కావు. యింత దారుణంగా నువ్వు మనస్ఫూర్తిగా కోరుకున్న జయమీద నింద యెలా వేయగలుగుతున్నావు.'

సాంబశివం పగలబడి నవ్వేడు: 'ఒకప్పుడు అదంతా. ఇప్పుడు నేను నమ్మను. నమ్మాల్సిన అవసరం నాకులేదు. అందరూ అందరే'

'నువ్వేదో అపోహలో వున్నావు సాంబశివం. మీ యిండియన్స్‌మీద నాకెంతో గౌరవం వుంది. మంచి అభిమానం వుంది. నువ్వు నమ్మిన మాటల్ని నేనుమాత్రం... యిదేదో గిట్టనివాళ్లు పుట్టించిన పుకార్లు కావచ్చును. నువ్వూ, ఆవిడా కలిసి తిరగడం కలిసి బ్రతకడం వాళ్లెవరికీ యిష్టంలేదేమో.'

'హుఁ', అతను వ్యంగంగా అన్నాడు: 'ఒకడైతే అబద్ధం చెబుతాడు. ఒకడికి గిట్టక పోవచ్చును. పూర్తి ప్రపంచానికే జమీన్ మెద్రాసు పురవాసు లందరికీ అసూయే అంటావా'

మార్గరేట్ సానుభూతిగా అన్నది: 'ఎందుకు కాకూడదూ. ఒకమాట ఆనోటా ఆనోటా అందరిద్వారా వ్యాపించవచ్చును. అందులో ఆశ్చర్యం యేముంది? దూది వాములో వేసిన నిప్పురవ్వలా అంతా వ్యాపించి అందులో జయని ముంచేసి, నిన్ను ముంచేయాలని ప్రయత్నం చేయవచ్చును.'

'నాన్సెన్స్. అంతామోసం. జయ నన్ను గుర్తుపట్టలేదన్నది. నా రూమ్‌కి రాత్రిళ్లు వచ్చేది. పెళ్లి చేసుకుందాం అంటే చదువు పూర్తికావాలనే మనిషి ... ఆ ఘడియలో యెందుకు లొంగిపోవాలి తనకన్నీ మంచి అవకాశాలున్నాయి. తండ్రికి గారాబుబిడ్డ. తనమాట కాదనే మనిషే లేడే యెందుకిలా చేసింది?'

మార్గరేట్ చెక్కిట చెయిజేర్చి ఆలోచిస్తుండి పోయింది. సాంబశివం ఆడపిల్లలా యేడుస్తుంటే యెటూ తోచక నిర్విణ్ణురాలై పోయి చూస్తుండి పోయింది. చివరకి నెమ్మదిగా భయం భయంగానే అన్నది: 'నువ్వు గాఢంగా ప్రేమించేనని నేను పసిదానిగా మునుపటి నుంచి అంటూనే వున్నావు. నువ్వు నీ జయని నమ్మలేక పోతున్నావు. యిన్నేళ్లు నీ కోసమే నిరీక్షిస్తూ వచ్చేను. పైగా మేము అమెరికన్లం...మాకుమాత్రం నీతి నియమాలున్నాయని యేమిటి సాక్ష్యం?'

'మార్గరేట్!' ఆవేశంగా అన్నాడు.

'ఒద్దు సాంబశివం. జయ యే కారణం వల్లనో అలా అయిపోయింది. నువ్వు న్యాయం ఆలోచించు. నీధర్మం నీకేమని బోధిస్తుందో, కర్తవ్యం యేం మారిపోస్తుందో నీ అంతరాత్మని ప్రశ్నవేసుకో. నీగుండెల్లో మంటని ఆర్పగలిగే శక్తి లేదు నాకు. కానీ...ఒక ఆడపిల్లమీద...అందులో ఆపిల్లని అన్యాయం చేశారని బాహాటంగానే అంటున్నావు. ఇది జీవితం. నీ వల్లనే అలా జరిగితే—?'

సాంబశివం కళ్లు అగ్ని గోళాల్ని ధిక్కరిస్తున్నాయి. అతను నిషావదిలిన వాడిలా బలవంతగా కళ్లు పైకెత్తి మార్గరేట్ మొహంలోకిచూస్తూ 'అదెలా సాధ్యం. ఆ తరువాత...' అని మాటల్ని దిగమింగేడు.

'ఆ తరువాతే'

'నేను...నేను నమ్మను'

మార్గరేట్ కళ్లు చెమ్మగిల్లాయి 'పాపం అభంశుభం యెరగనిదే అయితే నువ్విలా చేసినందుకు యెంత తల్లడిల్లి పోతుందో? నీ వునికి తెలియకా, నీ వల్ల భంగపడి పాపం ఆ పిల్ల బ్రతుకు నీవల్ల భగ్నం అయిపోయి వుంటుంది. నాకెందుకో యిందుకు కారణం నువ్వే అని తోస్తోంది.'

సాంబశివం లేచి నిలుచున్నాడు. మార్గరేట్ వైపు క్షణంచూసి అడుగు ముందుకు వేసి ఆగి అన్నాడు: 'బ్రతిబుద్ధి పోనిచ్చుకున్నావు కావు, జయకీ నాకూ వున్న సంబంధం నా నోటితో నేనే బయట పెట్టాక నువ్వు భరించలేక పోతున్నావు. నిన్ను పెళ్లాడాలనీ, నీతో గడిపి గతం మరిచిపోవాలనే పేరాశతో యిన్నిమైళ్లు ప్రయాణంచేసి మరీ వచ్చేను. అందుకు తగిన సత్కారం చేశావు'

మార్గరేట్ లేచి నిలుచుని అతని భుజంమీద లాలనగా చేయివేసింది: 'నేనంత మతిలేనిదాన్నికాను. ప్రపంచం నాస్వార్థంతో నిన్ను కొంగున ముడివేసుకున్నానంటుంది. అందరూ నన్నాడి పోసుకుంటారు. నువ్వు రానంతసేపూ నాలో యేదో నిశ్చింత, యెంతో గర్వం వుండేవి. నీ కోసం నిరీక్షించడంలో తెలియని ఆనందం కలిగేది. కానీ యిలా...యింత జరిగాక నీ అంతట నువ్వే రావడం నామనసు అంగీకరించలేక పోతోంది. జయ బ్రతికే వుంది. నీ కోసం పడిగాపులు కాస్తూ నిర్జీవంగా బ్రతుకుతున్నదో యేమో. ఆవిడ స్థానాన్ని అక్రమంగా లాక్కోవడం న్యాయంకాదు సాంబశివం.'

'నేనేం పెళ్లి చేసుకోలేదు'

'హుఁ!' వెర్రిగా నవ్వింది మార్గరేట్: 'అదే జరుగుతే యిలా రావలసిన అవసరం లేదు నీకు. నీ వ్యక్తిత్వం యెంత అసహ్యంగా చిత్రించుకునేట్లు చేస్తున్నావో ఆలోచించేవా'

సాంబశివం కదిలి వెళ్లిపోయేడు. అప్పటికే అతని కళ్లు నీళ్లు కమ్ము



కున్నాయి. మా ర   ్ నిలబడిపోయి చూస్తూంది. నా   కాశరామన్న ఉత్త కాతే ఒక్ ప్రాణి యెంతవరకూ బ్రతుకుల్ని కడు చేయగలవో ఆలోచిస్తోంది.

గడిచిపోతున్నాయి. సాంబశివం   కి వెళ్ళే ప్రయత్నం యేమీ చేయ   . మార్గరెట్ ని కలునుకునేందుకు   ఆసక్తి చూపలేదు. మార్గరెట్ వుండే ప్రాంతానికి చాలా దూరంగా ఇల్లు   ని తండ్రికి పరిచయం వున్న ఫెర్నాండ్ సహాయంతో గవర్నమెంటు హాస్పిటల్లో వుద్యోగం సంపాదించుకున్నాడు. రెండు చేతులా సంపాదిస్తూ కావలసినన్ని చేతులతో వూపిరాడకుండా త్రాగుతూనే వున్నాడు. అతనికి తెలిసినవి రెండే రెండు. త్రాగడం — అందుకు సంపాదించడం. పెంవు రోజు వచ్చిందంటే అతను పిధి మొహాన్నే మరచిపోతాడు. ఫెర్నాండ్ మార్గరేట్ తండ్రికి ఆప్తమిత్రుడు. ఆ విషయం ఒకానొక సాయంత్రం విని హతాశురాలై పోయింది. పని పెట్టుకుని అతని గదిలోకి వెళ్ళి విశ్రేష్మురాలై పోయింది. అతను బుద్దిమీద బుద్ధి విధీ విరామం లేకుండా గొంతులో కుమ్మరించుకుంటు న్నాడు. మార్గరేట్ రావడం అతను   ంచే స్థితిలో లేదు. టేబిల్ కి దగ్గ   వున్న కుర్చీలో కూర్చుని ఆ టేబిల్ మీదే చేతిని ఆన్చుకుని నిర్వీరాముంగా లోపున్న్న చారికలు స్పష్టం చేస్తు న్నాయి. మార్గరేట్ అతని భుజం మీద చేయి వేసి అతని మొహంలోకి జాలిగా

పరిలిప్తం

చూసింది: 'మనం పెళ్ళి చేసుకుందాం. నువ్వీ త్రాగుడు మానేయ్ సాంబశివం. ఒక ఆడదానికోసం యిలా బేజారయిపోవడం, ఛ! మగవాడి లక్షణం కాదది!

సాంబశివం వినే స్థితిలో లేడు. ఆ స్థితికి వచ్చేక సిగ్గుపడలేదు. ధైర్యంగా సూటిగా అన్నాడు: 'నీకోసం వచ్చేను — వోడిపోయేను — నువ్వే వచ్చి మరోసారి ఓడించావు. అయినా గెలుపు నాకెప్పుడు లభించింది కనుక. అది అలా చేసిందని తెలిసిన రోజునే నా నమ్మకాన్ని నమ్మి చేసుకున్నందుకు వోడిపోయేను. చూశావా, మార్గరేట్ ... అందరూ నన్ను నీతి లేని వాడిగా జమ కడుతున్నారు.'

మార్గరేట్ నిలబడే వున్నది.

'అరె! నువ్వు నిలుచునే వున్నావు. కూర్చోవోయ్...నువ్వు ఈ సారైనా నమ్ముతావా?'

మార్గరేట్ మాట్లాడలేదు.

'నువ్వు మాట్లాడినా మాట్లాడకపోయినా యిబ్బంది లేదు. చూడు మార్గరేట్! ఈ విషయంలో నువ్వు జయకి సపోర్టు చేయకపోతే అంతే చాలు. నా పట్ల నీకున్న ప్రేమాభిమానాలు యిప్పటికైనా అర్థం చేసుకోలే నమకుంటున్నావా. శ్రమపడి యింతదూరం వచ్చేవు నా కోసం కాకపోతే మరెవరికోసం, అనుకోగలను. నాన్నగారికి కాన్సర్ అని, కొంచెం నలతగా వున్నదని టెలిగ్రాం రాగానే వెళ్ళాను. అప్ప

టికే ఆయన స్వాస్థ్యం కోల్పోయేరు ఆయన పోయేక అమ్మని మానయ్యలు తీసుకువెళ్ళేరు. జయకోసం యెరిగిన ఫ్రెండ్ కి వుత్తరం రాశాను. కాకినాడలో కొన్నాళ్ళు, విశాఖపట్నంలో మరికొంత కాలం, ఆఖరికి రాఘవరావుగారి దగ్గరకి రావడం అన్నీ అందులో తెలుపుతూ వుత్తరం రాశాడు. నా ఆశ కాలిపోయింది. జయ నా దగ్గరకి వచ్చేక అర్ధరాత్రి బీచ్ వైపు వెడుతూండడం చూసిన వాళ్ళే న్యయంగా రాశారు...

మార్గరేట్ యేమీ మాట్లాడలేదు అతను చెప్పి చెప్పి ఆగిపోయేడు.

'నన్ను పెళ్ళి చేసుకుంటావా సాంబశివం', మార్గరెట్ అడిగింది.

'ఆఁ'

'యెక్కడ'

'యెక్కడైనా సరే'

'అంటే చర్చిలో అయినా ఫరవాలేదనా'

'ఆఁ'

'హుఁ,' మార్గరేట్ నవ్వింది: 'ఒక విషయం గరళంలా మింగుతూ మరో యిష్టంలేని పనిచేయడం అదంతమంచిది కాదు. నాన్నగారితో 'యెక్స్యూజ్ మి సర్' అనడం నాకు గుర్తుంది.'

'అంటే'

'చర్చిలో నిన్ను మామతంలోకి చేర్చడం నాకు యిష్టంలేదు. నీ యిష్టప్రకారమే మీ దేవుడిముందు ఫ్రెండ్స్ సమక్షంలో చేసుకుందాం వింటున్నావా'


'నేను మీ మతంలోకి చేరడం అంత ముఖ్యం అనుకుంటే కాదనను. మీ ఆచార వ్యవహారాలు నాకు తెలియవు. కొట్టూ కట్టూ యివేవీ. నాకు చేతకావు. నీ యిష్టాన్ని యెన్నడూ కాదనను'

'మీ వాళ్ళు వూరుకుంటారా'

'వాళ్ళతో నాకేమీ సంబంధంలేదు. నీ ఆచారాల్ని నాపైరుద్ది నన్ను బాధించకపోతే అంతేచాలు'

నెల తిరగకుండానే సాంబశివం మార్గరేట్ల వివాహం జరిగిపోయింది. సాంబశివం యిష్టప్రకారం తన యిష్టాన్ని జోడించి అతనితో కాపురంచేసింది మార్గరేట్. తమమతంలో కలవలేదన్న కోపంతో తనయింటి ద్వారాల్ని శాశ్వతంగా మూసేసుకున్నాడు మార్గరేట్ తండ్రి.

(ఇంకా వుంది)



ఉన్నత విద్యావసతులు కొరవడిన ఆంధ్రప్రదేశ్

భారత చరిత్రలో ప్రత్యేక రాష్ట్రము కొరకు ఐక్యతతో పోరాడి ఆంధ్ర రాష్ట్ర మేర్పరచుకొని అందరికీ ఆదర్శప్రాయులైనవారు ఆంధ్రులు. కాని రాష్ట్ర మేర్పడిన తరువాత సాధించిన పురోభివృద్ధి, ఇతర రాష్ట్రములలో జరిగిన అభివృద్ధి కార్యక్రమములతో పోల్చుకుంటే మానలను మనము గర్హించుకొనవలసి వస్తున్నది. దీనికి రాష్ట్ర ప్రభుత్వము కారణమైనప్పటికి, ప్రజలలో చైతన్యము పతనము చెంది నిర్లక్ష్య భావముతో ఉన్నందుకు చాల బాధపడవలసి వస్తుంది. పారిశ్రామికాభివృద్ధి ప్రాముఖ్యతను గురించి చాలా మంది రాజకీయ వేత్తలు, శ్రేయోభిలాషులు చెప్పియున్నారు గాన, దాని విషయములు యిక్కడ వివరించ దలచ లేదు. విద్యా రంగములోను, అందులో ఉన్నత విద్య కోసము మన రాష్ట్రప్రభుత్వము, విశ్వవిద్యాలయాధికారులు తీసుకొనే చర్యలు చూస్తే నిరుత్సాహము కలుగుతుంది.

ఉత్తర హిందూస్థానములో ఉన్నత విద్య, విశ్వవిద్యాలయములు, పరిశోధనా కేంద్రములు ఎలా అభివృద్ధి చెందినవో ఒక్కసారి పర్యావలోకనం చేస్తే మన రాష్ట్రము ఎంత వెనుకబడియున్నదో అవగాహన అవుతుంది. ఉదాహరణకు మనకు దగ్గరలో నున్న మధ్య ప్రదేశ్ రాష్ట్రమును తీసుకుందాము. 1956 వ సంవత్సరములో ఒక సాగరు విశ్వ విద్యాలయము మాత్రమే ఉంటే, యిప్పుడు 9 విశ్వవిద్యాలయములు ఉన్నవి. రాష్ట్ర రాజధాని భోపాలు నగరములో పది యవ విశ్వ విద్యాలయము నెలకొల్పుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. 1956 తరువాత ఆంధ్ర రాష్ట్రములో ఒక వ్యవసాయ విశ్వవిద్యాలయము తప్పితే క్రొత్తగా స్థాపించినవి మరి ఏమి లేవు. మరి ఉన్నత విద్యాభ్యాస కేంద్రములు తీసుకుంటే మధ్యప్రదేశ్‌లో 30 కు పైగా యం. యస్. సి. బోధించే కళాశాలలున్నవి. మనకున్నవి ఆరు మాత్రమే కాక, అందులో కూడ సీట్ల సంఖ్య చాల తక్కువ. ఇక యం. ఏ. బోధించే సంస్థలు షుమారు 50 మధ్యప్రదేశ్‌లో ఉంటే అవి కూడ మన రాష్ట్రములో ఆరు మాత్రమే.


పైనుదహరించిన పరిస్థితులకు కారణమేమిటని ఆలోచించితే మన విశ్వవిద్యాలయాధికారుల, ప్రభుత్వము వారి నిర్లక్ష్యమని అర్థమవుతుంది. అంతే గాని పై చదువులు చదువుకునేవారు లేక, కళాశాలలో వసతులు లేక మాత్రము గాదు. అలాంటప్పుడు ప్రజలేమి చేయుచున్నారు? ఒక డిగ్రీ సంపాదించుకొని, పై చదువు కోసము ఎక్కడ వీలు దొరుకుతుందా అని, అనేక వందల రూపాయలు ఖర్చు పెట్టి, గాలించు చున్నారు. బి. యస్. సి. ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయిన వారికి కూడ యం. యస్. సి. సొంత రాష్ట్రములో దొరకక ఇతరచోటికు వెళ్లవలసి వస్తున్నది. దీనివలన మన రాష్ట్రమునకు అన్ని విధముల నష్టమే కాని, ప్రయోజన మేమిటో అర్థము కావటము లేదు. కొన్నివేల మంది పై చదువులకు యితర రాష్ట్రములకు వెళ్ళి, చదువు పూర్తి అయిన తరువాత ఉద్యోగాన్వేషణకై స్వరాష్ట్రమునకు తిరిగి వస్తున్నారు.

ఆంధ్ర విద్యార్థులు యితర రాష్ట్రములకెళ్ళి సీట్లు సంపాదించుకొని, చదువుకొనుట కోసము కొన్ని లక్షల రూపాయలు వ్యయము చేయుచున్నారు. మన వాళ్లు మైసూరులో ఇంజనీరింగు, మెడికల్ కోర్సుల కోసము విరాళాలు యిచ్చి చేరినారు. ఇప్పుడా విద్యా సంస్థలన్ని అభివృద్ధి గాంచినవి. క్రొత్తగా యం. యస్. సి. పెట్టిన చోట్ల కూడ విరాళాలు యిచ్చి చదువు చున్నారు. ఏదెలా ఉన్నప్పటికి మధ్యప్రదేశ్, మైసూరు విద్యాధికారులు మన తెలుగువారికి నిష్పక్షపాతముగా ఉన్నత విద్యావసతులు కల్పించు తున్నందుకు అభినందించవలెను. ఈ విధముగా మిగతా రాష్ట్రములు విద్యావసతులలో దినదినాభివృద్ధి గాంచుతుంటే ఆంధ్ర రాష్ట్ర విద్యా విధానములో మార్పు రానందుకు ఆశ్చర్యముగా నున్నది.

ప్రతి విద్యార్థికి ఉన్నత విద్య నభ్యసించవలెనని, పరిశోధనలు జరపవలెనని, మంచి పదవుల నొందవలెనని అభిలాష ఉండుట సహజము. కనీసము అందులో యోగ్యత కలవారి కయినను వసతులు కల్పించుట మన ప్రభుత్వ కర్తవ్యము. ఉన్నత విద్య నభ్యసించవలసినంత మాత్రాన ఉద్యోగములు కల్పించమని ఎవరూ కోరటము లేదు. విజ్ఞానము కోసము చదువుకునేవారు ఎంతో మంది యున్నారు. వారి ఆశలను అడియాశలు చేయుట అన్యాయము గానున్నది. యోగ్యత ఉండి కూడ, దూరము వెళ్ళి చదువుకొనుటకు ఆర్థిక పరిస్థితి అనుకూలించని వారు ఎంతో మంది యున్నారు. అలాంటప్పుడు వసతులున్న, మన పురాతన కళాశాలన్నిటిలో యం. యస్. సి., యం. ఏ. తదితర కోర్సులు ప్రవేశ పెట్టిన మన రాష్ట్రము కూడ ఉన్నత విద్యాభ్యాసములో అభివృద్ధి చెందుతుంది గదా!

ఆంధ్ర రాష్ట్రములో విద్యా సంస్థల కొరకు దానము చేసే దాతలకు కొదవ లేదు. సహృదయులు వారి శ్రద్ధ కంటె, వారి దాతృత్వము వలనే ఎన్నో హైస్కూళ్లు, కళాశాలలు వెలసినవి. ప్రభుత్వము వారు, విశ్వవిద్యాలయాధికారులు అనుమతించితే, ఉన్నత విద్యాభ్యాసము, పరిశోధన వసతుల కొరకు ఎంతైనా దానము చేయగల మహానుభావు లున్నారు. కాబట్టి యీ విషయములో ప్రజలు, విశ్వవిద్యాధికారులు, ప్రభుత్వము తగు శ్రద్ధ తీసుకుంటే ఆంధ్రప్రదేశ్ విద్యా రంగములో సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. అవకాశము కల్పించితే, మరుగు పడి యున్న విజ్ఞానవంతు లెంతో మంది దేశమునకు కీర్తి సంపాదించ గలరు.

—ఎస్. సుబ్బారావు



అప్పుడే కాలేజీనుండి వచ్చిన మంజాలను 'అక్కా! అక్కా! ఆకలేస్తోంది' అంటూ చుట్టేశారు ఆమె తమ్ముళ్ళు, చెల్లెళ్ళు. 'సరే పదండర్రా! వస్తున్నాను. నేను మొహం కడుక్కొని వచ్చేసరికి మీరు కంచం, మంచినీళ్ళు పెట్టెయ్యండి. నేనొచ్చి మీకు కలిపిపెడ్తాను' అంటూ మంజాల తనగదిలోకి వెళ్ళి తన పుస్తకాలను బల్లమీద నీట్‌గా సర్దిపెట్టి బాత్‌రూంకేసి నడిచింది. బాత్‌రూంనుండి వచ్చి టవలు దండెంమీదవేసి వంటగదిలోనికివస్తూ తల్లి గదిలోకి తొంగిచూసి భారంగా నిట్టూర్చింది.

* * *

చిన్నపిల్లలకి అన్నాలుపెట్టి లేచేసరికి ఏడు గంటలు అయింది. పిల్లల్ని ఆడుకోమని పంపించి, వంటగది సర్దింది. అంతలో గట్టిగా మాటలు వినిపిస్తుంటే లేచి తల్లి గదివద్దకు వెళ్ళింది.

'ఏమే! ఎక్కడ వచ్చావే! ఇంతంత ఆలస్యం చేస్తుంటే ఇంక ఊరుకోవేవ్! నే నాకలితో యిక్కడ ఛస్తూవుంటే... ఎక్కడ తగలడ్డావే' తల్లి వదులుతున్న వాగ్బాణాలకు మంజాల నిశ్శబ్దంగా ఉండిపోయింది. 'అవును మరి. ఇంకా వంట చెయ్యాలికదా' అనుకుంటూ వంట చేస్తూ ఆలోచనలో పడింది, మంజాల.

'అన్నయ్య పెళ్ళిచేసుకుని, వదినతో కలిసి బొంబాయికి వెళ్ళిపోయాడు, మామగారితోకలిసి బిజినెస్ చేసేందుకు. అక్కయ్యలు అత్తారిళ్ళలో హాయిగా కాపురాలు చేసుకుంటున్నారు. తను? అమ్మకి పిచ్చెత్తినప్పటినుండి, ఇంటిపని, కాలేజీ చదువు, పిల్లల్ని అమ్మని జాగ్రత్తగా చూసుకోవటముతో సతమతమవుతోంది. చిన్నబాబు పుట్టినప్పుడే లేడీ డాక్టర్ చెప్పారు— 'మీరు కాని, ఆవిడగాని ఆపరేషన్ చేయించుకోనట్లయితే ఆవిడ ఆరోగ్యానికి ప్రమాదం' అని కాని. ఎవరికి పట్టింది? పిచ్చిది, అమ్మ! తనకి ఎటూ తెలియదు. కాని నాన్నగారు? డాక్టర్ హెచ్చరించాక, గీత, రమేష్, రాణి పుట్టారు. ప్చ్! ఏమిటో! ఈసారి మళ్ళీ ప్రెగ్నెంసీ వస్తే ప్రాణాపాయం అంటున్నారు డాక్టర్. అన్నయ్యకి విషయాలు వ్రాస్తే 'నాన్నకసలు బుద్ధిలేదు మంజా! అయినా నువ్వెందుకా జంజాటంతో ఇరుక్కొని నలిగి చావటం? హాయిగా బొంబాయికి వచ్చేయి' అని వ్రాశాడు. కానీ అదెలా సాధ్యం? పోనీ వంటమనిషిని పెట్టుకుందాం అని వంటమనిషిని పెడితే ఒకావిడ వంటసామానంతా మూటకట్టుకు పోయింది. మగవాళ్ళని పెట్టుకుంటే వాళ్ళు తనని, శ్యామలని, గీతని వెకిలిగా చూసేవాళ్ళు. అసభ్యంగా ఏమేమో కూసేవాళ్ళు. విసుగేసి వాళ్ళని నాన్నగారికి చెప్పి మాన్పించేసింది. నెల క్రితం వచ్చిన వంటామె, పదిరోజులు పనిచేసి వెళ్తూ చెప్పి, 'ఇంతమంది అనుకోలేదు. ఎంతమందికైనా వంటయితే చేసిపెట్టగలనుగాని, మాటలు మాత్రం పడలేనమ్మా. అయినా ఈ యింట్లో పిచ్చిది ఉన్నదని తెలిసి కూడా వంట కొప్పుకోవటం నాదే బుద్ధి తక్కువ' అని గంటన్నరసేపు గొణిగి మూడ్రోజుల జీతం తీసుకుని వెళ్ళిపోయింది. ఇంక వంట వాళ్ళు అవసరంలేదని తనే చేస్తోంది. అన్నీ తనే చూచుకుంటుంది.' ఆలోచనలతో బరువెక్కిన తలని ఒక్కసారి విదిల్చి, 'ఛ...ఛ... ఏమిటివాళ యిలా అయిపోయాను?' అనుకుంటూ వంట ముగించి, ఒక పళ్ళెంలో అన్నీ వడ్డించి, ఆ ప్లేటు, ఒక గ్లాసుతో మంచినీళ్ళు ఒక ట్రేలో పెట్టుకుని తల్లి గది తాళంతీసి లోపల పెట్టింది. అస్తవ్యస్తంగా ఉన్న తల్లి దుస్తులను సర్దింది. ఆమె భోజనం అయ్యాక అక్కడ శుభ్రంచేసి పళ్ళెంలు లోపలికి తీసుకువెళ్ళింది మంజాల.

* * *

కొన్నిరోజులు గడిచాయి. మంజాలకు పరీక్షలు దగ్గరికొస్తున్నాయి. కాలేజీలో ఉదయం స్పెషల్‌క్లాసులు పెడుతున్నారు కోర్సు పూర్తికాలేదని. ఒకరోజు...

'చిన్నబాబూ! నేనివ్వాళ కాలేజీకి త్వరగా వెళ్ళాలి. కూర, పప్పు చేశాను. శ్యామలక్కని అన్నంమాత్రం వండెయ్యమని చెప్తావుగా' అంది మంజాల పెద్దతమ్ముడు కృష్ణతో. అంతలో రాణి పరిగెత్తుకుంటూవచ్చి 'మంజాలక్కయ్యా! శ్యామక్క యింట్లో లేదు' అంది. మంజాల ఒక్కసారి ఉలిక్కిపడింది. 'ఇల్లంతా చూశావా?' అంటూ తొడుక్కున్న జోళ్ళు విడిచేసి లోపలికి వచ్చి పుస్తకాలను తనగదిలో పెట్టమని తమ్ముడి చేతికిచ్చి, శ్యామల గదిలోకి వెళ్ళింది మంజాల. గదితలుపు దగ్గరగా వేసి ఉన్నది. మంచంమీది పరుపు, దుప్పటి అయినా నలగకుండా వేసిన మడత, మడతగానే ఉంది. మంచం ప్రక్కనే ఉండే పెద్ద బ్లూ సూట్‌కేస్ లేదు. బట్టల స్టాండ్‌మీద వేసిన బట్టలు లేవు. గోడ అలమారలో ఉండే టాయిలెట్ బాక్స్ లేదు. మంజాల గుండెలు దడదడ లాడాయి. నిండా పదిహేడేళ్ళు లేవు... ఎక్కడికి వెళ్ళింది? ఎప్పుడు వెళ్ళింది? ఎలా వెళ్ళింది? ఎవరితో...? ఎందుకు?

తెల్లటి టేబుల్‌మీద తెల్ల పేపరు కవరు చూసి ఆత్రుతపోయి తీసి విప్పింది. అందులో ఒకే ఒక కాగితం! ఆత్రంగా ఆ కాగితం తెరిచింది.

'అక్కా!

నేను చెప్పకుండా వెళ్ళిపోయానని బాధపడుతున్నావ్ కదూ? భయపడకు. అక్కా! నేను పదిరోజుల క్రితం అన్నయ్యకు ఉత్తరం రాశాను—హయ్యర్ సెకండరీ పరీక్షలు వ్రాశాను—ఇక్కడ మనింటి వాతావరణంలో నేనుండలేకుండా ఉన్నాను' అని. అన్నయ్య వెంటనే జవాబు వ్రాశాడు అక్కడికి వచ్చెయ్యమని. నాన్నగారు టూర్‌లో ఉన్నారు చెప్తామంటే. ముందుగా చెప్తే నువ్వు వద్దంటావని తెలుసు. అందుకే అన్నయ్య దగ్గరికి నీకు చెప్పకుండానే వెళ్ళిపోతున్నాను. నాన్నగారికి నువ్వే చెప్పెయ్యి ఎలాగో. మళ్ళీ బొంబాయి వెళ్ళాక ఉత్తరం వ్రాస్తాను.

సెలవ్,

నీచెల్లి శ్యామల'

ఉత్తరం చదివి బరువుగా నిట్టూర్చింది మంజాల. 'ఏమిటక్కా?' అంటున్న తమ్ముడిచేతిలో ఉత్తరాన్ని పెట్టి తనను తను సంబాళించుకుంటూ పుస్తకాలు తీసుకుని జోళ్ళు తొడుక్కుని కాలేజీకి బయల్దేరింది.

* * *

బి. ఏ. ఫైనలియర్ పరీక్షలు జరుగుతున్నాయి. మంజాల చదువుకుంటూ, ఇంట్లో పనిచూసుకుంటూ, తల్లిని మధ్య మధ్య కనిపెట్టిచూస్తూ ...

శాశ్వతం



అరుణాదేవి

పరిష్కారం

చీటితో పరిమిత మవుతోంది. తను కాలే జికి వెళ్తూ తల్లిగది తాళంవేస్తుంది. చిన్నబాబు, అక్కయింట్లో లేనప్పుడు తల్లిని, చిన్న పిల్లల్ని జాగ్రత్తగా చూస్తుంటాడు.

ఆరోజు మంజుల చివరిపరీక్ష వ్రాసి ఇంటికి వచ్చింది. ఏదో పెద్దబరువు తలమీదనుండి దింపినట్లుగా 'ఫీ'లయింది. "ఇంక రిజల్ట్సు ఎలా వచ్చినా ఫర్వాలేదు. నా పని నేను పూర్తిచేసుకుంటాను.' అను కుంటూ లోపలికివచ్చిన మంజులకి చిట్టి చెల్లాయి రాణి ఒకకవరు అందించి తోట లోనికి పరుగు దీసింది, ఆడుకునేందుకు. ఒక్క క్షణం రాణికేసి చూసింది ... 'నేనూ అంత చిన్నపిల్లగా మారగలిగితే ఎంత హాయి' అనుకుంటూ మరుక్షణంలో తన ఊహలకు నవ్వుకుంటూ ఉత్తరం విప్పింది.

'అక్కా !

ఇవాళతో నీ పరీక్షలు అయిపోయా యనుకుంటాను. నీకు నా మీద చాలా కోపం వచ్చిందా, అక్కా? నువ్వొక్క దానివీ అంత కష్టపడుతుంటే ఎంతబాధగా ఉండేదో తెలుసా ? మరెందుకు నాకు సాయం చేయకుండా పారిపోయావు అంటావు కదూ ? అక్కా ! నేను చెప్పేది ఏమి టంటే నీవుమాత్రం ఎందుకు అంత కష్టపడాలి, అని. అన్నయ్యకూడా చాలా బాధపడ్డాడు. ఆరోగ్యం పాడుచేసు కుంటోంది అని. ఆ! అక్కా! వదిన పేరు జయలక్ష్మి కదా. అలా ఆపేరు మోటుగా ఉందని జయశ్రీ అని మార్చు కుంది. వదినదగ్గర ఎన్ని నైలెక్స్ జరీ పూల చీరెలున్నాయో తెలుసా ? తాను చాలా 'నీట్'గా డ్రెస్ అవుతుంది. నాకూ నేర్పించిందిలే. రోజూ లిప్‌స్టిక్ వేస్తుంది అక్కా ! నీ వేమొ, నేనొకసారి నెయిల్ పాలిష్ కొంటేనే ఎన్నో చివాట్లేశావు. నీకు గుర్తుందా ?

వదినా మరో 30 మంది ఆడవాళ్లు కలిపి క్లబ్ ఏర్పాటు చేసుకున్నారు. అందరూ ధనవంతులే. ఆ క్లబ్‌లో నేను కూడా 'మెంబర్'ని అయ్యాను. సాయం త్రము 6—8½ దాకా క్లబ్బులో ఉంటాం. ఇంటికి వచ్చేసరికి 9—15 అవుతుంది.

వదినకి నేనంటే చాలా ఇష్టం అక్కా ! 'పదిహేడేళ్లకే 5'3' ఉన్నా వంటే ఇంకా ముందుముందు ఎంత పొడుగు అవుతావో. పొడుక్కితగ్గ 'ఫిగర్' ఉంది కాబట్టి ఏ 'డ్రెస్' అయినా 'మాచ్' అవుతుంది.' అని వదిన నాకు పంజాబీడ్రెస్‌లు, స్కర్ట్—బ్లౌస్, జీన్స్ కుట్టించింది. వోణీలు భాగాలేవని బొంబాయి వెళ్ళిన మర్నాడే మానేశాను. నేను వెళ్లి నెల అయిందికదూ ! చాలా హాయిగా ఉందక్కా ! అక్కా ! నువ్వుకూడా అక్కడ ఉండొద్దు. నువ్వూ బొంబేకి వచ్చెయ్యి. ఏం అక్కా ! సరేనా ! 'లైఫ్‌ని ఎంజాయ్' చెయ్యాలంటే అక్కడ ఏం లేదెంతుందక్కా! పదుగురమ్మాయిలు కలిపి కారులో పిక్చర్‌కి వెళ్లితే అందరూ విరగబడి చూస్తారు. డర్టీ పూరు! అక్కా ! అన్నయ్యకూడా నిన్ను రమ్మని వ్రాయమన్నాడు. అన్నయ్య బాబుపేరు 'రాజ్‌కుమార్' అచ్చు రాజకుమారుడు లాగే ఉంటాడు—తెల్లగా, లావుగా...అబ్బ! తెగముద్దొస్తాడు. వాడికి 6 నెలలు కాని చూసేందుకు సం॥ పిల్లాడిలా ఉంటాడు. వాడిపేరు తమాషా అక్కా! వదినకి రాజేంద్రకుమార్ యిష్టంట. అన్నయ్యకి రాజశ్రీ అంటే యిష్టంకదా. అంచేత యిద్దరి పేర్లూ కలిపి పెట్టారు. వదిన 'కుమార్' అంటే అన్నయ్య 'రాజ్' అంటాడు. నవ్వొస్తుందికదూ ! వాడిని చూసేందుకు ఒక 'ఎడ్యుకేటెడ్ ఆయా' ఉంది. ఆమెని చూస్తే ఎవరూ 'ఆయా' అనుకోలేరు. అక్కా ! వాడు అంత ముద్దొచ్చినా వదిన ఎప్పుడూ ఎత్తుకోదు. నన్నూ ఎత్తుకోవద్దు అంటుంది. వాడిని ఆయాయే చూసుకుంటుంది.


అక్కా ; నువ్వూ పిల్లల్ని చూసేం దుకు ఒక ఆయాని, అమ్మకి ఒక ఆయాని, వంటకి వంటమనిషిని, ఇల్లు చూసేందుకు ఒక 'హౌస్ కీపర్'ను పెట్టేసి హాయిగా ఉండరాదూ. ఇన్ని పనులు, చదువు అన్నీ సాగాలంటే ఒక్క దానివి నీకుమాత్రం వీలవుతుందా ?

వదిన ఎంత చక్కగా కబుర్లు చెబు తుందో తెలుసా ! ఎంత మొహమాటస్తులు కూడా తన దగ్గర కొత్తగా 'ఫీల'వరు. అంత చక్కగా కబుర్లు చెప్పటం, రియల్లీ ఇటీసెగిఫ్ట్ కదక్కా !

అక్కా! చాలా రాశానుకదూ? మన వి. వాడ లైఫ్‌ని దీంతో 'కంపేర్' చేసి చూడు. డబ్బున్నా అనుభవించటం చేత కావాలక్కా. నీ 'హెల్త్'ని, నీ 'ఛార్మ్'ని ఎందుకు 'వేస్ట్' చేసుకుంటావు. ఇలా రాస్తే నీకు కోపంకదూ.

అమ్మ అలాగే ఉందా ? తనని నా మదర్' అనాలంటే సిగ్గుగా ఉంది. హాస్పిటల్‌లో 'జాయన్' చెయ్యకూడదా అక్కా.

ఓ. కే. బస్సుడే 4½ అయింది, ఇంక






షారా పుట్టినప్పుడు చాలా
తక్కువ బరువు ఉండేది.
ఆమెను ఒక బేబీ ఫుడ్‌నుండి
అమూల్ స్ప్రేకి మార్చేరు.

ఇప్పుడు చూడండి ఆమెను!

"అమూల్ స్ప్రే మొదలు పెట్టిన తరువాత ఆమె బరువెక్కడమే, కాకుండ, ఆమె అద్భుతంగ పెరుగుతుంది."
అంటున్నారు శ్రీ సైరస్ గజ్దర్, 15-నెలల షారా తండ్రి.



మీ బిడ్డ మొదటి సంవత్సరంలో త్వరత్వరగా పెరుగుతాడు. ఈ సమయంలో తన పుట్టినప్పటి బరువు మూడురెట్లు కావాలి. అమూల్ స్ప్రేలో మీ బిడ్డయొక్క శరీరము పెరుగుటకు ఎక్కువ ప్రోటీను ఉంది. అది అమెరికాలో పిల్లల ఆహారాలు తయారుచేయుటకు ఉపయోగించు ఉత్తమ స్ప్రే-డ్రైయింగ్ పద్ధతిద్వారా తయారవుతుంది. స్ప్రే-డ్రైయింగ్ పద్ధతిలో పాలు మామూలుకన్న తక్కువ ఉష్ణోగ్రతలో చికిత్స చేయబడుతుంది. ఇందువల్ల, దానిలోని ప్రోటీను ఎక్కువగా విలువయుంటుంది. అమూల్ స్ప్రే సంతులిత ఆహారము. అందులో విటమిన్‌లు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజాలు—మీ బిడ్డ త్వరగా, ఆరోగ్యంగ పెరుగుటకు కావలసినవన్నీ ఉన్నాయి.

వేలాది మంది తల్లులు అమూల్ స్ప్రేను చనుబాలకు బదులుగాగాని, అనుబంధ ఆహారముగాగాని ఉపయోగిస్తున్నారు—మొదటి వారం నుంచే. అందుచేతనే, పరిచయము చేసిన రెండేళ్ళ లోపుగానే అమూల్ స్ప్రే భారతదేశంలో ఎక్కువగా అమ్ముడుపోయే బేబీ ఫుడ్ అయింది.

అమూల్ స్ప్రే

తల్లిపాలకు అద్భుతమైన మారుపేరు!

పరిష్కారం

'[illegible]' [illegible] [illegible] [illegible] అవలేదు.

తిప్పె_మాస్,

యువర్స్ లవింగ్ సిస్టర్

శ్యామా''

ఉత్తరం చదివి భారంగా నిట్టూర్చింది మంజుల. 'దీనికప్పుడే యీ 'సిటీ లైఫ్' పిచ్చలన్నీ తలకెక్కాయి. ఆవిడ వొక్కసారైనా కొడుకు నెత్తుకోదట. అదొక గొప్పకాబోలు. లేదా చీరె సొగసు చెడుతుందని భయం కాబోలు. శ్యామల! వింత మారిపోయింది? పిచ్చిదైనంత మాత్రాన అమ్మ అమ్మ కాకపోతుందా.' బాధగా ఉత్తరాన్ని బల్లమీద పడేసి లేచి లోపలికి వెళ్ళింది.

*   *   *

స్నానంచేసి బట్టలు మార్చుకుని, బొట్టుపెట్టుకుని జడ అల్లుకుంటూ వంటగదిలో ప్రవేశించి మంజుల. వంటగది ఎదురుగా ఉండేగదిలోనే సువర్చలమ్మ... మంజుల తల్లి...ఉంటుంది. వంటచేస్తున్న మంజుల, 'ధన్' అన్న చప్పుడు విని గభుక్కున స్టౌ ఆర్పేసి, లేచి తల్లి గదిలోకి వెళ్ళింది. ఆమె వాంతి చేసుకుని, నిస్త్రాణగా పడుంది.

పడిపోయిన తల్లిని లేవదీసి, మొహం కడిగి బట్టలుమార్చి, మంచంమీది పక్క పర్చి దానిపైన పడుకోబెట్టి, గది శుభ్రం చేసి డాక్టరుకు ఫోన్‌చేసి నీరసంగా వంటగదిలోకి నడిచింది మంజుల—' 'అమ్మకి మళ్ళీ...' అనుకుంటూ.

*   *   *

'డాక్టర్! మా అమ్మకు ఏమీ ప్రమాదం లేదుకదా?' అదుర్దాగా అడిగింది మంజుల, తల్లిని పరీక్షిస్తున్న లేడీడాక్టర్ లలితాదేవిని 'ఇలారా! మంజులా! నీతో మాట్లాడాలి.' గంభీరంగా, అన్న డాక్టర్ కేసి అయోమయంగా చూస్తూ తన గదిలోనికి తీసికెళ్ళింది. సోఫాలో కూర్చున్నాక—

'నీ వయస్సెంత?' అనడిగింది లలితా [illegible]. మంజుల తెల్లబోయింది. మాట్లాడా [illegible] ప్రత్యేకంగా పిలిచి యిదేం ప్రశ్న?

'ఇరవై రెండు'

'మీ మదర్‌కూ యింతవరకూ మీరెంత మంది పిల్లలు?'

అంతవరకూ డాక్టర్ మొహంలోకే తదేకంగా చూస్తున్న మంజుల చటుక్కున తలదించుకుని. కళ్ళువాల్చుకుంది.

'.................'

'చెప్పమ్మా! నేను పొస్యానికి అడగటం లేదు.'

'మొత్తం పదిహేడుమంది. అందులో ముగ్గురు డెలివరీ టైంలోను, ఏడాది లోపుగాను పోయారు. మా అక్కయ్యలు నలుగురికి నేను పి. యు. సి.కి కూడా రాక ముందే వివాహాలు అయ్యాయి. మా పెద్దన్నయ్యకొడుకు మా పెద్ద తమ్ముడూ చిన్న బాబు వయస్సువాడు.' మంజుల కళ్ళలో అవమానం, సిగ్గు, ప్రతిఫలిస్తున్నాయి. డాక్టర్ సానునయంగా ఆమె భుజాన్ని తట్టింది.

'మా రెండో అన్నయ్యకి రెండేళ్ల క్రితం పెళ్ళయింది. బొంబాయిలో ఉంటున్నాడు. ఆ తర్వాత ఒకన్నయ్య పురిట్లోనే పోయాడు. ఆ తర్వాత నేను. నా తర్వాత యిద్దరు అమ్మాయిలు పుట్టి పోయాక శ్యామల. తర్వాత చిన్నబాబు అంటే కృష్ణ, తర్వాత గీత, నెక్స్టు రమేష్, ఆ తర్వాత ఒక అబార్షన్ అయింది. తరువాత రాణి, రాణి తర్వాత కూడా రెండు అబార్షన్ లయ్యాయి. ఇప్పుడు మళ్ళీ......' వాక్యం పూర్తిచెయ్యలేక ఒక్కక్షణం ఊరుకుంది' 'కృష్ణ పుట్టినప్పుడే అమ్మకి ఈ జబ్బు మొదలైంది. పిచ్చికాబట్టి ఆపరేషన్ చెయ్యాలి. లేకుంటే పుట్టబోయే పిల్లలకి కూడా పిచ్చి రావచ్చును అని స్పెషలిస్టు చెప్పారు డాక్టర్! మళ్ళీ......' తలదించుకుంది మంజుల. కొద్దిసేపు డాక్టర్ కూడా మౌనంగా ఉండిపోయింది. 'డాక్టర్' అని మంజుల పిలవటముతో తలెత్తిచూసింది డా. లలితాదేవి.

'చెప్పు మంజులా!'

మా నాన్నగారికి ప్లాన్డ్ ఫేమిలీమీద గానీ, యీ వేనక్టమీల మీదగాని నమ్మకం లేదు. ఇంత ఆస్తి ఉందికదా. నూరుమంది పిల్లలనైనా పోషించగలను, అంటుంటారు డాక్టర్! ఈ డెలివరిలో అమ్మకు మీరు ఆపరేషను చేసెయ్యకూడదా?'

తల్లికి బిడ్డలు పుట్టకుండా ఆపరేషను చెయ్యమని కూతురు అడుగుతోంది. లలితా [illegible] బాధగా చూసింది.

'లేదమ్మా! భార్యకి ఆపరేషను చెయ్యాలంటే భర్త డిక్లరేషన్ తప్పక తీసుకోవాలి'

మంజుల ఒక్కక్షణం ఆలోచించింది. 'డాక్టర్! ఇద్దరులేక ముగ్గురు పిల్లలు చాలు అని ప్రభుత్వ ప్రచారం తీవ్రంగా ఉందికదా. మరి మీరే స్వంతంగా, భార్యాభర్తల ఆలోచనలో ప్రమేయం లేకుండా, మూడో డెలివరీకి వచ్చిన స్త్రీలకి బిడ్డలు కలుగకుండా ఆపరేషన్ చేసెయ్యకూడదా?'

'లేదమ్మా! ప్రతివ్యక్తి తన మంచి చెడ్డలు తనే ఆలోచించుకుని నిర్ణయించుకోవాలి. బలవంతంగా ఏపనీ చెయ్యకూడదు.'

'డాక్టర్! ఇది స్పెషల్ కేస్‌గా మీరు ట్రీట్ చెయ్యకూడదా?'

'ప్రయత్నిస్తానమ్మా నువ్వేం దిగులు పడకు. మీ మదర్‌ని జాగ్రత్తగా చూస్తుండు వస్తా.'

అంటూ డాక్టరోచితమైన చిరునవ్వుతో మంజుల భుజం తట్టి వెళ్ళిపోయింది డాక్టర్ లలితాదేవి.

*   *   *

ఆరోజున ప్రకాష్ ఫోన్ చేశాడు, 'ఈ దాగుడుమూతలు యింక నేను భరించలేను మంజూ! నేనే వస్తున్నాను. అన్ని విషయాలూ మాట్లాడుకుందాము.' అని. అయినా ఒక నిశ్చయానికి వచ్చిన మంజులలో మార్పులేదు.

ప్రకాష్, మంజుల ప్రాణస్నేహితురాలు విమల అన్నయ్య. చాలా అందగాడు. రెండు కంపెనీలకి ఎడ్వయిజర్‌గా, మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉన్నాడు. నిజానికి ప్రకాష్ ప్రక్కన మంజులే తీసి కట్టుగా ఉంటుంది. నిరంతర పనిభారం, తల్లి జబ్బును గురించిన బెంగ ఆమె వయస్సుని పెంచి చూపుతాయి. ఇంటి పరిస్థితులు ఆమెకు అలంకరణమీద మోజు, ఆసక్తి లేకుండా చేశాయి. రోజూ రెండుపూటలా చెల్లెళ్ళకు, తమ్ముళ్ళకు, నూనెరాచి చక్కగా తలదువ్వే మంజుల, తనవంతు రాగానే, ఆ సమయంలో కూర తరుగుకోవచ్చునో, బియ్యం కడుక్కోవచ్చునో అనిపించి నూనెరాసి, రాయకా, రెండు నిముషాల్లో జడ బిగించి అల్లేసుకుంటూ వంటగదిలో ప్రవేసిస్తుంది. అశ్రద్ధ వహించటంతో ఆమె వెంట్రుకలు చాలా భాగం ఊడిపోయాయి. నడుం పైకి

వన్నగా తోకలా వేలాడుతుంటుంది, చిన్న జెడ. ఒకప్పుడు తనకు పెద్ద పొడుగాటి జడ ఉండేదని ఆమె అంటే ఎవరూ ఇప్పుడు నమ్మలేరు కదా హాస్యాస్పదం అవుతుంది కూడా! అసలే చామన చాయ మనిషికావటాన, యీ పని ఒత్తిడి వలన మరీ నల్లబడింది. 'చిన్నప్పుడు నేను లావుగా ఉండేదాన్ని' అని చెప్తే, ఇప్పుడు ఎవరూ నమ్మలేరు. మనిషి అంత పొడగరి కాకున్నా పొట్టి కాదు. సన్నగా ఉన్నందున చాలా పొడుగ్గా ఉన్నట్లుగా కనిపిస్తుంది. అందులో, పొడుక్కి తగ్గ వొళ్ళులేక, వొంగినట్లుగా కనిపిస్తుంది. ఆమె కళ్ళుమాత్రం చాలా కాంతివంతంగా ఉంటాయి. ఆమెలో ఆకర్షణ ఆ నేత్ర ద్వయం; సదా పెదాలపై మెరిసే సన్నని చిరునవ్వు. అంతేకాదు' ఆమె మృదు స్వభావం, మధుర, మితభాషణ అందరికీ ఆమెపట్ల గౌరవం కలిగేలా చేస్తాయి.

ఆమె స్వభావం, ఆ మెత్తని మనస్సు ప్రకాష్‌ని ఎంతగానో ఆకర్షించాయి. అతను మంజులను ప్రేమిస్తున్న విషయాన్ని ప్రకాష్ ఆమె కెన్నిసార్లో చెప్పాడు కూడా. విన్నప్పుడు మంజుల సమాధానంగా చిరునవ్వు నవ్వేది. అంతే. ఆ నవ్వునే అంగీకారంగా తీసుకుని ప్రకాష్ ఆమె కొరకు తరుచు వస్తుండేవాడు. అతని తియ్యని మాటలు, ఆరాధనాపూర్వకంగా వింటూండేది మంజుల. ఆకొద్దిసేపూ తన బాధల్ని మర్చిపోగలిగేది.

* * *

కాలింగ్‌బెల్ ట్ర్‌ర్‌మంటూ మోగుతుంటే, మంజుల లేచివెళ్ళి తలుపు తీసింది. ఎదురుగా విమల! 'రా విమలా! లోపలికిరా. చాలారోజులకి వచ్చావు' ఆనందంగా ఆమెని ఆహ్వానించింది, లోపలికి తీసుకు వెళ్ళింది.

'విమలా! ఏమిటలా ఉన్నావు? ఉండు కొంచెం కాఫీ తెస్తాను. చాలా అలసటగా కన్పిస్తున్నావు' అంటూ మంజుల, విమలను తన గదిలో కూర్చోబెట్టి వంట గదిలోకి వెళ్ళింది.

విమల ఉస్సురంటూ కూర్చుంది. ఫాన్ గాలికి కర్టెన్ కదులుతోంది. 'ఏమిటిది మంజులకి బాధే లేదా? ఎందుకిలా చేసింది! ఎందుకు?' అనుకుంటూ అశాంతిగా సోఫాలోనుండి లేచి గదిలోనే పచార్లు చేస్తోంది. పదినిముషాలు గడిచాయి. ఒక ట్రే తీసుకుని మంజుల లోపలికి వచ్చింది. బిస్కెట్లు, వేడివేడి కాఫీ విమల కందించింది. తనూ ఒకకప్పు కాఫీ తీసుకుని త్రాగుతూ, విమలకి బిస్కెట్లు యిచ్చింది. ఒక పావుగంట గడిచింది. విమల మంజుల చేతిని తన చేతిలోకి తీసుకుంటూ ఆమె కన్నులలోనికి చూసింది. బరువుగా నిట్టూర్చింది.

'మంజూ! ఇది నిజమేనా?'

'ఏది, నిజమేనా అని అడుగుతున్నావో నాకు తెలియటంలేదు' పళ్ళ బిగువున ఎలాగో జవాబిచ్చింది.

'మంజూ! నిజంగా నీకు తెలియకే అడుగుతున్నావా?' పోన్లే. చెప్తున్నాను. విను. నా ప్రాణస్నేహితురాలివి, నువ్వు, నీవే నా వదిన వవుతావని చాలా ఆనందించాను. అన్నయ్య నిన్నే ప్రేమిస్తున్నాడని తెలిసిన రోజున నీకంటే ఎక్కువగా ఆనందించాను, నేను నీవు మాయింటికి వచ్చినా, అన్నయ్య, నేను యిక్కడికి వచ్చినా, మీరు ఏకాంతంగా మాట్లాడు కునేందుకు వీలు కలుగజేసేదాన్ని.'

'నిజమే' నెమ్మదిగా అంది మంజుల, తనలోతాను అనుకుంటున్నంత మెల్లిగా.

'ఇన్నాళ్ళు నా స్నేహితురాలుగా మా యింటి కొస్తే యిక నావదినెగా మా యింట్లోనే ఉంటావని సంతోషపడ్డాను. ఎందుకిలా చేశావు? మంజూ! నువ్వు అన్నయ్యనిలా నిరాశ పరుస్తావనుకోలేదు. మా అన్నయ్యకేం తక్కువ? చదువు లేదా? సంస్కారం లేదా? అందంలేదా? హోదాలేదా? గుణంలేదా? ఏం తక్కువని.....'

ఉద్వేగాన్ని అణుచుకోలేక మాట ఆపేసింది విమల.


'విమ్మీ!' మంజుల పేలవంగా నవ్వింది.

'అవేమీ కారణాలుకావు. ప్రకాష్ అందానికి నేనే అతనిప్రక్క నిల్చుందుకైనా తగను. ఐనా అతనిలో నాకేలోపమూ కనిపించలేదు.'

'మంజూ! అన్నయ్య నువ్వుకూడా తనని ఎంతో ప్రేమిస్తున్నావని చెప్తుండేవాడు. ఒకవేళ, వాడే పొరబాటు పడ్డాడంటావా? నీ చనువు వపార్థం చేసుకున్నాడా?'

'విమలా! ప్రకాష్ నాతోకూడా ఎన్నోసార్లు తన ప్రేమని వ్యక్తం చేశారు. కాని...కానీ నీకు వదిన అయ్యేందుకు ఎంత అదృష్టం ఉండాలి, నాకు?'

'మంజూ! నిజం చెప్పు. ప్లీజ్! అన్నయ్య ఏమిటో తనరూంనుండి బయటకే రావటంలేదు. నాతోకూడా సరిగ్గా మాట్లాడటం లేదు. మంజులా! నిజంగా అన్నయ్యంటే నీ కెలాంటి భావంలేదా? నీ ప్రాణ స్నేహితురాల్ని కాదా, నేను?



పరిష్కారం

...తో చెప్పకూడదా ? మంజూ !'

ఆ స్వరంలోని ఆర్ద్రత మంజులని నిలువనీయలేదు. 'విమలా' అంటూ విమల భుజాలమీద వాలిపోయింది. ఆమె కన్నీళ్ళు విమల పైటని తడిపేస్తున్నాయి. విమల గాబరాగా చూస్తూ 'మంజూ, మంజూ' అని పిలిచింది. 'ఏమిటిది మంజులా ! ఏడుస్తున్నావా? ఎందుకు ? ఏం జరిగింది ? ఊరుకో' అంటూ ఆమె కన్నీళ్లు తుడుస్తోంది. కొంచెంసేపు యిద్దరూ నిశ్శబ్దంగా ఉండిపోయారు మంజుల ఏడుపు ఆపుకుని, నెమ్మదిగా మనస్సు చిక్కబట్టుకుంది.

'విమలా! ప్రకాష్ అంటే నాకు చాలా ....ఓహ్ ! ఎలా చెప్పను ? విమలా! అతని తియ్యని మాటలువింటూ రోజుల్ని క్షణాల్లాగా గడిపెయ్యాలనిపిస్తోంది. అతని ప్రేమవాహినిలో కొట్టుకుపోవాలనిపిస్తోంది. అతను ఏమడిగినా కాదు లేదు అనకూడదనిపిస్తోంది. కాని...కాని ...' అంటూ ఆగిపోయింది.

'కానీ...అయితే...ఏమిటి...'

విమల ఆత్రంగా అడిగింది.

'విమలా! మాయింటి పరిస్థితులు నీకు బాగా తెలుసుకదా. అమ్మకి పిచ్చెక్కాక మా అక్కయ్యలు మాయింటికి రావటం మానుకున్నారు. ఉత్తరాలు...నెలకి ఒకటి కూడా సరిగ్గా రాయరు. ప్రతిపండుగకు మా నాన్నగారు వాళ్ళకి బహుమతులు పంపిస్తూంటారు. అవి చేరినట్లుగా మాత్రం రాస్తారు. అన్నయ్యలంతే. పెద్దన్నయ్య ఇక్కడ ఉండలేక అత్తారింటికి వెళ్ళాడు. చిన్నన్నయ్య బొంబాయి వెళ్ళి, మామగారితో కలిసి బిజినెస్ చేస్తున్నాడు. శ్యామలకూడా తన పరీక్షలు కాగానే చిన్నన్నయ్య దగ్గరికి వెళ్ళిపోయింది. గీతకి కూడా మా శ్యామల పిచ్చులన్నీ బాగా అంటాయి, అదీ అక్కడికే వెళ్తానని గోల చేస్తోంది. నెక్స్టియియర్ యిదీ వెళ్తుందేమో. మా అన్నయ్యలకి మొదటినుండి నాన్నగారంటే పడదు. మా వదినలు చాలా సోషల్‌లేడిస్. తమ పిల్లల్ని చూసుకునేందుకుకూడా యిష్టం, తీరిక ఉండదు వాళ్ళకి.

చిన్నబాబు, రమేష్ బాగా చదువుతాడు. 'అమ్మని మెంటల్ హాస్పిటల్‌లో చేరిస్తే త్వరగా నయం అవుతుందేమో కదక్కా' అంటాడు చిన్నబాబు. కానీ, నేనేం చెప్పగలను? విమలా! నాన్నగారికి యిష్టం లేదు. పెద్దన్నయ్య మొదట్లోనే వేరుగా వెళ్ళిపోయాడు చిన్నన్నయ్య పెళ్ళిఅంటే నేనెంతో సంతోషించాను. ఆ రోజున వదిన వస్తుంది. నా బాధ్యతలు తీరుతాయి అని. ఆ సంవత్సరమే అమ్మకి బాగా ఎక్కువైంది. రాణి నెలలపిల్ల. వంటవాళ్ళు సరిగ్గా కుదరడంలేదు. అప్పుడు అన్నయ్య ఏమీ పట్టించుకోకుండా పెళ్ళికాగానే బొంబాయికి వెళ్ళిపోయాడు. ఆసంవత్సరం బి.ఏ.లో చేరికూడా మానేశాను. ఆ తర్వాతి ఏడాది మళ్ళీ చేరాను.

వీళ్ళు ముగ్గురూ యింకా చిన్నపిల్లలు విమలా. అందులో మా అమ్మకి మళ్ళీ... నేనుకూడా వెళ్ళిపోతే నా తమ్ముళ్ళని, చెల్లెళ్ళని, అమ్మని ఎవరు చూస్తారు విమలా ?'

ఆశ్చర్యంగా వింటున్న విమల చప్పున అందుకుని 'అందుకని నీ భవిష్యత్తునే నాశనం చేసుకుంటావా మంజులా' అనడిగింది.

'విమలా! నావాళ్ళకోసం నేనీమాత్రం చెయ్యలేనంత త్యాగం ఏమీలేదు. నా భవిష్యత్తు నాశనంకూడా కాదు. వీళ్ళ ఆలన పాలన లోనే ఆనందం వెతుక్కుంటాను.'

'..........................'

'విమలా ! అందుకే ఇప్పట్లో నా పెళ్ళిగురించి ఆలోచనే లేదు. ప్రకాష్‌పట్ల నాకుగల అనురాగాన్ని నీకెలా చెప్పగలను? విమలా ! ఈ బాధ్యతలే నామీద లేకపోతే, ఆనందంతో అతని అనురాగ స్రవంతిలో ఆనంద నాట్యాలు చేసేదాన్ని. కానీ ... నాకా అదృష్టంలేదు. విమలా !'

'అయితే పెళ్ళే చేసుకోవా ? మంజూ!'

'ఎందుకు చేసుకోను ? నా బాధ్యతలన్నింటిని సక్రమంగా నిర్వహించుకున్నాక తప్పక పెళ్ళి చేసుకుంటాను.'

'అప్పటికి నీ వయస్సు ఎంత ఉంటుందంటావు, మంజులా' నవ్వుతూ ప్రశ్నించింది విమల.


'మరొక పదిహేను — లేదా— ఇరవై ఏళ్ళు రావచ్చును.'

'మంజూ ! నీ త్యాగబుద్ధికి నిన్ను అభినందించాలా? నీ జీవితం నాశనం అయిపోతోందని విచారించాలా? నాకేమీ పాలుపోవటం లేదు. మంజూ ఒక్కటిమాత్రం చెప్పగలను. నువ్వు చాలా గొప్పదానివి.' ఆమెని ఆరాధనగా చూస్తూ అంది విమల.

'విమలా' మంజుల చూపుల్లో గాంభీర్యం కనిపిస్తోంది. వింత కాంతులీనే ఆ కన్నుల్లోని ఆరని తడి ఆమె బాధని చెప్పక చెప్తోంది.

'నా ఎదుట ఒక సమస్య నా కోసం ఉంది. నేను దానిని నాకు తోచినరీతిలో, నాకు చేతనయిన విధాన, పరిష్కరించుకున్నాను. ఇంత మాత్రానికి నన్ను అభినందించటమో, నీవు విచారించటమో ఎందుకు చెప్పు ? విమలా ! నీవు ఎప్పటిలా నాతో స్నేహంగా ఉంటే నాకదే పదివేలు. నా పరిష్కారం వలన వచ్చే కష్టాలో, నష్టాలో, సుఖాలో, సంతోషాలో, మనస్ఫూర్తిగా నేను అనుభవిస్తాను. దీనికి మరెవ్వరిని బాధ్యులని చెయ్యను.'

ఆమె చిరునవ్వులో తన పరిష్కారం పట్ల సంతృప్తి, నమ్మకం, ఆత్మవిశ్వాసం అనంతమైన ధైర్యం గోచరించాయి విమలకు. ●



మనుష్యులవల్లగాని, ఇతరాలవల్ల గాని అపాయం కలుగుతుందేమో అనే భయం కలిగినప్పుడు చిన్నవాళ్ళు పెద్ద వాళ్ళ ప్రక్క చేరుతారు. ధీమా కలుగుతుంది. భయం నశిస్తుంది. ఆ విధంగానే సామాన్యులు పెద్దవాళ్ళను ఆశ్రయించి తమ కష్టాలను తీర్చుకోవడమూ, కావలసిన పనులను నెరవేర్చుకోవడమూ జరుగుతుంది. పెద్దలయందు ఈపెద్దతనం వుండబట్టే 'పెద్దలు చెప్పినట్లు వింటే వృద్ధికి వస్తావు' అనే సూక్తి ఏర్పడింది.

సామాన్యులు ఎక్కడికయినా వెళ్ళితే వాళ్ళను గౌరవించేవాళ్ళు ఉండరు. వారే గనక పెద్ద అధికారుల ఆశ్రయంలోవుండి, ఆ అధికారులతో కూడా వెళ్ళితే, వారితో పాటు గౌరవ, మర్యాదలు జరుగుతాయి.

ఒకప్పుడు పరమేశ్వరుడు గంగలో స్నానం చెయ్యడానికి వెళుతున్నాడు. ఆయన తలపైని జడలకు ఆభరణంగా ఒక పాము ఉన్నది. అది తలయెత్తిచూడగా, ఆకాశం పైని ఎగురుతున్న గరుడపక్షి ఒకటి కానవచ్చినది. దాన్ని చూడగానే శివునికి ఆభరణంగావుండే ఆ పాముకి ఇలా ఆలోచన తట్టింది. 'ఈ గరుడుడు మాజాతికి విరోధి. ఎక్కడ కనబడినాసరే—చిన్న, పెద్ద భేదం లేకుండా మా వారినీ అందరినీ మింగి వేస్తాడు. అయినా ఇప్పట్లో యితడు నన్నేమీ చెయ్యలేడు! ఏమంటే—గరుడుడు విష్ణువుకు వాహనమయితే, నేనే పరమేశ్వరుడికి శిరోభూషణాన్ని కదా! విష్ణువును గరుడుడు మోస్తే, పరమశివుడే నన్ను మోస్తున్నాడు. అందువల్ల గరుడునికంటె నేనే ఉన్నతస్థితిలో ఉన్నానన్న మాట! ఇప్పుడు ఈగరుడుణ్ణి పలకరించి, నాకసిని తీర్చుకుంటాను. పరమేశ్వరుణ్ణి ఆశ్రయించి ఉన్నందువల్ల యీ గరుడునివల్ల నాకేమీ భయంలేదు'

ఆ పాము యిలా అనుకుని, ఆకాశంమీద ఎగిరిపోతూవున్న గరుడునిచూచి 'ఓయీ! నాగులకు అంతకుడవయిన ఓగరుత్మంతుడా!

మహదాశ్రయం



ధర్మపథం
బులుసు వెంకటరమణయ్య

నీకు, మీ వాళ్ళందరికీ క్షేమమేకదా! నీకు ఎప్పుడూ మేలే కలగాలని నీ మిత్రుడనైన నేను కోరుతున్నాను. అభిన్న మూర్తులూ, అన్యోన్యమైత్రి కలవారూ అయిన శివకేశవులను మన మిద్దరమూ ఆశ్రయించి వున్నాము. కాబట్టి మనం యిద్దరమూ మిత్రులమే!' అని చెప్పి పాడిచ్చింది.

ఈ మాటవిన్న గరుడుడు కిరదీకిచూచి, అలా అంటున్నది ఒక నాగమని తెలుసుకుని మండిపడ్డాడు. అతనికి ఎంతో అవమానం అనిపించింది. ఆ సర్పాన్ని మింగివెయ్యాలన్నంత కోపం కలిగింది; అయినా—అది ఒక మహాపురుషుణ్ణి ఆశ్రయించి వుండడంవల్ల ఏమీ చెయ్యలేక తన కోపాన్ని లోలోపలనే దిగమించి తనను కాదన్నట్లుగా—వేగంగా ఎగిరిపోయింది. బలవంతుడైన తన విరోధిని పరాభవించినందుకు ఆ సర్పమూ తృప్తిపడింది.

అందువల్ల గొప్పవారిని ఆశ్రయించడం ఎంతో మేలు! 'ఎవరు గొప్పవారు?' అని ప్రశ్నవేసుకుని ఆలోచనలోకి దిగితే ఒకరిని మించిన గొప్పవారు మరొకరు కానవస్తూనే ఉంటారు. చివరకు — పరాత్పరుడు—భగవంతుడే ఏకైక మహాపురుషుడుగా మిగులుతాడు. ఆయనను నమ్ముకొని, ఆయననే ఆశ్రయించినవారికి అభీష్టాలన్నీ నెరవేరుతాయి. మహదాశ్రయం అంటె—భగవదాశ్రయమే! ●





ఉన్నవ విజయలక్ష్మి

జరిగిన కథ

ముకుందం, సుందరం, ప్రకాశం, శకుంతల, ఈ సుభద్రమ్మగారి సంతానం. పొలంమీద వచ్చే ఆదాయమూ, ముకుందం తెచ్చే కొద్దిపాటి జీతమూ వాళ్ళకి జీవనాధారం. జగన్నాథం ఆ కుటుంబానికి ఆప్తుడు. ముకుందానికి పెళ్ళి అవుతుంది. జగన్నాథం చనిపోవడంతో ఆయన కొడుకులు అప్పు తీర్చమని తొందరపెడతారు. సుందరానికి గొప్పింటి సంబంధం కలిసివస్తుంది. అతనికి రమణితో అట్టహాసంగా పెళ్ళవుతుంది. ప్రకాశాన్ని సుందరం దగ్గరుంచి మెడిసిన్ చదివించాలని యింట్లోవాళ్ళ అభిలాష. శకుంతల భర్త మోహన్ వుద్యోగం పోతుంది. ముకుందం అతనికి డబ్బు పంపిస్తాడు. ప్రకాశం కళ్యాణితో పరిచయం పెంచుకుంటాడు. ఈ సారథితో తిరుగుతున్నదని ముకుందానికి తెలుస్తుంది. అతను వివరాలు తెలుసుకోవాలనుకుంటాడు.

12

ఓ రోజు సాయంకాలం సినిమాకి వెళ్ళాలని నీటుగా ముస్తాబయి అద్దం ముందు నిలబడి క్రాపు దువ్వుకుంటూ, 'అబ్బ, ఏమిటి ఇవాళ ఈ పాపిడి ఎంతకీ కుదరటం లేదు' అని విసుక్కుంటూ చేతి వాచీకేసి చూసుకున్నాడు సారథి. 'ప్చ్... [illegible] లేవేళేదు. అయినా ఏమిటివాళ ఈ కాస్త ప్రయాణానికి ముస్తాబవటానికే ఆడపిల్లలా అరగంట లేటు చేశాను.' అని తనమీదనే విసుక్కుని ఎలాగో అలా దువ్వేసుకుని దువ్వెన టేబిలుమీద పడేసి ఇంక ఏమాత్రం ఆలస్యం అయినా టిక్కెట్లు దొరకవేమో అని హడావిడిగా గబ గబ మెట్లు దిగి కిందకి వస్తున్నాడు...గలగల కబుర్లు చెప్పేసుకుంటూ కిలకిలా నవ్వుకుంటూ అంతకన్నా హడావిడిగా మేడమీదకి వస్తున్న ఇద్దరమ్మాయిలు మెట్ల మలుపు దగ్గర ఢీకొట్టుకోబోవటంతో అతను [illegible] తలవంచుకుని నిలబడిపోయాడు. ఆ అమ్మాయిలు ఉలిక్కిపడినట్లు ఆగిపోయారు ఒక్కక్షణం — మరుక్షణంలో కాత్యాయని అన్నగారి కళ్ళల్లోకి విసుగ్గా ఓ చూపు పారేసి, 'రా,' అని స్నేహితురాలికి చెప్పేసి చరచరా పైకి వెళ్ళిపోయింది అతని ప్రక్క నుంచే...పాపం, ఆ స్నేహితురాలు మాత్రం అలా అతన్ని రాసుకుని పైకి వెళ్ళలేక అక్కడే గోడని అతుక్కుని నిలబడిపోయింది—తల వంచుకుని, బుద్ధిమంతుడిలా క్రిందకి వెళ్ళిపోవాలనుకొన్న సారథి అప్రయత్నంగానే తల త్రిప్పి ఒక్క త్రుటికాలం ఆమె మొహంలోకి చూశాడు—అంతే—మరి చూపులు తిప్పుకోడం అతని సాధ్యం కాలేదు. అయినా సభ్యత గుర్తు వచ్చి బలవంతాన దృష్టి మరల్చుకొని గబగబ అడుగులు వేసుకుంటూ వెళ్ళిపోయాడు — పచ్చటి శరీరచ్ఛాయ, గుండ్రటి మొహం, బిడియంగా వాలిపోతున్న విశాలనేత్రాలు నుదుట ఎర్రటి తిలకం...కొంగు వేలికి చుట్టుకుంటూ అలా ఒదిగి నిలుచున్న తీరూ—అతని కళ్ళల్లో మెదులుతున్నట్లే వుంది...

తీరా హాలుదగ్గరికి వెళ్ళేసరికి అక్కడ హవుస్ ఫుల్, బుకింగు క్లోజు అయిపోయాయి......అలా ఎక్కడయినా కాస్సేపు తిరిగి రావాలి అన్న సరదాకూడ లేకపోయింది. తిన్నగా ఇంటికి వచ్చి నాసారుగా చెల్లెలి గదిలోకి వెళ్ళాడు. అక్కడ కొత్త అమ్మాయి లేదు అన్న సంగతి కూడ చేసుకొని 'కాఫీ...' అన్నాడు.

'ఆ, అలా [illegible]?'

సరదాగా ఏదో అడగాలని వచ్చిన సారథి ఆ మొహం చిట్లింపు చూస్తూ, ఆ సమాధానం వింటూ నీళ్ళు కారిపోయాడు. తక్షణం వెనక్కి తిరిగి వెళ్ళిపోవాలనిపించింది—కాని వచ్చిన పని పూర్తి కాకుండా పౌరుషపడి వెనక్కి తిరిగి వెళ్ళిపోవటానికి మనస్కరించలేదు.

'తల్లీ, కాత్యాయనీదేవీ— ఈ భక్తుని అపరాధము మన్నించి, మొర ఆలించ ప్రార్థన,' అంటూ వినయంగా రెండు చేతులూ జోడించి తల వంచుకుని నిలబడ్డాడు.

విలాసంగా కాళ్ళు వూగిస్తుంటూ మంచంమీద బోర్లా పడుకుని, ప్రక్కనే ప్లేటులో వున్న కారప్పూస పలుకులు మధ్య మధ్య నోట్లోవేసుకుంటూ తలగడ మీద పెట్టుకున్న పుస్తకం పుటలు తిరగేస్తున్న కాత్యాయని అతని ధోరణికి కిలకిలా నవ్వేసింది—పుస్తకం మూసేసి లేచి కూర్చుంటూ, 'ఎంత అణకువ దొరగారికివాళ. నావల్ల కావలసిన వుపకారం ఏమైనా వుందా ఏమిటి' అంది...

కాత్యాయని అన్నదాంట్లో అబద్ధం ఏమీలేదు—తల్లిదండ్రుల ఎదుటపడి తన మనస్సులో మాట బయలు పెట్టటానికి భయపడే సందర్భాలలో అతను చెల్లెలి

సహాయం అర్థిస్తుంటాడు — అన్నగారు చెప్పదలుచుకున్నదానికీ చెయ్యదలుచుకున్న దానికీ సంబంధించిన ప్రస్తావన చెయ్యటమే ఆపిల్లి చెయ్యాల్సినపని—ఆ తరువాత కార్యంఅంతా అతనే చక్కబెట్టుకుంటాడు— అది అనుకున్నట్లుగా నెరవేరినప్పుడు.

'థ్యాంక్సు చెల్లాయి' అని పొంగిపోతూ కృతజ్ఞత చెప్పుకోడమేకాకుండా తన పాకెట్ మనీలోంచి ఓ జాకెట్టు గుడ్డకొని యివ్వటమో లేకపోతే కాత్యాయని సరదాపడితే ఏ సినీమాకో తీసుకెళ్లటమో చేసి ఆఋణం తీర్చేసుకుంటాడు'

ఒకవేళ కార్యం సానుకూలంకాక బెడిసి కొట్టినప్పుడు మాత్రం, ఛ—నీ మంచే అంతా పాడయిపోయింది—నాన్నగారి మూడ్సుచూసి మరీ అడగాలని తెలియొద్దూ' అంటూ చెల్లెలిమీద విరుచుకు పడేవాడు—అయితే కాత్యాయని మాటపడి వుండేరకం కాదు—మాటకి మాట జవాబు చెప్తూనే వుంటుంది— అలా ఆ అన్నా చెల్లెళ్లిదరూ ఇప్పటికి ఏ లక్షసార్లో దెబ్బలాడుకుని మళ్లీ రాజీకి వచ్చేసి వుంటారు...


భక్తుడి పోజుకి స్వస్తిచెప్పి చిన్నగా నవ్వేసి మంచం ప్రక్కగవున్న కుర్చీలో కూర్చున్నాడు సారథి — అతను అడగాలని వర్ణించుకుంటూ వచ్చినమాటలు అడుగున పడిపోయాయి—ఏమీతోచక నాలుగుకారపూస పలుకులు చేతిలోకి తీసుకుని వాటిని అర చేతితో వేసుకుని ఇటూఅటూ కదిలిస్తూ కూర్చున్నాడు.

పెద్దపని వున్నట్లు పిలుస్తూవచ్చిన అన్నగారు అల్లా మౌనంగా వుండిపోవటం చూసి'

'ఏమిటి చెప్పబోయావు' అంది.

'ఏం లేదులే—అయినా ఎంతో సరదాగా వచ్చినవాడిని ఉస్సూమంటూ అలా కసిరి కొట్టి ఇప్పుడు చెప్పు చెప్పు అంటే ఏం జ్ఞాపకం వుంటుందేమిటి' తలఎత్తి చెల్లెలి మొహంలోకి చూస్తూ గుసుపుగా అన్నాడు.

'ఓ—ఐయామ్‌సారీ — నువ్వు ఇవాళ సరదాగా వున్నావనీ, నాతో ప్రత్యేకంగా మాట్లాడటానికి వస్తున్నావని నాకేం తెలుసు—కాకపోయినా, చక్కటి పేరుండగా అలా కాచీ బూచి అంటూ పిలిస్తే నాకు కోపం రాదా ఏమిటి — అలా పిలవొద్దని



అన్నిసార్లు చెప్పాను మీ కందరికీ—నాకు కోపం ముక్కుమీద వుంటుంది అంటారే కాని మీరు చేసేదిమాత్రం ఎవరికీ కనిపించదు...' అన్నగారిదగ్గర తీరుబడిగా అలక సాగించబోయి అంతలోనే మళ్లీ నవ్వు తెచ్చుకుంటూ,

'చెప్పుమరి, లేకపోతే నాకేంతోచదు.' అంది. బోలెడు వినుక్కున్నావు అని చెల్లెలి మీద నెపంవేశాడేకాని ఆపిల్ల నవ్వుతూ ఆహ్వానించినా తను ఇలా నీళ్లు నములుతూ మాటలకోసం తడుముకోవలసి వస్తుందనే విషయం అతని కిప్పుడిప్పుడే స్ఫురించింది.' 'చెక్కిన దంతపు బొమ్మలా ఉహూ—కాదు—దివినుండి భువికి దిగివచ్చిన దేవకాంతలా తనకళ్లముందు ఒక్కక్షణం మెరిసి, ఆ మెరుపు తన గుండెలలో అలా శాశ్వతంగా నిలిచి పోయేలా చేసిన ఆ అమ్మాయి ఎవరూ?' అని నోరుతెరిచి ఎలా అడగాలో అతనికి తెలియటంలేదు—చివరికిఏమీ అడగకుండానే వెళ్లిపోయాడు కాసేపు కూర్చుని.

నాలుగు రోజుల తరువాత—ఓ సాయంకాలం అతను బజారుకి వెళ్లి ఇంటికివచ్చేస్తూంటే, రోడ్డుకి అటు ప్రక్క రిక్షా బేరం చేస్తున్న కాత్యాయని కనిపించింది. కారు స్లో చేసి, కాస్త ముందుగా వున్న జాగాలో ఆపి హారన్ నొక్కాడు — కాత్యాయని చటుక్కున తల ఎత్తి తమ కారునీ, తనవంకే చూస్తున్న అన్నగారినీ గుర్తు పట్టింది—రిక్షా అబ్బికి ఏదో చెప్పేసి మరెవరికో 'రా' అన్నట్లు చెయ్యి ఊపింది—ఇంకెవరో కూడ వున్నారు అనుకుంటూ అటు దృష్టి మళ్లించాడు సారధి—అంతదూరంలో మల్లె దండలు కొంటున్న వ్యక్తిని చూసి, 'అరే — ఆ అమ్మాయే' అనుకున్నాడు. అతని గుండె క్షణం ఎలాగో కొట్టుకుంది.

దండలు చేతో పట్టుకుని కాత్యాయని దగ్గరగా వచ్చింది. ఆ అమ్మాయి — మాటలు వినిపించలేదు కాని 'నేను రాను' అన్నట్లు ఆమె తల తిప్పటం, కాత్యాయని బినుగ్గా ఏదో అని ఆ పిల్ల చెయ్యి పట్టుకుని రోడ్డు దాటించి తీసుకు రావటం మాత్రం అర్థం అయింది.

కారు దగ్గరికి వచ్చాక, 'మా అన్నయ్య సారధి — నా ఫ్రెండు శశి —

ఆశలూ అనుభవాలూ

అదే శశిరేఖ' అంటూ యిద్దరినీ పరిచయం చేసి, వెనక డోర్ తెరిచి, 'ఆ—ఎక్కు—మీ ఇంటి దగ్గర దింపేస్తాం... మరేం ఫరవాలేదు' అంటూ స్నేహితురాలిని లోపలికి నెట్టి, ఆ వెనక తనూ ఎక్కి కూర్చుంది కాత్యాయని.

'ఎటు వెళ్లాలి ?' అన్నాడు సారథి కారు స్టార్టుచేస్తూ.

'మనింటికి వెళ్లే దారిలోనేలే— నేను చూపిస్తాను—ఈమాత్రానికే మనం ఏదో అరిగిపోతాం అన్నట్లు తను రిక్షాలో వెళ్లిపోతానంది — రెండు కేకలేసి లాక్కొచ్చాను' అంది గాలికి ఎగిరెగిరి పడుతున్న ముంగురులని పైకి తీసుకుంటూ.

'అబ్బ చాల్లెమ్మా—ఆ మాట కూడ చెప్పాలేమిటి' అన్నట్లు కళ్లతోనే అభ్యంతరం తెలియజేసింది శశి.

చిరుకోపంతో, బిడియంగా, చలించిన చక్రాలలాంటి ఆ కళ్లనీ, వాటి అందాన్ని రియర్‌వ్యూ మిర్రర్ లోంచి తృప్తిదీరా చూసుకుంటున్నాడు సారధి.

'ఆ—ఆ తరువాత కుడిప్రక్క సందులోకి తిరగాలి' అన్నగారికి గుర్తు చూపించింది కాత్యాయని.

'మళ్లీ సందులోకి తిరగటం ఎందుకు—ఈ ప్రక్కగా ఆపేయండి, దిగి వెళ్లిపోతాను — ఎంత పది అడుగులే...' అంది శశి.

సారధి మాట్లాడకుండా కారు ఆపాడు. శశి దిగి 'థ్యాంక్సు' అని కాత్యాయనితో చెప్పి 'వస్తానండీ, నమస్కారం' అని సారధి దగ్గర శలవు తీసుకుని సందు మలుపు తిరిగి యింటిముఖం పట్టింది.

'ఎవరీ క్రొత్త స్నేహితురాలు' అన్నాడు సారధి మళ్లీ కారు స్టార్టు చేస్తూ.

'నయమే—కొత్త స్నేహితురాలేమిటి—నా బెస్టు ఫ్రెండు— బియ్యేస్సీ మేమిద్దరం కలిసే చదువుకున్నాం—నువ్వెప్పుడో శలవలకి వచ్చి నాలుగు రోజులుండి వెళ్లిపోయేవాడివి కనక చూడటం పడలేదేమో... అయినా ఈ మధ్యే కాస్త ఎక్కువగా ఒకరింటికి ఒకళ్లం వస్తూ పోతూ కబుర్లతో కాలక్షేపం చేస్తున్నాం—అదివరకు శలవలు వస్తే క్లాసు పుస్తకాలతో కుస్తీ పట్టటంతోనే సరిపోయేది..

'వాళ్ల నాన్నగారి కేం పని?'

'పాపం—వాళ్ల నాన్నగారు పోయా—ఎప్పుడో—వాళ్లమ్మ వుంది—అన్నయ్యకి అదేదో షాపులో పని' అంది.

ఇంకా ఏదో అడగాలనుకున్నాడు సారధి. కాని అంతలో ఇంటి దగ్గరికి వచ్చేయటంతో మరి సంభాషణ సాగలేదు.

మరోరోజు — మధ్యాహ్నం — రెండు దాటింది—ఆ ఎండలో రిక్షా దిగి—గేటు తెరుచుకుని లోపలికివస్తున్న వ్యక్తిని కిటికీలోనుంచే చూశాడు సారధి—చెల్లెల్ని పిలిచాడు—పలకలేదు— ఆవిడగారు బాత్‌రూమ్‌లో సబ్బు అరిగిపోయేలా మొహం రుద్దేస్తోంది కాబోలు అనుకుంటూ 'మీ స్నేహితురాలొచ్చింది—అని అక్కడికి వినిపించేలా ఓ కేకవేసి తను వీధిగుమ్మం వేపు నడిచాడు.

తలుపులు తెరిచిన వ్యక్తినిచూసి తడబడుతూ 'నమస్కారం' అంది శశి.

పలకరింపుగా చిన్నగా నవ్వుతూ.

'కూర్చోండి-అయిదు నిమిషాలలో వచ్చేస్తుంది కాత్యాయని అంటూ చనువుగా మాట్లాడేస్తూ డ్రాయింగ్ రూమ్‌లోకి దారితీసి ఫాన్ ఆన్‌చేసి అతను వెళ్లిపోయాడు. శశి లోపలికివెళ్లి సోఫాలో కూర్చుని టీపాయ్‌మీది ఇలస్ట్రేటెడ్ వీక్లీ చేతిలోకి తీసుకుంది.

తడిమొహం తుడుచుకుని, ఓ అరచేతిలో పౌడరువేసుకుని, మునివేళ్లలో చెంపలకి రాసుకుంటూ గదిలోకి వచ్చింది కాత్యాయని.

'టిక్కట్లు దొరకవు, త్వరగారా—అని నాకు అన్నిసార్లు చెప్పి నువ్వింకా ఇలాగే వున్నావా' అంది శశి కోపం తెచ్చిపెట్టుకుంటూ.

'ఏం— ఫరవాలేదు— అంతగా అయితే మా అన్నయ్యని కారులో దింపేయమందాంలే' అంది కాత్యాయని తాపీగా—

ప్రక్కగదిలోనుండి వాళ్ల సంభాషణ వింటున్న సారధికి శశి ఏమంటుందో వినాలనిపించింది—కాని ఆపిల్ల ఏమీ అన్నట్లు లేదు.

'అన్నయ్యా, మమ్మల్ని కొంచెం డ్రాప్ చేసిరావూ' ప్రతిమాలుకుంటున్న ధోరణిలో అంది కాత్యాయని అన్నగారి దగ్గిరికివచ్చి



విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది. ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ లో వున్న ఓ గొప్పగుణం: జలుబు బాధలు కలిగే ముక్కు, గొంతు, గుండె, వీపుల మీద రాయిచ్చూ ముక్కుదిబ్బడ ఎంత తొందరగా పోయి, జలుబు బాధ తగ్గి పాప ఎంత హాయిగా వుంటుందో మీ అంతట మీరే చూడగలరు. విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమంటే జలుబు బాధలు తీర్చడానికి అది రెండు విధాల పనిచేస్తుంది:


బయట-చర్మం మీద


లోపల-ఊపిరి ద్వారా


1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది. హాయినిస్తుంది.

2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందుఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా ఈ మందుఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదిబ్బడను పోగొడుతుంది. గొంతు నొప్పిని, గుండెల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ జలుబు భారాన్ని మాయంచేస్తుంది.

ప్రత్యేక గమనిక



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



516 C

విక్స్ వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం

'నేనేం మీ చేతికింద పనిచేసే డ్రైవరు ననుకున్నారా' తెచ్చిపెట్టుకున్న కోపంతో అన్నాడు.

'పోనీ నిన్నుకూడా తీసుకు వెడతాం—వస్తావా.'

'మహారాజులా—పదండి' శశి ఏమను కుంటుందో అని జంకుతూనే చెల్లెలి సవాలుకి సమాధానం చెప్పాడు.

టిక్కెట్లు తీసుకుని ముగ్గురు లోపలికి వెళ్లారు. ఓ వరసలో చివరి కుర్చీలో శశి కూర్చుంది. ఆమె ప్రక్కన కాత్యాయని ఆతరువాత సారధి కూర్చున్నారు. కాస్సేపటి దుగాత లైట్లు ఆరిపోయి మొదట వ్యాపార ప్రకటనలు అవీ అయ్యాక అసలు సినీమా ప్రారంభం అయింది— ఆసక్తిగా చూస్తున్న కాత్యాయని ఉన్నట్లుండి తెర మీద బొమ్మ కనిపించకపోయేసరికి తెల్లబోయి ముందువరసకేసి చూసింది. తన ముందు కుర్చీని కింగ్‌కాంగులాంటి వ్యక్తి వచ్చి ఆక్రమించుకున్నాడు.

చెల్లెలి అవస్థ కనిపెట్టిన సారధి 'కనిపించటంలేదా' అన్నాడు.

'ఫరవాలేదులే—ఇలా కాస్త ప్రక్కనుంచి చూస్తాను—ఏంచేస్తాను, అంతా వాళ్లాగే వుండరుకదా' అంది—కాత్యాయని సన్నగా పొట్టిగా పిట్టంత మనిషి.

అయితే ఆ ముందు కూర్చున్న వ్యక్తి కాస్త భావావేశం కలవాడిలా వున్నాడు. తెర మీది బొమ్మల హావభావాలకి అనుగుణంగా తలా చేతులూ తిప్పేస్తూ తన కిటూఅటూ కూర్చున్నవారితో ఏమేమిటోచెప్పేస్తున్నాడు. కాత్యాయని పని మరీ ఇబ్బంది అయి పోయింది—కాస్సేపు అతని అభినయానికి అనుగుణంగా, అతను తల ఇటు తిప్పితే తను అటు జరిగీ, అతను అటు తిప్పితే ఇటు జరిగీ నానా అవస్థ పడింది—ఓ పది నిముషాలు గడిచేసరికి విసిగేసిపోయింది.

'ఇవాళ నా టిక్కట్టు దండగే—హాయిగా కళ్లు మూసుకు కూర్చుంటాను. లేకపోతే ఈ భరతనాట్యం పోజులు మరి కాస్సేపు ఇచ్చాడంటే నా మెడనరాలు నా స్వాధీనంలో వుండవు' అంది మెల్లిగా అన్నగారితో.

'పోనీ అతన్ని కాస్త కుదురుగా కూర్చోమని చెప్పనా.'

'వద్దు బాబూ, నీకు పుణ్యం వుంటుంది. ఇప్పుడేదో దెబ్బలాట తీసుకు రాకు' అంది బతిమాలుకుంటున్నట్లు.

'మరెలా.'

కాత్యాయని అన్నగారిపక్క సీటుకేసి చూసింది. ఖాళీలేదు—హాలంతా నిండి పోయింది.

'పోనీ నేను అక్కడ కూర్చుంటాను నువ్విటురా' అంది.

'సరే' అని లేచాడు సారధి.

ఎక్కడా ఖాళీ లేకపోతే ఎవరో ఒక మనిషి ప్రక్కనున్న సీటులో తను కూర్చోటం, తనప్రక్క ఖాళీగావున్నసీటులో ఓ అపరిచిత యువతి వచ్చి కూర్చోటం అదివరకు చాలాసార్లే జరిగింది— ఒక్క సారధి విషయంలోనే ఏమిటి, అలాంటి సంఘటనలు తరుచు జరుగుతూనే వుంటాయి—ఎప్పుడూ ఎలాంటి అనుభూతి కలగని సారధికి ఇవాళ శశి ప్రక్కన కూర్చుంటూంటే గుండెలు అవ్యక్తమైన భావంతో దడదడలాడాయి—శశి పరిస్థితి కూడా అలాగే వున్నట్లు ఒక్కసారి ఎలాగో చూసిన ఆమె చూపులే చెప్తున్నాయి.

తన భావాలని కప్పిపుచ్చుకుంటూ మామూలుగానే పలకరించాడు, 'చెల్లాయి అవస్థ గమనించారుగ—మీకు బాగా కని పిస్తోందా'—అని.

'ఆ—బాగానే కనిపిస్తోంది' అంది శశి.

సినీమా అయిపోయాక మళ్లీ శశిని వాళ్ల యింటిసందు మొదట్లో దింపేసి వెళ్లిపోయారు సారధీకాత్యాయనీ—ఆ తరువాత మరోసారి కాత్యాయని పుట్టినరోజు రేపనగా చెల్లాయికి బహుమతి కొనటానికి బజారుకివెళ్తూ కాత్యాయనినీ శశినీ కూడ రమ్మన్నాడు సారధి.

గంటల తరబడీ ఖబుర్లు చెప్పుకోక పోయినా సారధి శశి సందర్భం వచ్చినప్పుడు ఒక్కటే అరా మాట్లాడుకుంటూనే వుండే వారు — ఇద్దరూ మనస్సులు విప్పి మాట్లాడుకోలేదు కాని ఒకరి ఆంతర్యం ఒకరు గ్రహించేసుకున్నారు.

'నా కన్నా ఆ అమ్మాయే నయం చొరవ చేసి అన్నగారిని పంపించింది' అనుకున్నాడు సారధి.

'సారధీ' క్రిందనుంచి పిలుపు వినిపించ



టంతో వులిక్కిపడి, 'నాన్న పిలిచారా' అన్నాడు.

'మీ స్నేహితు లెవరో వచ్చారు' కబురు అందించటానికి వచ్చిన నౌకరు కుర్రాడు సమాధానం చెప్పాడు.

సారధి మేడదిగి డ్రాయింగురూంలోంచి వీధి వరండాలోకి వెళ్ళాడు — తెల్లటి ఇస్త్రీ పైజామా, గోధుమరంగు సిల్కు షర్టు వేసుకుని చామనచాయ రంగులో అందంగా ఆరోగ్యంగావున్న ఆరడుగుల మనిషిని చూస్తూ ముకుందం మహ ముచ్చటపడిపోయాడు. శశికి చక్కనిజోడు అని సంబరపడిపోయాడు.

స్నేహితుడితో మాట్లాడి మళ్ళి లోపలికి వెళ్ళిపోతున్న కొడుకుని పిలిచి వాళ్ళకి పరిచయం చేశారు కనకరాజుగారు — ఓ నిముషం కూర్చుని సారధి లోపలికి వెళ్ళిపోయాడు — మరో అరగంట తరువాత ముకుందం, సీతా రామయ్యగారు లేచారు.

ఇంటికి వచ్చిన కొడుకుని ఆత్రంగా అడిగింది సుభద్రమ్మగారు 'ఏండా, కాయా' అని.

'మనం ఏదనుకుంటే అదే' ముకుందం హాబు.

'అంటే?'

'వాళ్ళు అడిగిన కట్నం గామ్మరించి పెళ్ళిచేస్తే అయినట్టు లేకపోతే లేనట్టు.'

'ఎంత అడిగారేమిటి?' కాస్త బిత్తుకు బిత్తుకుమంటూనే అడిగింది సుభద్రమ్మ గారు. కొడుకు ధోరణి చూస్తుంటే ఆవిడకి అర్థం అయిపోయింది వాళ్ళెక్కడో ఆకాశంఅంత ఎత్తున వున్నారని.

'ఆరువేలు కట్నం ఇచ్చి ఆపైన లాంఛనాలన్నీ యధావిధిగా జరపాలి—పెళ్ళి కూడ ఘనంగా వాళ్ళ దర్జాకి తగినట్లు చెయ్యాలి—ఇవి ఆయన స్పష్టంగా చెప్పిన మాటలు కాకపోయినా అదే అర్థం వచ్చేలా అన్నాడు.' ఎన్నడూ ఎరగనంత విరాశా నిస్పృహా ధ్వనించాయి ముకుందం గొంతులో.

'ఆ అబ్బాయి ఏమీ అనలేదా—అయినా ఏమంటాడులే తండ్రి చాటుపిల్లవాడు' ప్రశ్నా సమాధానమూ కూడ ఆవిడే అనే సింది.

'అతని ఎదురుగా అసలు ఈ పెళ్ళి మాటలు జరగలేదు — అయినా— తండ్రి మాటలకి అతను ఎదురు తిరగాలనేది నావుద్దేశ్యం కాపోయినా కనీసం ఈకట్నం విషయంలో అయినా అతను కలగజేసు కుంటాడని నా కనిపించటంలేదు—ఆయన ధోరణిబట్టి తెలిసిపోతూనే వుంటుందిగా... పిల్లవాడుమాత్రం తన్నంతా వున్నాడు ఎంతో ముచ్చట వేసింది...'

కొడుకు మాటలు వింటూ పోసిం నిరాశగా నిట్టూర్పటం తప్ప మరేమీ అన లేదు సుభద్రమ్మగారు.

'పోనీ అమ్మా...సుందరానికి రాస్తేనో— ఏం సలహా యిస్తాడు.' హఠాత్తుగా తోచి నట్లే అన్నాడు.

లాభం లేదురా — మన వెలుగుబాటు చూసుకోవాలి కాని వాడు మాత్రం ఏం సలహా యిస్తాడు — ఒకవేళ డబ్బేమయినా సర్దుబాటు చేస్తాడని మన్వను కుంటున్నావేమో—అదంతా వట్టిది. అన్న మాట ప్రకారం ప్రకాశం చదువు పూర్తి అయిందాకా ఏదో పంపించాడు కాని ఆ తరువాత మరి మాట్లాడనేలేదు — బోలెడు అప్పు వుంది — తీర్చుకోవాలి అంటాడు. ఉన్నది ఉండగా ఆఫీసులో అప్పు చేసి కారు తీసుకున్నాడు ... వాయిదాల వారీగా, డబ్బు చెల్లించే పద్ధతిలో గవర్నమెంటు ఇళ్లు కట్టటానికి స్కీము తయారవుతోంది, నేనూ ఒక యిల్లు తీసుకోవాలనుకుంటు న్నాను— అంటూ రాశాడుకదా ఆ మధ్య — వాడు వాలుగా అమర్చుకోటం, హాయిగా బతకటం నాకూ సంతోషమే...కాని ఆ

ఆశలూ అనుభవాలూ

అప్పుల్నీ ఖర్చుల్నీ తలుచుకుంటూంటే మాత్రం వెర్రి ఎత్తిపోతోంది— వాళ్లావిడ దంతా దర్జా పద్ధ—అట్టహాసాలూ — ఆడంబరాలూ కావాలి. ఆవిడ మాటలకి వీడూ తాళం వేస్తాడు. ఏ నెల కా నెల ఖర్చు చేసేసుకుని చేతులు దులిపేసుకోటమే తప్ప బ్యాంకిలో ఒక్క పైసా అయినా వుండివుండదు— ఇంక చెల్లాయి పెళ్లికి వాడు సాయం ఏం చేస్తాడు—అడిగి లేదని పించుకోటం నా కిష్టం లేదు—' ఎంత అమాయకుడవురా అన్నట్లు కొడుకు వంక చూస్తూ తన మనస్సులో మాటలు బైట పెట్టింది.

'ప్చ్—ఏమిటో' అనేసి తన గదిలోకి వెళ్లిపోబోతూంటే ఇటు ప్రక్కగదిలోంచి శశి వచ్చింది.

అంతవరకు ఆ గదిలో కూర్చుని తను సంభాషణ అంతా వినేవుంటుందనిపించింది చెల్లెలి మొహంచూస్తూంటే—అంతేకాదు; అప్పటిదాకా తనలో తను ఏడ్చుకుని; అప్పుడే కళ్లు తుడుచుకువచ్చిన లక్ష ణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి ఆపిల్ల మొహంలో. ఆ స్థితిలో చెల్లెల్ని చూస్తూంటే జాలి ముంచుకువచ్చినా, 'దీనికసలు బుద్ధిలేదు— వయస్సులోవున్న కుర్రాడు ఆ ఇంట్లోవున్నాడు అని తెలిసి నప్పుడు స్నేహితురాలిని చూస్తాను అంటూ ఆ యింటికి పదిసార్లు వెళ్లడం ఏమిటి? అంతా కలిసి సినిమాలకి షికార్లకి తిర గడం ఏమిటి—అందరి పళ్లకి ఆశలు చాచటం. తీరా అవి చేజిక్కించుకోలేక పోయానని బాధపడటం అవివేకంకాదా' అని మరో ప్రక్కనుంచి చిరాకు పుట్టుకు వచ్చింది.

'అమ్మా' అంది శశి అపరాధిలా తల వాల్చుకుని.

'నేనంతా విన్నాను — పరిస్థితులన్నీ అర్థం చేసుకున్నాను ... అజ్ఞానంవల్లనో, లోకంపోకడ తెలుసుకోలేకనో ఇన్నాళ్లూ ఓ అర్థంలేని వ్యామోహంలో పడిపోయిన నేను ఇవాళ పదివేలు ఖర్చుచేసి ఈపెళ్లి చెయ్యమని అడగను — ఈ సంబంధమేకాదు మరే మరే సంబంధమూ చేసుకోను... చేతిలో డిగ్రీవుంది ఎక్కడయినావుద్యోగం— దొరక్కపోదు...

తనచేతులలో పెట్టుకుని తిప్పి ఆడిం చిన శశి ఇవాళ పెద్దదై పెన్ని ఖబుర్లు నేర్చింది అనుకుంటూ విస్తుబోతూ విని ఖడిపోయాడు ముకుందం.

'బాగుందమ్మా. బాగుంది' విసుగ్గాంగా అంది సుభద్రమ్మగారు.

'ఇందులో తప్పేముంది–ప్రకాశం అన్న య్యకి కాబోయేభార్య వుద్యోగం చెయ్యటం లేదా — ఇంక పెళ్లిమాట అంటావా, పరి స్థితులు కలిసిరాక అవివాహితులుగా వుండి పోయిన మొగా, ఆడా కూడా అక్కడా అక్కడా వుంటూనే వున్నారు—అందులో నేనొకదాన్ని— ఇందులో వింత ఏమీలేదు.' హఠాత్తుగా కళ్లు తెరచి ఒక్కసారి ప్రపంచాన్ని అంతనీ చూసినట్టు మాట్లాడుతోంది శశి.

ఆహారంలో కొరతలు, ప్రమాదాలు

భారతదేశంలో అసలు ఆహారమే లేక మాడేవారి సంఖ్య చాలా అధికం అన్న సంగతి అందరికీ తెలుసు. ఇక కాస్తోకూస్తో రోజూ తినేవారి ఆహారం నిండుగా ఉంటుందా అంటే అదీ లేదు. సాధారణంగా ఇక్కడ, మన దేశంలో, ఉండే ఆహారకొరతలు ఎటు వంటివి? వాటిని సరిదిద్దడం ఎలా?

నిపుణుల అభిప్రాయాలు ఈ విధంగా ఉన్నాయి—

* వైటమిన్ ఎ సాధారణంగా ఇక్కడి ఆహారాలలో లోపించేది. దీని వల్ల చిన్నపిల్లలలో గుడ్డితనం వచ్చి జీవితాంతం ఉంటుంది. మనదేశంలో గుడ్డివారి సంఖ్య 40 లక్షలు.

* హిమాలయ పర్వతశ్రేణి వెంబడే (కాశ్మీరునుంచి అస్సాందాకా) గొంతు వాపు ఎక్కువ. ఇది ఆహారంలో లోపం వల్ల కలిగే వ్యాధి. తిండిలో 'అయొడిన్' తక్కువ కావడంవల్ల థైరాయిడ్‌గ్లాండ్ దెబ్బ తింటుంది.

*దక్కన్ ప్రాంతాలలో 'పెల్లాగ్రా' అనే మానసికమయిన అస్థిమితం చాలా బాధ కలిగిస్తూ ఉంటుంది. ఇది చోళ్లు తినటంవల్ల వచ్చే జబ్బు.

* దేశప్రజల ఆహారంలో పిండి పదార్థాలే ఎక్కువ. తగినన్ని మాంస కృత్తులని ఇచ్చే ఆహారాలు లేవు.

* కొన్ని రకాల గింజలు మంచి ఆహార పదార్థాలు. కాని వాటిని 'అశ్రద్ధ' చేస్తున్నాము—ఉదాహర ణకి; వెదురుగింజలు, సూర్యకాంతం పువ్వు గింజలు వగైరా.

* వేరుశనగ; పాలు మంచి ఆహార పదార్థాలు; జొన్న, పెసలు, నువ్వులు సరయిన మోతాదులో వీటితో కలిపి తింటే మంచిది.

* 'కేసరిదాల్' అనే పప్పుదినుసు వల్ల పక్షవాతం వస్తుంది. ఈ పప్పు లోని విషాన్ని విరక్కొట్టాలంటే పప్పుని ఉడకపెట్టి నీరు పారెయ్యాలి.

ఈ విషయాలని గురించి అధికంగా పరిశోధన ప్రభుత్వ సంస్థలలో ముఖ్యంగా హైదరాబాదులో జరుగు తోంది. (ఒ. వి.)

'వాళ్ళ వేదాంతం—పెళ్ళికి ముందు తొందరపడి అనుకుంటాం. తొందరపడి చూసు కుంటాం—వీళ్ళు కట్నం అడిగారని అసలు పెళ్ళే మానేసుకుంటావా—మనకి తగిన వాడెవడో దొరక్కపోడు' నిరాశలోంచి పుట్టుకువచ్చిన చిరాకు మిళితమై వుంది ఆవిడ గొంతులో—తల్లి మాటలని విని పించుకోనట్లే లోపలికి వెళ్ళిపోయింది శశి—ఆ సమయంలో ఆ సంభాషణని మరింత పొడిగించటం భావ్యంకాదని తన గదిలోకి వెళ్ళిపోయాడు ముకుందం—కాని, అతని మనస్సు కాస్తకూడా స్థిమితంగా లేదు—ఈ వ్యవహారం ఇంతటితో ముగిసి పోయింది అని పూరుకో బుద్ధికావటం లేదు—ఊరుకోక ఏంచెయ్యాలో అంత కన్నా తెలియటంలేదు...'తండ్రిని ఎది రించలేనివాడివి అమాయకురాలైన నా చెల్లె లిలో ఆశలు ఎందుకు రేకెత్తించావు అని సారథిని పట్టుకుని నాలుగూ అడిగేద్దా మనిపించింది— "బాగుంది వరస...నేనూ మా చెల్లాయి ఇక్కడికీ అక్కడికీ వెళ్తాంటే మీ చెల్లాయే మా వెంట పడింది. ఆడపిల్లకి లేనిభయం మధ్యన నాకెందుకని నేనూ పూరుకున్నాను—అయినా నేనెప్పుడూ మీ చెల్లాయితో ప్రేమపాశాలు వల్లెవేయనూ లేదు పెళ్ళి చేసుకుంటానని అననూ లేదు—మీరూ మీ చెల్లాయీ ఏవేవో పూహించుకొని నేరం మామీద వేస్తారేమిటి' అని అతను ముక్కుమీద గుద్దినట్లు సమాధానం చెప్తేనో అనిపించింది మళ్ళీ—

'ఛీ. దీనికసలు బుద్ధిలేదు—దానికే ఏమిటి నాకూ, అమ్మకీ ఎవ్వరికీ లేదు.' అనుకున్నాడు చిరాగ్గా...అంతలో మరో ఆలోచన—అసలిప్పుడేమయిందని నేనింత ఇదవుతున్నాను. అమ్మ చెప్పినట్లు మాకు తగినవాడెవడో దొరక్కపోడు అనిపించేది—

అవతల గదిలో దిగులుగా కూర్చున్న సుభద్రమ్మగారికికూడ ముకుందానికి వచ్చిన ఆలోచనలన్నీ వచ్చాయి—పరిష్కారం మాత్రం ఇద్దరికీ తోచలేదు.

* * *

'శశి పుత్తరం వ్రాసిందండీ' నవ్వుతూ వచ్చి చెప్పింది యశోద అత్తగారితో.

'పోనీలే ఇప్పటికయినా జ్ఞాపకం వచ్చాం మనం' నిష్ఠూరంగా అనబోయినా ఆ మాటల్లో అభిమానమే తొంగిచూసింది.

పెళ్ళికాగానే కొత్త దంపతులు సారథి శశి హనీమూన్‌కి బయలుదేరి వెళ్ళి పోయారు — రెండురోజులకో పుత్తరం వ్రాస్తాను అని తల్లికి మాటయిచ్చి బయలుదేరిన శశి మద్రాసు చేరుకోగానే ఓ కార్డుముక్క రాసిపడేసింది అంతే—ఆ తరువాత వారం దాటిపోయినా మరే ఖబురూ లేదు.

'ఏమిటి వీళ్ళు ఏమయిపోయారు' అని సుభద్రమ్మగారు మధ్యమధ్య భయపడు తూంటే, 'ఏమీ అయిపోరు — హాయిగా అన్ని ప్రదేశాలు చూస్తూ వుంటారు. వాళ్ళకిప్పుడు మనం ఎవరమూ గుర్తు రాము — పోనీలే మరో వారం పదిరోజులు తిరగనీ ఆ తరువాత నిలాగా రాక తప్పదు' అనేవాడు ముకుందం...

పెళ్ళిఅయిన మర్నాడే సారథికి వుద్యో గానికి ఆర్డరు వచ్చింది — అందరూ శశి అదృష్టం పొగడేవారే... తన సంతోషాన్ని వట్టిమాటలతో చెప్పుకుని తృప్తిపడక, ఉద్యోగంలో చేరేలోపున హనీమూన్ పూర్తి చేసుకువద్దామని బయలుదేరాడు సారథి...

'మైసూరునించి వ్రాసింది—ఆ చుట్టు పట్ల చూడాల్సినవన్నీ కూడ చూసి నాలు గైదు రోజుల్లో బయలుదేరి వస్తారుట' అంది యశోద.

'ఇంక వచ్చేస్తారన్నమాట — అయినా ఇంతలో మహా అయితే నాలుగురోజు లుంటుందేమో మనింట్లో— తనతోపాటు తీసుకుపోతాననేలాగే వున్నాడతను' అని దిగులు వెళ్ళబోసుకుంటున్న అత్తగారితో,

'అతను అనకపోయినా మీ అమ్మాయే ప్రయాణం అవుతుంది' అంది యశోద నవ్వుతూ.

'పోనీలే—ఎక్కడో అక్కడ వాళ్ళు సుఖంగావుంటే అంతే చాలు... పూ...... ఇంకెక్కడ్నించీ లేవా పుత్తరాలు.'

'వదినగారి దగ్గరనుంచిట్లూ ఓ కవరు వచ్చింది—నేను చూడలేదు—వారు చదువు తున్నారు'

గతుక్కుమంది సుభద్రమ్మగారు — అంతదాకా ఆవిడ మొహంమీద ఆవరించు కున్న సంతోషం మాయమయి నల్లటి మబ్బుతెర కప్పేసినట్లయిపోయింది. 'మళ్ళీ ఏం రాసింది బాబూ ఇది—దాని మొగుడు ఆ వుద్యోగం మానుకుని కూర్చోటం కాదు కాని ఇక్కడ మీకూ పూపిరి సలపటం లేదు. ఇంక వీడికి చెప్పటం నా వల్లకాదు ఈ ఇంటి ఖర్చుకోసం ఆ షాపులో కూడ అప్పుచేశారు—ఇంకా ఏ మొహం పెట్టు కుని దానికి డబ్బు గుమ్మరించమని చెప్తాను నేను...'

'అమ్మా—బావకి వుద్యోగం దొరికిందట శకుంతల వ్రాసింది.' సంతోషంగా వచ్చాడు ముకుందం.

సుభద్రమ్మగారి కళ్ళు ఆనందంతో మెరిశాయి— దిగులు తీరిపోయి నిశ్చింతగా పూపిరి పీల్చుకుంది.

'నిజంగానా—పోనీబాబూ—ఇంక దాని కష్టాలూ మనకష్టాలుకూడ గట్టెక్కినట్లే. ఇన్నాళ్ళూ దానిదగ్గరనుంచి పుత్తరం వస్తుంది అంటేనే భయం పట్టుకుంది నాకు—ఏదో — ఈ వుద్యోగంలోనయినా కుదురుగావుండి వాళ్ళ బ్రతుకు వాళ్ళు బ్రతుకుతే చాలు.'

(ఇంకా ఉంది)

రచయిత(త్రు)లకి మనవి

కొందరు పాఠకులు ఆంధ్ర సచిత్ర వారపత్రికలో పడే రచనలు చేసినవారి చిరునామా కోసం రాస్తూ ఉంటారు. ఈ సమాచారం రచయిత(త్రు)ల అనుమతి లేనిదే తెలుపటం వీలుకాదు. కాబట్టి తమ చిరునామా ప్రచురణకి అభ్యంతరంలేని రచయిత(త్రు)లందరూ తమ వ్రాత ప్రతుల మీద ఆ విధంగా పేర్కొంటే బాగుంటుంది. (సం)

పై ప్రకటన దృష్ట్యా ఎట్టి పరిస్థితులలోనూ రచయిత(త్రు)ల చిరునామాకోసే ఉత్తరాలకి సమా ధానం ఇవ్వటం జరగదు. —సం.

వారఫలం

31-10-1969 శుక్రవారం మొదలు
6-11-1969 గురువారం వరకు

మేషం: ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరుతాయి. పాటివారిలో గౌరవం లభిస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగా ఉంటాయి. వారం ఆఖరులో వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

వృషభం: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగా ఉంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు సులువుగా నెరవేరుతాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది.

స్త్రీలకు:— సంతోషకరమైన వార్తలను వింటారు. విలాస వస్తువులు కొంటారు.

మిధునం: భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగా ఉంటాయి. వ్యాపారంలో అనుకూల వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

కర్కాటకం: వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యా వైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధు మిత్రులను కల్సుకొంటారు.

సింహం: వ్యాపారంలో ఎవరినీ విశేషంగా నమ్మడం తగదు. మీ తాలూకు వస్తువులు పోయే ప్రమాదం ఉంది. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం ఆఖరులో వృత్తిలో ఆదాయం బాగా ఉంటుంది. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

స్త్రీలకు:— అధిక వ్యయం జరుగుతుంది. అలంకార వస్తువులు కొంటారు.

కన్య: వ్యాపారంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహిత్యకళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. వారం ఆఖరులో ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది.

స్త్రీలకు:— సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి. దైవకార్యాలు నెరవేరుతాయి.

తుల: అన్ని వ్యవహారాల్లోనూ గౌరవ ప్రాబల్యాలు బాగా ఉంటాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలు అనుకూలంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వ్యాపారంలో నూతనావకాశాలు లాభించగలవు.

స్త్రీలకు:— బంధువులకు సహాయం చేస్తారు. నూతన విషయాలను తెల్సుకొంటారు.

వృశ్చికం: వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పాటివారిలో గౌరవం బాగా ఉంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

స్త్రీలకు:— వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. దైవకార్యాలు నెరవేరుతాయి.

ధనుస్సు: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో ముఖ్యమైన పనుల స్వయంగా చూడడం మంచిది. ఆందోళన కలుగుతుంది. వారం ఆఖరులో వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

మకరం: ప్రయత్నించిన ప్రతిపనీ సులువుగా నెరవేరుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. వారం ఆఖరులో వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. అధిక వ్యయం జరుగుతుంది.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉండదు. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

కుంభం: వ్యాపారంలో పాటివారితో పోటీ పెరగుతుంది. ప్రయాణాలు కొంచెం శ్రమమీద ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. వారం ఆఖరులో భాగస్వాములతో కలిసిచేసే వ్యాపారాలు బాగా ఉంటాయి. ఆర్థిక వ్యవహారాలు బాగా ఉంటాయి.

స్త్రీలకు:— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. దైవకార్యాలు నెరవేరుతాయి

మీనం: వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. పాటివారితో మాటపట్టింపులు తగవు. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఉద్యోగంలో ఇతరుల నిమిత్తం శ్రమకు గురి కాగలరు.

స్త్రీలకు:— ఆరోగ్యం బాగా ఉంటుంది. ఆడంబరం కోసం వ్యయం చేస్తారు.

—మహేష్



శుభోదయమ్ముతో
విశిష్ట జీవితము
పనిపాటలతో అవశ్య భోగ్యము
రుచిసంపద అపూర్వమది
ఘుమఘుమల గుబాళింపు
A-1 డస్ట్‌ను వాడండీ
డబ్బులు ఆదా చేస్తుంది!
Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్యాకెట్టుకు హెచ్చు కప్పుల మంచి టీ
BB 5379

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

వి. మ. ల, బరంపురం

మీకు మేం జ్ఞాపకం ఉన్నామా?...

హల్లో ఫ్రెండ్స్! నేనొకసారి స్నేహం చేసిన వారిని మరిచిపోను.. ఎలా ఉన్నారు? ఈసారి మీ పూరు తప్పక వస్తానులెండి.

సి. హెచ్. ఎస్. ఎమ్. బావులుపాడ

చంద్రునిలో అనేక గోతులున్నాయికదా; మరి స్త్రీల ముఖం కవులు చంద్రబింబంతో పోలుస్తారెందుకండీ?

చందమామలో అలా గోతులున్నాయని మానవుడక్కడ కాలూనాక కదా తెలిసింది? ఇకపై అలా వర్ణించరేమో మన కవి కుమారులు. చందమామ సృష్టించిన రసవత్తర ఊహాజగత్తుని కాస్తా ఆర్మ్ స్ట్రాంగ్ ఊఫ్ న ఊదేశాడు. అన్యాయం!

వై. ఎన్. ఆర్. పెద్దపల్లి

ఏమండీ మానవుడు అప్పుడప్పుడు రాక్షసుడుగా మారిపోతాడు కారణం ఏమిటి?

పొరపాటు. అప్పుడప్పుడే మానవుడవుతున్నాడు అనాలి, యిప్పుడు దేశంలో కానవస్తున్న అల్లకల్లోలం చూసి.

ఎల్. వి. ఎమ్ నూజివీడు

భర్తను లొంగదీసుకోవడం ఎలా? అన్న వ్యాసాన్ని భార్యలే చదువుతున్నారని గ్యారంటీ ఏమిటి?

అయ్యో వెర్రి తండ్రీ! ఎవరు తెలుగు చదవడం నేర్పారు నీకు?.. భర్తలు చదవాలనేగా వ్రాయడం!

పి ఆర్. ఎమ్, తిరుపతి

మేం మొత్తం పదముగ్గురు తోబుట్టువులం ఎవరైనా అడిగినప్పుడు యీ సంగతే చెపితే ముఖంమీదే నవ్వుతారు.

'మేం పదముగ్గురం అని చెప్పడం ఎందుకు? నా కింతమంది అక్కలూ, ఇంతమంది తమ్ముళ్ళూ అని చెప్తే సరి.

బి. ఎస్, గాండ్లపాలెం

ఒక స్త్రీ తప్పుచేస్తే లోకం నిజానిజాలు తెలిసికొనకుండా ఇదిగో పులి అంటే అదిగో తోక అంటారు. అదే తప్పు పురుషుడు చేస్తే అతనికేం మగ మహారాజు అంటుంది పాడులోకం. దీని ఆంతర్యమేమిటో.

ఏం లేదు ఆడది సంఘంలో తన స్థానం దక్కించుకున్నంతకాలమే గౌరవింపబడుతుందని చెప్పడమే—తప్పు ఎవరు చేసినా అనుభవించక తప్పదన్నదికూడా సత్యమే— ఆ అనుభవించే విధానంలో స్త్రీ పురుషులకి తేడా ఉంటుందేమోగాని పాపఫలితం అనుభవించడానికి అంతా, సమానులే. లోకం పాపం... వాకైకూస్తుందని తెలిసీ గుడ్డిగా ప్రవర్తించడం తప్పు.

ఎన్. పి, జగిత్యాల

పితృవాక్య పరిపాలకుడు ఏకపత్నీ వ్రతుడు ధర్మాచరణుడు అయిన శ్రీరాముడు గొప్పవాడా? లేక ధర్మసంస్థాపనా పరాయణుడు బహుభార్యా భోగలోలుడు అయిన శ్రీ కృష్ణుడు గొప్పవాడా?

ఆధునికులకి కృష్ణుడు గొప్ప వాడుగా తోస్తాడు, సన్నిహితుడుగా కనిపిస్తాడు.

పురుషుని తప్పిదానికి దోషం చూపించలేదు భగవంతుడు. కాని స్త్రీ తప్పిదానికి దోషం అంట కడుతున్నాడు.

ఎక్కడ?—అయినా భగవంతుడు—స్త్రీయా పురుషుడా? ఎవరు చెప్పకలరండీ పేరాజగరూ.

పరమేశ్వరుని మెప్పించడంతేలికేగానిపడతినిమెప్పించడంకష్టం అంటారుపెద్దలు.

పరమేశ్వరుని మెప్పించడానికి యజ్ఞయాగాలు చేసే యీ పెద్దలు పడతిపట్ల సామభావంతో ప్రవర్తించలేరు అటువంటి పెద్దల మాటలు పట్టుక వేలాడితే ఎలా మీ యువతరం.

మతం కులం మారినంత మాత్రాన మనిషి వ్యక్తిత్వం మారుతుందా?

మారదు. మారకూడదు కూడా.

ఉమ్మడి కుటుంబంలో సహజీవనం లోపించినప్పుడు విడిపోయి ఉండడం మంచిదంటారా?

కొట్లాడుకుంటూ కలిసి ఉండేకంటే స్నేహంగ ఉంటూ విడిగా ఉండడమే మేలు. ఎప్పుడూ ఎడబాటు అభిమానాన్ని పెంచుతుంది.

మనలో మనమాట. మీది విచిత్ర కుటుంబమా! ఆదర్శ కుటుంబమా?

మాది చక్కని కుటుంబం.

ఎమ్. ఆర్. ఆర్. జగిత్యాల

హిందువులు పంచాంగాన్ని ఎంతవరకు నమ్మవచ్చు. మీరు నమ్ముతారా?

నమ్మినంత దాకా నమ్మనచ్చు. నా కంత పట్టింపు లేదు.

జి. ఎస్. ఆర్, కొత్తగూడెం

ఒక వ్యక్తి అందవిహీనుడైన ఆ వ్యక్తికుండే కోరికలూ ఆశలు ఆశయాలుగూడా అందవిహీనం అయిఉంటాయా?

మంచివారే. గేదె నల్లనైతే పాలు నల్లగా ఉంటాయా?

నేటి నవీన చలనచిత్రములలో వనితల వస్త్రాలంకరణపై మీ అభిప్రాయం?

మీరు గమనించారో లేదో— సినిమాల్లో కూడా చెడిపోయినవాళ్లే అసభ్యవస్త్రాలు ధరిస్తారు. మంచి వాళ్లెప్పుడూ సభ్య వస్త్రధారణ చేస్తారు. అంచేత మనం ఏం అంటాం చెప్పండి?

డి. కె ఆర్, హైద్రాబాదు

కధకు కధానికకు, నవలకు నవలికకు గల బేధమేమిటి?

ఏ కుటుంబరావుగారినో అడగాలిసార్ ఇలాంటివి.

ఎ వి. జె పి, భీమవరం

శ్రీ కృష్ణుడు నల్లనివాడని పురాణాలు చెప్తుంటాయి. కాని మన సినిమాల్లో శ్రీ కృష్ణుని నల్లగా చూపరెందుకు?

ఏ హీరో ఒప్పుకుంటాడండీ మసి పూసుకుని తయారవడానికి.

జి, ఎస్. పి, జగిత్యాల

నాదగ్గిర కధావస్తుఉంది. ఉట్టిది కాదు. పచ్చిదికాదు. జరిగిన కథ.

డేంజరు— జరిగిన కథ రాస్తే వీపుకి ముప్పు.

పి. ఎస్. ఎమ్, చిక్కోలి

ధనలక్ష్మి, దోపిడీదార్లు, మోసగాండ్ల దగ్గిరే ఎక్కువ చేరుతుంది. ఎందుచేత?

లోభి దగ్గిర చేరితే పాతుకు పోతుంది. లేమిలో వాణ్ణి చేరితే ఎంత చేర్చినా చాలదు. ఉన్నవాడిదగ్గిరే దాని విలువకు ఫలితం దక్కుతుంది.

ఎస్. ఎ. ఎస్, అల్వాన్‌పల్లి


ఆధునిక సాహిత్యలోకానికి చీడపురుగులెవరయ్యా?

సహృదయత ప్రదర్శించలేని విమర్శకులు అసూయతో నిజానిజాల జోలికి పోకుండా అభాండాలు వేసే అందరూ...కొత్త చిగుళ్ళు తొడిగే సాహితీలతకు పట్టిన చీడలే.

కె కె ఆర్, కాకినాడ

ఏదిమంచి? ఏదిచెడు?

ఆరోగ్యం మంచి! రోగం చెడు!!


శ్రీ విఠల్ కంబైన్స్
అగ్నివీరుడు
బి. విఠలాచార్య
బి. వి. శ్రీనివాస్
VIJAYA

లోన్నీ గార్డన్ ఆధునిక నృత్య ప్రదర్శన

ఎంత అస్పష్టంగా గీస్తే అంత మహత్తర కళా ఖండంగాను, ఎంత అర్థం కాకపోతే అంత గొప్ప కవిత్వంగాను చలామణి అవుతున్న రోజులివి. కళాఖండాన్ని దాని సృష్టికర్తే వివరించలేక పోతున్నాడు. తన కవిత్వానికి మీరే అర్థాలు చెప్పుకోండని దాటుకు పోతున్నాడు భావకవి! అలాగే నృత్యం కూడా మరీ ఆధునాతనంగా మారిపోవడం ఇప్పుడు కళ్లారా చూస్తున్నాం. చివరికి, కళలు ఆనందించడానికి పోయి అయోమయంగా తయారయి పోతున్నాయి. ఇలాంటిదాన్నే పురోగమనమూ అంటున్నారు. అర్థం కాని వారిని, లేదా అర్థమైనట్టు నటించలేనివారిని నాజెమ్మలుగా కొట్టి పారేస్తున్నారు. ఇదీ ఇప్పటి మన కళా ప్రపంచం!

అమెరికన్ కల్చరల్ సెంటర్‌లో ఈ మధ్య ఒక ఆధునాతన నాట్య ప్రదర్శన జరిగింది. దని పేరు 'సీజన్స్ ఫ్రమ్ దిస్ హార్ట్' మోడర్న్ డాన్సర్ పేరు లోన్నీ జె. గార్డన్. ఈయన అమెరికాలో పేరెన్నిక కన్న డాన్సరట. ఈయన గురించిన ప్రశంసా వాక్యాలని విన్నప్పుడు చాలా గొప్ప డాన్సర్‌గానే కనిపించాడు. లోన్నీ గార్డన్ డాన్సరే కాకుండా మంచి చిత్రకారుడు కూడానట. ప్రదర్శన చూస్తుంటే అలానే అనిపించింది.

కుర్చీల మధ్య అందంగా అమర్చిన రబ్బరు బెలూన్లు ఆడిటోరియంని శోభాయమానం చేస్తూ వున్నాయి. ప్రేక్షకులు బెలూన్లతో ఆడుకుంటున్న సమయంలో ఏమూలనుంచో ఒక పిచ్చి కేక వినిపించింది. అంతా వులిక్కిపడి అటు చూశారు.

ఎవరతను? పిచ్చివాడా? అమెరికన్ కల్చరల్ సెంటర్ లోనే? అసంభవం. వేషధారణచూసి అతను లోన్నీ గార్డన్ అయివుంటాడనుకున్నా. అతని చేతులో ఒక 'ట్రే' వుంది. అందులో తెల్ల కాయితాల దస్తా ఒకటుంది. కొన్ని కాయితాలు చూసి వుండలు చుట్టివున్నాయి. మరో 'గమ్డ్ టేప్' (ప్లాస్టిక్‌ది) వుంది. అతను కాయితం వుండల్ని ప్రేక్షకుల మీదికి విసురుతూ, తెల్ల కాయితాల్ని విరజిమ్ముతూ—'కాచ్, టేక్, హిట్, కిక్, ఫాల్, త్రో, పుష్' అంటూ అరుస్తూ ప్రేక్షకుల్లోకి వచ్చేశాడు.

అంతేకాదు. ఇష్టం వచ్చిన చోట కూర్చుంటూ (ప్రేక్షకుల భుజాలని కూడా విడిచిపెట్టకుండా) మధ్య ఖాళీ ప్రదేశంలో దొర్లుతూ రకరకాల పోజుల్లో కుప్పిగంతులేస్తూ వీర విహారం చేయసాగడు. అకస్మాత్తుగా వచ్చి బెలూన్లని పగల గొట్ట సాగాడు.

అప్పటికే ప్రేక్షకులు కొంత భయపడి పోయారు. కుర్చీల్లో లేచి పక్కకి తప్పుకో సాగారు. చివరి ఆయుధంగా 'గమ్డ్ టేప్'ని తీశాడతను. అది అందరికీ చుట్ట బెడుతూ (ఆడవాళ్ల నడుములతో సహా) దానితో కట్టి పడేశాడు. కొందరు పారిపోబోతుంటె వారిని కూడా పట్టుకుని కట్టి వేయడం జరిగింది. చివరికి స్టేజివేదికి వెళ్లి తాను ఆ టేప్‌ని చుట్టబెట్టుకుని కదలలేని స్థితిలో దొర్లుకుంటూ తెరలోపలికి వెళ్లిపోయాడు.

ఇది అతని ప్రోగ్రాంలో మొట్టమొదటి నృత్య అంశం! అధునాతన నృత్య ప్రదర్శనలో ఒక ప్రధానాంశం! తక్కినవి కూడా పూర్తిగా చూసిన తర్వాత ఇది నృత్య ప్రదర్శన అనిపించలేదు. ఒకరకమైన ప్రదర్శన (ఎగ్జిబిషన్) అనిపించింది. కండరాల బలప్రదర్శనలా అనిపించింది. (లోన్నీ గార్డన్ కండరాలు ప్రదర్శించగల బలవంతుడుగా కనిపించడు!)

ప్రదర్శన ఏమైనా కానివ్వండి, ప్రదర్శన ఇచ్చేవాడికి ప్రేక్షకుల ఏకాగ్రత కావాలి. అందుకు మన మోళీసాయిబులు తప్పితే మిగతా ఏ ప్రోగ్రాములకీ శ్రద్ధ తీసుకున్నట్టు కనిపించదు. ఇదిగో, ఇక్కడ ఈ అమెరికన్ డాన్సర్ ప్రేక్షకుల ఏకాగ్రతని పూర్తిగా సంపాయించుకున్నాడు. ప్రదర్శన మొదట్లో ప్రేక్షకుల నందర్నీ ఒకరకమైన 'జాలీమూడ్'లో పెట్టేశాడు. ఇది ప్రదర్శనకి అతి ముఖ్యమైన విషయంగానే తోచింది.

ఇందులో 'గొంగళిపురుగు అరుపు' ఒక అంశం. బ్యాటరీ బల్బుల సాయంతో అతని అభినయం ఇది. ఈ అభినయం అడిటోరియంలో జరగలేదు. బయట చీకటి ప్రదేశంలో జరిగింది. అలానే తర్వాతి అంశంకూడా బయటనే జరిగింది. ఈ రెండు అంశాలకీ అడిటోరియం పనికిరాదు! ప్రేక్షకులంతా అతన్ని అనుసరించి కుర్చీలను విడిచి పెట్టేశారు!

లోన్నీ గార్డెన్ నృత్యాన్ని (ముందే) చలన చిత్రీకరించారు. దాన్ని ప్రదర్శిస్తున్నప్పుడు ప్రతి రూపంగా అతను అభినయం! (?) చేశాడు. (ఇక్కడ మన యోగాసనాలు జ్ఞాపకంవస్తాయి.)

లోన్నీ గార్డెన్ అభినయానికి అతనే శాస్త్రాన్ని తయారు చేసుకున్నాడో లేక శాస్త్రీయంగానే అతను అభినయించాడో తెలియదుగాని ఒక పద్ధతి అంటూవున్నట్టు కనిపించలేదు. మరీస్వభావసిద్ధంగా చేసినందువల్ల అలా అనిపించిందేమో మరి! కొంచెం పరిశీలనగా చూసినప్పుడు కొంత 'టైమ్‌సెన్సు' వున్నట్టుగానే అనిపించింది. అతని అభినయానికి తగ్గట్టుగానే సంగీతం కూడా కూర్చబడింది.

మొత్తం మీద లోన్నీ గార్డన్ గంటన్నర కార్యక్రమంలోనూ ఒకరకమైన 'ఫీలింగ్స్'ని హృదయంలోని ఆవేదనని మోడర్న్‌గా బహిర్గతం చెయ్యాలని తంటాలు పడినట్టు కనిపిస్తుంది.



లోన్నీ గార్డన్—ఒక భంగిమ.

లోన్నీ గార్డన్ అమెరికన్ యువకుడు. అక్కడ తగినంత సాంకేతిక సంపత్తి వుంది. దానిని నృత్య రీతులకు బాగా జోడించుకున్నాడు. నృత్యంలో చిత్రకళని పిండినా, మోడర్న్ ఆర్ట్‌లో మోడర్న్ డాన్సుని వడగట్టినా, లేదా రెంటినీ మిశ్రమం చేసి యిచ్చినా పుచ్చుకోగల 'పురోగమనం' ఆ ప్రజలకుంది. మనమింక అంతదాకా ఎదగలేదు. ఎదిగినా, ఈరకం నృత్యాన్ని ఎంతవరకుచేసి, చూసి ఆనందించగలమో చెప్పలేము! మనది భారతదేశం. జైహింద్!

—సికరాజు

ఆవీ-ఇవీ...

జంతువులలో వలే మానవులలో కూడా ఆకర్షణీయమయిన వాటిని చూసినప్పుడు కంటి పాపలు వెడల్పు అవుతాయనీ, ఈ వెడల్పు అవటాన్ని కొలవవచ్చుననీ చికాగో విశ్వవిద్యాలయం మనశ్శాస్త్ర శాఖకి చెందిన డా. ఎక్‌హర్ట్ హెస్ నిరూపించారు. వీరు 'ఐ కెమెరా' అనే యంత్రం ఒకదానిని నిర్మించి కంటిపాపలలో మార్పులని కొలవ గలిగారు.

ఈ యంత్రాన్ని అక్టోబరు 9 వ తేదీన మదరాసు క్లారియన్ మెక్‌కాన్ కంపెని మానేజర్ శ్రీ ఎస్. వి. రమణయ్యగారు ప్రదర్శించే ఏర్పాట్లు చేశారు. వ్యాపార రంగంలో ఇది ఎంత ప్రయోజనకరంగా ఉంటుందో శ్రీయుతులు లార్‌బరెస్టియర్, మనోరంజన్ దర్మాలు వివరించి చెప్పారు. (ఐ. వి.)

దాచుకున్న సొత్తు దొంగలపాలైనందున ఆత్మాహుతి

ఒక ఆలయం నిర్మించడానికి తాను కష్టపడి సంపాదించి దాచుకున్న సొమ్ము దొంగలపాలై పోయినందుకు లక్నోలో 62 ఏళ్ళ సాధు చితి పేర్చుకుని అందులోపడి ఆత్మాహుతి చేసుకున్నాడట—పసిపిల్లలను, ఆడవారిని, వృద్ధులను, కళాకారులను, శరణార్థులను—వారికి సంబంధించిన ఆస్తిపాస్తులను ముట్టుకోకూడదని పూర్వం దోపిడీదారులకే నీతి నియమాలు వుండేవట.

*　　*　　*

మెహిసివాలో ఒక పల్లెకు పాయిఖానాలో ఒక హరిజనుడి శవం దొరికిందట. కాలి చనిపోయిన యీ దేహం అక్కడికి ఎలా వచ్చింది, అక్కడే ఆకాండ జరిగిందా, ఇది హత్యా! ఆత్మహత్యా అనే విషయాలు తేల్చడానికి తత్సంబంధమైన శాఖ తీవ్ర ప్రయత్నంలో వుందట.



అనుమానం-నమ్మకం-పగ-హత్య

కోవన్‌దల్‌కి చెందిన సెరువమాళ్ అనే అతను, అతని భార్య లక్ష్మి వందివాష్‌లో కూరగాయల వ్యాపారంచేసి నష్టపోయి, తిరిగి సొంతవూరు చేరారట. అయితే సెరువమాళ్ కి తన భార్య శీలంమీద అనుమానం వచ్చి, అది నమ్మకంగా మారి పగగా రూపొందిందట. ఇలా కూర్చుంటే ఎలా... యింకో వూరుకు వెళ్ళి వ్యాపారం చేదాం పద అని భార్యను తీసుకుని బయలుదేరి, కొన్నెపుట్టు అనేచోట ఆమెను హత్యచేసి పారిపోయాడట—ఈతడు భార్యను చంపిన భర్త.



హత్య-అనుమానం

నాగపూర్‌కి చెందిన గంగోబామైదాన్ ప్రాంతంలో ఒకయింట్లో 60 ఏళ్ళ వృద్ధురాలిని, ఆమె ముగ్గురు మనుమలునూ ఎవరో నిర్దాక్షిణ్యంగా పొడచి చంపేశారట. పోలీసు యీ సందర్భంలో అనుమానం పై ఆ వృద్ధురాలి కొడుకును పట్టుకున్నది.

కొడుకుని చంపిన తండ్రి

గుడియాతానికి చెందిన సుట్టుగుండ అనే వూళ్ళో 20 ఏళ్ళ మార్గబంధు అనే కుర్రాడు తన తండ్రి వెంకటప్పనాయుడువేసే ఖర్చుకు అస్తమానూ విసుక్కుని తండ్రితో పోట్లాడేవాడట. ఒకనాడు మార్గబంధు బజారునుంచి బెల్లంతెచ్చి యింట్లో పెట్టేసరికి అతని తండ్రి రవ్వంత ముక్క తుంచి, కాఫీ గ్లాసులో వడేసుకున్నాడట. దాంతో మార్గబంధుకు కోపం వచ్చి చెప్పుతో కొట్టేవాడు లేకపోతేసరి అన్నాడట. తనని అంత మాట—కేవలం కడుపున పుట్టిన (?) కొడుకు అనేసరికి ఆవేశం పట్టలేని వెంకటప్పనాయుడు మార్గబంధును కాల్చి చంపేశాడట—యీతడు కొడుకును చంపిన తండ్రి.

*　　*　　*

చిత్తూరుజిల్లాకు చెందిన నరసింగపట్టణంలో ఒక లాయరుగారి భార్య శేషారత్నాన్ని ఎవరో కత్తితో పొడిచి చంపి, వారి పిల్లల్ని (ఇద్దరు కొడుకులు ఒక కూతురు) గాయపరచి, లాయర్ వెంకటరత్నంగారి చేతివేళ్ళను నరికి పారిపోయారట., ఇంత దారుణమైన హత్య హింసాకాండలు చేయడానికి కారణాన్ని: కారకుల్ని అన్వేషిస్తున్నారు.

మామని చంపిన అల్లుడు


వాలాజిపేటకు చేరిన ముంగిలేరి అనే వూరుకు చెందిన కణ్ణాభిరన్ అనే 23 ఏళ్ళ అతను కూలి పని చేసుకునేవాడట. తనతో అదేచోట పని చేస్తున్న తన మామగారు మార్కండన్‌తో మాటా మాటావచ్చి అది ఘర్షణగా మారడంతో కణ్ణాభిరన్ తన చేతిలోవున్న గునపంతో మామగారిని కొట్టి చంపేశాడట. ఈతడు మామను చంపిన అల్లుడు.

కాటకం!

జాలూర్ జిల్లాలో సుమారు 200 గ్రామాల జనులు తమ తమ యిళ్ళు వదలి వలసపోతున్నారట. దీనికి కారణం కాటకమే. పోయిన సంవత్సరం చనిపోయిన లక్ష పశువులేగాక, యీ ఏడు 30 వేల పశువులు చనిపోయాయట. గప్‌చంద్‌భిషోని అనే అతను 8 కిలోల రేషను గోధుమలకోసం తన మేనల్లుణ్ణి చంపేశాడట. దావాల్‌కి చెందిన బలాయ్‌సింగ్ అనే అతను ఉద్యోగంలేక, కుటుంబాన్ని పోషించలేక వేరే గత్యంతరంలేక ఆత్మహత్య చేసుకున్నాడట.

పసిగుడ్డుని పొట్టని పెట్టుకున్న కోడి!

పాంచమహాల్ జిల్లాకు చెందిన కక్‌హారా అనేచోట ఆరుబయట పడుకోబెట్టిన ఏడాది పసిగుడ్డును కోడి పొట్టన పెట్టుకుందట. ఆరుబయట పడుకునివున్న ఆ పసిగుడ్డు తలమీద కోడి తన ముక్కుతో బొక్క పొడిచిందట. దాంతో నెత్తురు వరదలై, ఆ పసిగుడ్డు చనిపోయిందట—పాపం!




అన్యాయ మహోదరం

కార్టూను గేయాలు

* శిశిర *

(గత సంచిక తరువాయి)

24. ప్రబంధాలు కతికి ఏదా
శిలచెక్కిన తెలుగు పలుకు
జానపదీయ కావ్యసుధా
ధారగ్రోలి ముద్దులొలుకు.




V



26. చలంగారి అడుగు జాడ
ముద్దుపళని కొంగు నీడ
హేమలతిక బరి తెగింపు
కథలలోన వైను కంపు

(ఇంకా ఉంది)




25. దిసిమొల కవిరాజరాజు
తెల్లరకును గ్రంథాలు లాజు
లోకనిండమీద మోజు >
భావా స్పష్టత రివాజు.

ఒకవారం విపరీతం

గుజరాత్‌కి చెందిన మెహసానాలో ఒక యింటికి నిప్పుపెట్టి ఆ కుటుంబానికి చెందిన ఆరుగురాళ్ళని చనిపోయేలా, నిప్పెట్టినవారు కసితీరా చేశారట. ఇంట్లోంచి ఒక ఆడమనిషి, మగమనిషి పారిపోయి వస్తే, మగమనిషిని వెంటబడి బాది చంపేశారట. ఆడమనిషిని పెక్కు గాయాలతో ఆసుపత్రిలో చేర్పారట—ఎవరో పుణ్యాత్ములు. ఈ దారుణ హింసాకాండకు కేవలం పగే కారణమని అంటున్నారు—పగగాక! సరదాగా యిలాంటి పనులు చేసేది—ఏమిటా! ఆమాత్రం కూడా రావన్నా...మేడమ్.

* * *

కేపటౌన్ ఇళ్ళు కొనుక్కోవడానికి ఎడ్వర్డ్ డెస్పైస్ అనే అతను, అతని స్నేహితుడు కెనెత్ స్మిత్ అనే అతను చేతులు కలిపారట. వారు ఇళ్ళు కొనుక్కోవడం సంగతి ఎలా వున్నా ఆ రాకపోకలవల్ల వారిద్దరూ ఒకరి భార్యను మరొకరు ప్రేమించారట. వీరే కాకుండా వారి భార్యలు కూడా ఒకరి భర్తను ఒకరు గాఢంగా ప్రేమించారట. విషయం



తెలుసుకుని స్నేహితులిద్దరూ తమ తమ భార్యల నుంచి విడాకులు పొంది, ప్రేమించిన పిల్ల(!)ల్ని చేసుకున్నారట. విడాకులకు అనుమతి యిచ్చిన కోర్టు ఈ ఆడవారికి వున్న సంతానం (ఒక్కొక్కరికి ఒక ఆడపిల్లా ఒక మగపిల్లాడూ వున్నారట.) ఎవరి సంతానం వారివద్దే ఉంచుకోవాలని పిల్లల సొంత తండ్రులు తమ పిల్లలకు భరణం యివ్వాలని తీర్పు చెప్పారట— టీజ్ ఫెంటాస్టిక్.

నిద్రపోతున్న యువతిపై ద్రావకం

అంగోణం తాలూకా అణవర్తి గ్రామ పేటకు చెందిన 25 ఏళ్ళ కళ్యాణి అనే ఆమె బయట వరండాలో నిద్రపోతుండగా ఎవరో ఆమె ముఖంమీద ద్రావకం పోశారట. నిజంగా స్వతంత్ర భారత దేశంలో అందరికీ స్వతంత్రం—ఎవరేమని చేయ దలచుకున్నా—ఎక్కువైపోయింది. ●

అగ్గిపిడుగు

ప్రజల బలహీనత ప్రభుత్వానికి తెలుసు. అందుకే లాటరీ ప్రవేశపెట్టింది. అది ఎంతబాగా ఆదరణ సంపాదించుకొన్నదో అందరికీ తెలిసిందే. వినోదానికి సంబంధించిన ప్రేక్షకుల బలహీనత ఎరిగిన వారిలో విఠలాచార్య ప్రథములు. అందుకే ఆయన జానపద చిత్రాలు నిర్మించి దిగ్విజయం సాధిస్తున్నారు!

శ్రీ విఠల్ కంబైన్స్‌వారి 'అగ్గిపిడుగు.' కథ ఊహకందని వేగంతో పరుగెడుతుంది. కథ సన్నివేశాలని తరుముతుంది, సన్నివేశాల వేగాన్ని అందుకోడానికి ఆపసోపాలు పడిపోతారు నటీనటులు. ఈ పరుగు పందెంలో నటీనటుల సహజ నటనా చాతుర్యాన్ని బయటికి రప్పిస్తూ తన ప్రతిభని వెల్లడి చేసుకున్నారు దర్శకుడు బి. వి. శ్రీనివాస్. పదిహేను రీళ్ళచిత్రమూ ఇంత వేగంగా పరుగెత్తిన మూలాన్నో ఏమో పదిహేను నిమిషాల్లో అయిపోయినట్టనిపిస్తుంది. కథ, స్క్రీన్‌ప్లే, నిర్మాణ బాధ్యతలన్నీ దర్శకుని చేతులోనే వుంచుకుని ఇంత సామర్థ్యంతో చిత్రీకరించడం సామాన్యమైన పనిగా తోచదు. విఠలాచార్య నిర్వహణలోనే వుంది మాయాజాలమంతా!

అగ్గిపిడుగులో కథని కథగా తీసుకునేకంటె మాయా, మంత్ర, భీకర, వినోద, శృంగార సన్నివేశాల పోగు అంటే బాగుంటుంది. పిల్లి ఎంకరితో సహా ఎన్నో సన్నివేశాలు ఎన్నో కథలుచెప్పి అసలు కథకి వన్నెతేవడం ఒక గొప్ప విశేషం. వొళ్ళు గగుర్పొడిపించే సాహసకార్యాలని చెమ్మూదుష్ట శిక్షణతో మామూలుగానే కథ పూర్తవుతుంది. ఇందులో ప్రతిసంఘటనా ప్రేక్షకుని మనసుని ఆకట్టుకునేంత నేర్పుగా చిత్రీకరించడం జరిగింది. ఒకే చిత్రంలో ఇన్నిరసాలు గుప్పించడం విఠలాచార్య కొక్కరికే తగును. ఆ వారసత్వాన్ని బి. వి. శ్రీనివాస్ తీసుకున్నారు. ప్రశంసనీయమైన విషయం.

ఇందులో ముఖ్యంగా కొట్టొచ్చినట్టు కనిపించేది కళాచాతుర్యం. ఎంతో కౌశలంతో దృశ్యాలని మూడ ముచ్చటచేసిన బి. నాగరాజన్ కృషి మెచ్చుకోతగ్గది.



'అగ్గిపిడుగు'లో
రామారావు, రాజశ్రీ

సాహసాలని దరహాసాలతో ఎదుర్కొని జయించగలశక్తి అగ్గిపిడుగుకే కాదు, ఆ పాత్రలోని రామారావు కూడా అంతటి ప్రజ్ఞావంతులే అని ఆయన నటనద్వారా ప్రస్ఫుటం చేశారు. రాజశ్రీ మనోజ్ఞమైన హావభావాలు ప్రేక్షకులను గిలిగింతలు పెట్టకపోవు. వున్న అవకాశంలోనే ఎన్నదగిన నటన కనబరచారు రామకృష్ణ. విజయలలిత తన పాత్రని చక్కగా పోషించింది. ఇతర ముఖ్యపాత్రలని త్యాగరాజు, ముక్కామల, మీనాకుమారి మొదలైనవారు పోషించారు.

విజయా కృష్ణమూర్తి సంగీతం చిత్రానికి నిండుతనం కూర్చింది. జి. కె. మూర్తి రచన చేశారు. హెచ్. యస్. వేణు కెమెరా రమణీయంగా చిత్రీకరించి సన్నివేశాలకి మంచి వగిపి పెట్టింది. గోవిందస్వామి కూర్పుచేశారు.

భూత ప్రేత పిశాచాలతో నిండిన కథని సకలజన మనోరంజకంగా, టిక్కట్టు విలువకు పూర్తి సహోదాన్ని అందించే విధంగా నిర్మించిన విఠల్ కంబైన్స్‌వారు అభినందనీయులు.

—సీత రాజా

సినిమా

'మూగమనసులు' నాయిక శ్రీమతి సావిత్రి ఆ చిత్రాన్ని తమిళంలో నిర్మిస్తున్నారు. 'ప్రాప్తం' అని పేరు పెట్టారు. శ్రీ నాగేశ్వరరావు ధరించిన పాత్రను శ్రీ శివాజీ నటిస్తున్నారు. రాధ భూమికను సావిత్రిగారే ధరిస్తున్నారు. తెలుగులో శ్రీమతి జమున పోషించిన పాత్రను తమిళంలో ఒకకొత్త అమ్మాయి పోషిస్తుంది. ఆ 'అమ్మాయి' తెలుగు ప్రేక్షకులకు పరిచితురాలే. ఆమె మరెవ్వరోకాదు, 'ఆడపడుచు'లో శ్రీ రామారావుకు చెల్లెలిగా, 'ఆత్మీయులు'లో శ్రీ నాగేశ్వరరావు సోదరిగా నటించిన కుమారి చంద్రకళయే. తమిళంలో యామె నటిస్తున్న మొదటి చిత్రం యిదే.

* * *

చంద్రకళ ఏ పాత్రనయినా అవలీలగా పోషించగలదని 'మాతృదేవత' 'తల్లా పెళ్ళామా' చిత్రాలు నిరూపిస్తాయి. ఆమె 'నటన'పై శ్రీమతి సావిత్రికి వున్న నమ్మకమే 'ప్రాప్తం'లో గౌరి పాత్ర యివ్వబడినందుకు కారణం. సావిత్రి గారి నమ్మకాన్ని వమ్ము చెయ్యక ఆ పాత్రలో రాణించగలిగితే తమిళతెరపై చంద్రకళ ఒక ధ్రువతారగా ప్రకాశించగల అవకాశం ఎంతేని వుంది. ఇంతవరకు చంద్రకళ ధరించిన పాత్రలన్నీ ఒక ఎత్తు; 'ప్రాప్తం'లోని పాత్ర ఒకఎత్తు.

* * *

శ్రీమతి సావిత్రి దర్శకత్వంలో తయారైన 'మాతృదేవత' చిత్రం ప్రతిగృహిణీ చూడవలసిన చక్కటి కుటుంబ చిత్రం; స్త్రీకి—సహనం, ఆత్మవిశ్వాసం, భర్త అనురాగం ఆభరణాలు అని చాటి చెప్పే చిత్రం 'మాతృదేవత'! శ్రీ ఎం. పూర్ణచంద్రరావు, చంద్రశేఖర్లు నిర్మించిన ఈ చిత్రానికి శ్రీ సత్యాత్మ స్క్రీన్‌ప్లేని, మాటలను సమకూర్చారు. శ్రీ మహదేవన్ వినిపించిన సంగీతం పాటల రచయిత భావాలకు తగ్గట్టువుంటే, ఆ భావాలను ప్రేక్షకులకు తెలిసేటట్టు గాయకులు పాడడంవల్ల సన్నివేశాలకు గట్టిపట్టు యేర్పడిందనే చెప్పాలి. శ్రీ ఎన్. టి. రామారావు, శోభన్‌బాబు, నాగ



'సిపాయిచిన్నయ్య'లో జగ్గయ్య, పండరీబాయి, భారతి



'మా మంచిఅక్కయ్య'లో రాజశ్రీ, కృష్ణ

సినిమా

భూషణం, రేలంగి, ప్రభాకరరెడ్డి, రాజబాబు, జగ్గారావు, సాక్షిరంగారావు, సావిత్రి, చంద్రకళ, హేమలత, సురేఖ ప్రధాన పాత్రలను పోషించిన యీ చిత్రానికి శేఖర్‌సింగులు ఛాయను, మూర్తి కూర్పును నిర్వహించారు. 'మాతృదేవత'ను మీకు నవంబరు ఏడవ రోజునుండి చూపించే యేర్పాట్లను పూర్ణా పిక్చర్స్ చేస్తున్నారు.

* * *

పెద్ద హీరోలుంటేనే చిత్రాలు విజయవంత మవుతాయి అనే నమ్మకం మన పరిశ్రమలో చాలామందికుంది. తారాబలం ఎలా ఉన్నా చిత్రం బాగుంటే నిలబడుతుంది అని 'మనుషులు మారాలి' చిత్రం నిరూపించింది. ఈ చిత్రంలో శారద కథానాయిక; శోభన్ నాయకుడు. శారద తెలుగు చిత్రాలలో నాయికగా నటించడం యిదే మొదటిసారి కాకపోయినా ఆమె నటన ప్రతి హృదయాన్ని కదలించి వేసింది; ఈ చిత్రంలోనే వందచిత్రాల కథానాయికలకు లభించే పేరును శారద సంపాదించ గలిగింది. అలాగే శోభన్ బాబుకు కూడా ఈ చిత్రం మంచిపేరు తెచ్చింది.

'మనుషులు మారాలి' చిత్రం విజయవంత మయినందుకు చాలావరకూ కారణ కర్త 'అన్నపూర్ణ' వద్దనుండి 'అదృష్టవంతులు' వరకు బాక్సాఫీస్ దర్శకుడిగా పేరందిన శ్రీ వి. మధుసూదనరావే; చిన్నపాటు కూడా తను అనుకున్న ఎఫెక్టు వచ్చేదాకా పట్టువిడవకపోవడం శ్రీ మధుసూదనరావు దర్శకత్వంలో ప్రత్యేకత.

ప్రస్తుతం శ్రీ వి. మధుసూదనరావు వీనస్‌వారి తెలుగు చిత్రాన్ని, హిందీ చిత్రాన్ని డైరెక్టు చేస్తున్నారు. ఇవిగాక జెమినీ నిర్మించనున్న హిందీ '[illegible]', వాసుమేనన్ నిర్మించనున్న కొత్త హిందీ చిత్రాన్ని డైరెక్టు చెయ్యగలరని తెలుస్తోంది.

* * *

ఈ మధ్య ఛాయాగ్రాహకుడు శ్రీ సి. ఎస్. ఆర్. స్వామి తన ప్రాణాలకు తెగించి ఒకషాట్ తీసారు. ఆ రోజు పద్మావతిఫిలింస్ షూటింగులో విజయలలిత


డ్యాన్సు చిత్రీకరించ బడ్డాంది. దర్శకుడు శ్రీ మల్లికార్జునరావు శ్రీ స్వామికి 'స్వామిగారు, విజయలలితను ఏటవాలుగా (డ్యాన్సు పోజులో) షాటుతీస్తే, ఎఫెక్టు బాగా వస్తుంది. ఎలాతీస్తారో మీయిష్టం' అన్నారు 'ఓ ఎస్' అన్నారు స్వామి. ఒక పలకను త్రాటికికట్టి ఆ పలక పై స్వామి ఏరోప్లెక్స్ కెమరాను చేతిలో పెట్టుకుని ప్లోర్‌టాప్‌కి వెళ్ళి, అంత ఎత్తునుండి కెమరాను త్రిప్పుతూ పదిషాట్లను వివిధ కోణాల్లో తీసారు. షాటుకాగానే స్వామి దిగి వచ్చారోలేదో అలాగా మూర్ఛిల్లారు. మేమంతా ఏమయిందోనని కంగారు పడ్డాం.



'మెరుపు వీరుడు'లో లక్ష్మి

పదినిమిషాల్లో తెప్పరిల్లిన స్వామిని సెట్లోవున్న ప్రతిఒక్కరు మనసారా అభినందించి ఆయన ధైర్యాన్ని మెచ్చుకున్నారు.

'ఈ షాటు తీసేందుకు 1,500 అడుగుల ఫిలిం అయింది' అని మల్లికార్జునరావు చెపుతూ, శ్రీ స్వామి 'ప్లాట్లో అందడు' అని శ్లాఘించారు. ఈ చిత్రంలో మీరింతవరకు చూడని (తెలుగు తెరపై) నృత్యాలు, పయిట్సు, ఛేజింగ్సు వుండగలవని నిర్మాత చెప్పారు. 'ఇది నా చిత్రం కాబట్టి, నా ఓపికకు తగ్గట్టు ఎంత డబ్బయినా



'లవ్ కేలబింబాలు' లో విజయనిర్మల, కృష్ణ, మీనాదేవి.

తెరపై "ముద్దు" కావాలా? వద్దా?

కట్టుబొట్టు గౌరవం కలకాలం ఉండాలి...

రాజశ్రీ.

మనం భారతీయులం. మన 'కట్టు' 'బొట్టు' కు ప్రత్యేక గౌరవం ఆదినుండియిస్తున్నారు ఆ గౌరవం కలకాలం వుండాలనేదే నా అభిమతం.



ప్రాముఖ్యం యివ్వటం అనవసరం

రామకృష్ణ :

ఈ ప్రశ్నకు యింత ప్రాముఖ్యం యివ్వడం అనవసరం. కోస్లా కమిటీ సిఫారసులను ప్రభుత్వం ఆమోదించినా మనం ఆచరణలో పెట్టడం దుస్సాధ్యం. మనం చూపిస్తున్న కౌగిలింతలకే ప్రజలు ఈలవేసి గేలిచేస్తున్నారు. ఇక ముద్దులుంటేనా ?!

పరిశుద్ధత పోయి మలినమవుతుంది...

శోభన్‌బాబు :

ఈ ప్రశ్నకు జవాబిచ్చే సామర్థ్యం నాకులేదు. ఐనా ఒక్కటి చెప్పగలను. గుప్తంగా పవిత్రంగా ఎంచబడే వస్తువును బహిర్గతంచేస్తే, ఆవస్తువుయొక్క పరిశుద్ధతపోయి, మలినమౌతుంది. 'ముద్దు' కూడా అంతే.



సేకరణ : శ్రీనివాస్



'అందంకోసం. పందెం' రాజనాల, విజయలలిత

సినిమా

ఖర్చుపెట్టి తెలుగు ప్రేక్షకులకు సరి కొత్త ట్రెండ్‌గల చిత్రాన్ని చూపించ దలచాము'. అన్నారు మల్లికార్జునరావు. ఈ చిత్రంలో కృష్ణ, విజయనిర్మల, విజయలలిత, రాజబాబు, జగ్గారావు, పహిల్వాన్ కాంతారావు ముఖ్యపాత్రధారులు. ఈ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, వెంకట్రావు ఆర్టును, స్వామి కెమరాను చేపట్టారు. శ్రీ ఆరుద్ర రచన సాగించారు.



'మనుషులు మారాలి'లో శోభన్ బాబు, శారద

మీకు తెలుసా?

వంగదేశాన్ని వదిలి బొంబాయికి వచ్చిన మొదటి నటుడు శ్రీ అశోక్ కుమార్ అట.

నేటి దేవిక సినిమారంగాన్ని ప్రవేశించిన మొదట్లో ఆమె పేరు ప్రమీల

హాలీవుడ్ నటి శ్రీమతి సోఫియా లారెన్‌కు రోమ్‌నగరంలో ఒక పెద్ద భవంతి వుంది. తన వివాహానికి రోమ్ నగరం అడ్డు చెప్పినందువల్ల, ఆమె తన యింటిని అమ్మేసిందట.

హిందీ చిత్రంలో ప్రప్రథమంగా 'నాదస్వర కచ్చేరి'ని ప్రవేశ పెడుతున్న ఘనత తమిళ నిర్మాత శ్రీ ఎం. వి. రామమూర్తికి చెందుతుంది.

* * *

'అమాయకుడు' చిత్రంలోని పాటలన్నీ ప్రజాదరణ పొందాయి. ఆ చిత్రానికి సంగీతాన్ని వినిపించిన నిర్దేశకుడు పేరు పొందిన వ్యక్తికాదు. కానీ ఆయన ట్యూన్సు పాప్యులరయినాయి. ఆయన పేరు శంకర్; 'అమాయకుడు' ఇప్పుడు శ్రీ శంకర్‌కు ఒక పెద్ద సంస్థనుండి పిలుపు వచ్చింది. ఆ సంస్థకు అధినేత 'వింత కాపురం' నిర్మాత శ్రీ వి. వెంకటేశ్వర్లు అంటే పద్మశ్రీ నిర్మిస్తున్న 'అల్లుడే మేనల్లుడే' చిత్రానికి శ్రీ శంకర్ సంగీత సారధి.

* * *

మొదటిపాట రికార్డింగుకు నేను వెళ్లాను. పాటకు శ్రీ శంకర్ వుపయోగించిన వాయిద్యాలు, ఆ వాయిద్యాలను శంకర్ వినియోగించుకున్న తీరు చూసిన నేను 'యింతటి ట్యాలెంటెడ్ వ్యక్తిని


చిత్రకల్పన
బుద్ధిమంతుడు
దర్శకుడు బాపు
నిర్మాత N.S. మూర్తి • రచన ముళ్లపూడి వెంకటరమణ
లక్ష్మీ ఫిలింస్
సంగీతం K.V. మహదేవన్



'శ్రీదేవి'లో ...రాణి, రాజబాబు, రాధాకుమారి.



ప్రవీణా పిక్చర్స్ వారి '[illegible]' చిత్రంలో వాణిశ్రీ, కృష్ణ.

సినిమా

మన పత్రికను చాలా ఆలస్యంగా గుర్తించిందో అనిపించింది.

* * *

సంగీతాభిమానులు (శ్రొతలు) చాలా మంది కాబట్టి మీకు మరొక కొత్త వార్తను తెలియచేస్తాను; 'నిండు సంసారం' నిర్మాత శ్రీ గంగాధరరావు ప్రపంచ ప్రఖ్యాతి బడసిన సంగీత దర్శకులు శంకర్‌జైకిషన్ గార్లను తమ తెలుగు చిత్రానికి అంగీకరింప చేసారు. శ్రీ పుండరీకాక్షయ్య శ్రీ మహమ్మద్‌రఫీ గానామృతాన్ని తెలుగు ప్రేక్షకులకు వినిపింపచేస్తే, శ్రీ గంగాధరరావు మరొక అడుగు ముందుకెళ్ళారు. ఈ చిత్రంయొక్క రికార్డింగు కార్యక్రమం బొంబాయిలో జరుగుతుంది. మన గాయక శిఖామణులు శ్రీయుతులు ఘంటసాల, సుశీల పాడారు. అంతేగాక, గాయని శారదకూడ ఒక పాటను పాడగలరని తెలుస్తోంది. శ్రీ ఆరుద్ర రచన సాగించి, శ్రీ సి. ఎస్ రావు దర్శకత్వం నిర్వహించే ఈ చిత్రంలో శ్రీ ఎన్. టి. రామారావు కథానాయకుడు.


* * *

'జగత్ కిలాడీలు' చిత్రంలో అపూర్వంగా నటించిన శ్రీ ఎస్. వి. రంగారావు అద్భుతంగా నటించిన 'బందిపోటు భీమన్న' త్వరలోనే విడుదల కాగలదని దర్శకుడు శ్రీ ఎం. మల్లికార్జునరావు వెల్లడించారు. ఇటీవల శ్రీశైలంవద్ద మన్న 'అహోబిలం'వద్ద కొంత షూటింగును, నంద్యాల గిద్దలూరురోడ్డు మధ్యనున్న రైల్వేవంతెన మీద కొంత షూటింగును జరిపారు. ఈ అవుట్‌డోర్ షూటింగులో రంగారావు, కృష్ణ, విజయనిర్మల, రాజబాబు, మీనాకుమారి; జగ్గారావులు పాల్గొన్నారు. శ్రీ స్వామి బ్రహ్మాండమయిన షాట్లను తీసారని తెలుస్తోంది. శ్రీ బ్రహ్మయ్య నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని అతిత్వరలో విజయ పిక్చర్స్ విడుదల చేస్తారు.

* * *

మహేష్ మూవీస్ 'సిపాయి చిన్నయ్య' రీరికార్డింగు + మిక్సింగ్ పూర్తయింది. 'క్షత్రియులు' అక్టోబరు 24 వ శత దినోత్సవం చేసుకోబోతున్నది. ఆ థియే

టర్నలో 'సిపాయి చిన్నయ్య' విడుదల అవుతుందని తెలుస్తోంది. చిత్రంలో కథ బిగువుగా వుంది; ఆ బిగువయిన కథకు శ్రీ అక్కినేని దీటయిన నటన కథకు, భావాలకు దర్శకుడు శేషగిరిరావు తన భావనాశక్తిని మేళవించి సన్నివేశాలను రక్తికట్టించారు. శ్రీ ఎం. ఎస్. విశ్వనాథం మరపురాని మనోహరమయిన సంగీతాన్ని సన్నివేశ ప్రాధాన్యత కనుగుణ్యంగా విని పించి, చిత్రంలో హుషారును తెప్పించ డానికి ప్రయత్నించారు. శ్రీ రామానాయుడు డబ్బుకు వెనకాడక చిత్రం రిచ్‌గా వుండేట్టు నిర్మించారు. శ్రీ ఎస్. ఎస్. లాల్, భాస్కరరావులు (కెమెరా) పనితనం ప్రతి షాటులో కనిపిస్తుంది.



'అఖండుడు'లో గీతాంజలి

అలాగే శ్రీ భమిడిపాటి మాటలు మరపురాని ముత్యాలమూటలా అనిపించే విధంగా అమరాయి— అని రషెస్ చూసినవారు అభిప్రాయ పడుతున్నారు —ఈ చిత్రం నవయుగ ద్వారా విడుదలవుతుంది.

'తేనె మనసులు' శ్రీ కృష్ణ హీరోగా నటించిన మొదటి చిత్రం, ఇపుడొస్తున్న చిత్రాలలో హీరోగా కృష్ణ నటిస్తున్న చిత్రాలు మెండు; దానికి కారణం ప్రేక్షకుల ఆదరణ. ఇంతవరకు మీ అభిమాన వెండితెర నాయకుడిగా విరాజిల్లుతున్న శ్రీ కృష్ణ త్వరలోనే చిత్రనిర్మాత కాబోతున్నారు. ఈ చిత్రాన్ని శ్రీ వద్రపపాటి(?)రావు డైరెక్టు చేస్తారు. నవయుగా ఫిలింస్ విడుదల



'మా నాన్న నిర్దోషి'లో కృష్ణ, విజయనిర్మల

సినిమా డైరీ


● "మహా మంచి అక్కయ్య" షూటింగు వి. రామచంద్రరావు దర్శకత్వంలో అక్టోబరు 5 నుండి 12 వరకు వాహినిలో జరిగింది. ఈ చిత్రానికి శ్రీ ఆనందమోహన్ నిర్మాత.

● లలితా ఆర్ట్స్ "మాతృప్రేమ" అవుట్‌డోర్ షూటింగు శ్రీ జి. రామినీడు దర్శకత్వంలో పూండిలో 14, 15 తేదీల్లో జరిగింది. ఈ చిత్రాన్ని శ్రీ శోభన్ మల్(?) నిర్మిస్తున్నారు. విజయలలిత, శోభన్‌లు పాల్గొన్నారు.

● శ్రీకాంత్ పిక్చర్స్ "కళ్యాణమండపం(?)" షూటింగు అక్టోబరు 12, 13 తేదీల్లో వీనస్ స్టూడియోలో జరిగింది. వాణిశ్రీ కృష్ణలకు సంబంధించిన పాటను వి. రామచంద్రరావు చిత్రీకరించారు.

● పద్మశ్రీ పిక్చర్స్ "అల్లుడే మేనల్లుడే" షూటింగు అక్టోబరు 12 రాత్రి ఏడున్నర గంటలకు శారదా స్టూడియోలో ప్రారంభమైంది. ఈ చిత్రాన్ని వి. వెంకటేశ్వర్లు నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి శ్రీ పి. పుల్లయ్య దర్శకుడు.

● "తాళిబొట్టు" షూటింగు వీనస్‌లో అక్టోబరు 9, 10 తేదీల్లో శ్రీ మాధవరావు దర్శకత్వంలో జరిగింది. విజయనిర్మల, బాలబాలికలు కొందరు పాల్గొన్నారు. ఈ చిత్రాన్ని వెంకట్రామరాజు నిర్మిస్తున్నారు.



పద్మావతి ఫిలింస్‌వారి తొలి చిత్రానికి యిటీవల విజయా గార్డెన్స్‌లో పాట రికార్డింగ్‌తో ప్రారంభం జరిగింది. అసోసియేట్ ప్రొడ్యూసర్ బాబు, దర్శకుడు మల్లికార్జునరావు, సంగీత దర్శకుడు మహదేవన్, యూండి, రికార్డిస్ట్ స్వామినాథన్‌లను యీ చిత్రంలో చూడవచ్చును.


సినిమా

చెయ్యగలరని, తెలుగులో హీరోగా నటిస్తున్న కృష్ణ నిర్మాతగా కూడా నిలబడగలరని ఆశించవచ్చు.

* * *

ప్రతి సంవత్సరం బొమ్మలకొలువు పెట్టడం, ఆడంబరంగా పండుగ జరపడం, పేరంటాలకు ఆహ్వానమిచ్చి వ్రతకలను పంపడం ప్రముఖనటి శ్రీమతి జమునగారి ఆచారం. సంక్రాంతి యొక్క పెద్ది రోజు యిందనంగా శ్రీమతి జమున తన యింటిని బొమ్మలతో అలంకరించడం అలవాటు. ఈ సంవత్సరం ఆమె హైద్రాబాదులో తన ముద్దుల పాపాయిని ఆడిస్తూ నవ్విస్తూ, ముద్దెట్టుకుంటూ మాతృదేవతగా తన విధిని నిర్వర్తిస్తూ, ఎనలేని ఆనందామృతాన్ని అనుభవిస్తున్నారు.

—శ్రీనివాస్



లాంక్‌షైర్‌లో జరిగిన అందాల పోటీల్లో 'మిస్ గ్రేట్ బ్రిటన్'గా ఎన్నికైన 19 ఏళ్ళ కుమారి ఎవనా హార్ట్, కొలతలు 36, 24, 36.

ఒకే ట్యూబుతో ఐదు రకాల ఫినిష్‌లు!

- విధోపయుక్తమైనది—ఒక ట్యూబును వివిధ అప్‌కొలైట్ బేస్ పెయింట్లతో వాడవచ్చును. వెంటనే మీకు నచ్చిన ఫినిష్‌లు—అద్దము వంటి మెరుగు, మందమైన మెరుగు, మేట్ (తళతళలాడని) మెరుగు, హేమర్, మెటాలిక్ వంటి ఫినిష్‌లు—వస్తాయి.
- వీటికి అప్‌కొలైట్ బేస్ పెయింట్లను ఎంచుకోండి: సింథెటిక్ ఎనామిల్, అక్రిలిక్ ఎమల్షన్, డెకోప్లాస్ట్ వాల్ ఫినిష్, సింథెటిక్ మేట్, హేమర్ మరియు మెటాలిక్ మరియు అక్రిలిక్ వాషబిల్ డిస్టెంపర్.
- కావలసిన రంగు తక్షణమే తెచ్చేది మేజిక్‌టచ్.

మేజిక్‌టచ్

కావలసిన రంగును తక్షణమే తెచ్చేది



ఎక్కడ రంగు కావలెనో
అక్కడ
ఏషియన్ పెయింట్స్

ఏషియన్ పెయింట్స్

ΣPE-AIYARS. A 192A TEL.

సంస్కృత భాషా ప్రశస్తి

(సంస్కృత పాఠాల 8 భాగాలు. మూలకర్త: సాహిత్య వాచస్పతి, గీతాలంకార శ్రీ శ్రీపాద దామోదర సాత్వలేకర్. అనువాదకులు: శ్రీ గడ్డమణుగు మోహనరావు, శ్రీ కె. వై. ఎల్. నరసింహారావు. పరిష్కర్త: శ్రీ వల్లెపూర్ణ ప్రజ్ఞాచార్యులు. ఒక్కొక్క భాగం వెల 1 రూ. ప్రకాశకులు: గీతా ప్రచారక పరిషత్ సంస్కృత పాఠశాల, మహబూబాబాదు, వరంగల్లు జిల్లా.)

ప్రపంచంలోని నాగరిక భాషలన్నిటిలోనూ సంస్కృత భాష అతిప్రాచీనమైనది. ప్రాచీన పాశ్చాత్య భాషలైన గ్రీకు, లాటిన్ మున్నగునవి సంస్కృతంతోడి సాహచర్యం పొంది వున్నవి. భారతీయ నాగరకత, శాస్త్రీయ విజ్ఞానం సంస్కృతం మీదనే ఆధారపడి ఉన్నాయి. సంస్కృతంలో పాండిత్యం సంపాదించిన వారికి ఇతర భారతీయ భాషలు సులభంగా అర్థమవుతాయి. వారు వారి వారి భాషల్లో ఉత్తమ గ్రంథాలను రచించడానికి కూడా సమర్థులై వుంటారు.

మనదేశంలో పాశ్చాత్య పరిపాలన రాకపూర్వం సంస్కృత భాషకే ప్రాముఖ్యం వుండేది. దేశభాషలు దాని తర్వాతి స్థానం. ఇంగ్లీషు వారి హయాములో సంస్కృతం స్థానాన్ని ఆంగ్లభాష ఆక్రమించింది. సంస్కృతం చదివేవారికి ప్రోత్సాహం లేక అది క్షీణ దశకు వచ్చింది. మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత సంస్కృతానికి ప్రాముఖ్యం వస్తుందని ఆశ వుండేది. కాని కేంద్రం కొన్ని గ్రంథాల ప్రచారానికి పూనుకొనడం, కొద్దిమంది సంస్కృత విద్వాంసులను సత్కరించడం తప్ప మరే అభివృద్ధినీ అనుకరించలేదు. కొన్ని రాష్ట్రాలు సంస్కృతాన్ని పాఠశాలల్లోంచి తీసివేయడం కూడా జరుగుతున్నది. రాజకీయాలు విద్యారంగంలో ప్రవేశించడంవల్ల గతిలేనిది అవుతున్నది సంస్కృతమే. కొందరు ఉత్సాహంతో సంస్కృతాన్ని నేర్చుకోవాలని అభిలషించినా, ప్రారంభంలోనే కఠిన పద్ధతిలో వుండే పుస్తకాలు ఆ ఉత్సాహాన్ని కుంగదీసేటట్లు ఉన్నాయి.

భారతీయ సంస్కృతినీ, విజ్ఞానాన్నీ నిలపడానికి సంస్కృత భాషా వ్యాప్తి అవసరమని మహావిద్వాంసులు శ్రీ శ్రీపాద దామోదర సాత్వలేకరు గారు భావించారు. ఆయన ఝాన్సీ లక్ష్మీబాయి వంశానికి చెందిన త్యాగశీలురు. ఉదార హృదయులు. మహామేధావులు. గొప్ప చిత్రకారులు. వారు ఎంతో పరిశీలన దృష్టితో ఇతరుల విషయం అక్కర లేకుండా స్త్రీపురుష భేదముగానీ బాల వృద్ధ భేదముగానీ లేకుండా అందరూ స్వయంగా చదువుకుని సులభంగా సంస్కృత భాషా జ్ఞానాన్ని సంపాదించడానికి అనుకూలంగా ఇరవై నాలుగు తరగతులుగా పాఠ్యగ్రంథాలను వ్రాశారు.

భారతదేశమంతటా విశేష వ్యాప్తి వహించి వున్న హిందీ భాషలో ఈ గ్రంథరచన జరిగింది. సంస్కృతంలో సాధారణ జ్ఞానం సంపాదించడానికి వద్దెనిమిది భాగాలు చదివిన చాలును. తక్కిన భాగాలు వేద పరీక్షలకు సంబంధించినవట! వాటిలో ఎనిమిది భాగాల ఆంధ్రీకరణం ప్రస్తుత పుస్తక సంచయం.

ఇదివరలో ఉన్న పద్ధతి వేరు. సంస్కృతం నేర్చుకోవాలంటే మొదట దేవనాగరి లిపిని నేర్చుకోవాలి. తర్వాత నామవాచకాదులు, తర్వాత క్రియాపదాలు చెప్తారు. లిపి నేర్చుకొనడానికే శ్రమపడేవారికి నిరుత్సాహం కలుగుతుంది. ఈ పాఠ్యపుస్తకాలలో దేవనాగరి ప్రమేయమే లేదు. సంస్కృతాన్ని ఏ లిపిలోనయినా సులభంగా నేర్చుకోవచ్చు. ఈ పాఠాలనీ పూర్తిగా తెలుగు లిపిలోనే ఉన్నాయి. ఇది అందరికీ ఉపయోగపడే పద్ధతి.

ఈ పుస్తకాల్లోని మొదటి మూడు భాగాలూ సంస్కృత భాషను సాధారణంగా పరిచయం చేసేవి. నాల్గవ భాగం సంధికీ, ఐదవ ఆరవ భాగాలు విశేష రూపాలకూ చివరి రెండూ పుం, స్త్రీ, నపుంసక లింగాలకూ సంబంధించి ఉన్నాయి.

మొదటి పుస్తకంలో రెండేసి పదాల వాక్యాలు ప్రారంభించబడి చివరకు కథ రూపమైన పాఠాలు ఇవ్వబడినవి. ప్రతి సంస్కృత పదానికీ తెలుగులో అర్థం కొన్ని పాఠాల వరకూ ఉన్నాయి. తర్వాత స్వయంగా ఊహించడానికి అవకాశం ఇవ్వబడింది. రెండవ పుస్తకం మొదటి పుస్తకం మాదిరి గానే కొంత విస్తృత పద్ధతిలో ఉన్నది. ఇందులో సులభంగా అర్థమయ్యే శ్లోకాలూ, వాటి అన్వయక్రమమూ చూపబడుతూ పుస్తకం చివర కంఠస్థం చెయ్యడానికి తగిన శ్లోకాలు కొన్ని అర్థజ్ఞానానికి అనుకూలమైన శ్లోకాలు కొన్ని ఉన్నవి. మూడవ పుస్తకంలో పద్య మధ్య భాగంలో అర్థం సవ్యకుండేటట్లు కేవలం సంస్కృతంలో వుండే పాఠాలు చేర్చబడ్డాయి. ఇది స్వయం పరిశీలనకూ భాషా గతికి సంతో ఉన్న యోగకరమైన పద్ధతి. సంస్కృత పాఠాల్లో కొన్ని సంధి చెయ్యబడని వాక్యాలూ సంధిచేసిన వాక్యాలూ వేర్వేరు అభ్యాసాలుగ ఇవ్వబడినవి. కొన్ని సమాసాలూ ఇవ్వబడినవి.

చతుర్థ భాగంలో సంధి వివరణ సులభమైన సూత్రాలతో కూడా ఉన్నది. సంధి గురించి తెలుసుకొనుటకు ఇది చాల వరకూ ఉపయోగిస్తుంది. కొని శ్లోకాలూ, వాటి పద విభాగం అన్వయక్రమం కూడా ఇందులో ఇవ్వబడినవి. తర్వాతి భాగంలో మొదట పదవిభాగం ఇయ్యబడిన పాఠాలు తర్వాత సంధి చేసి వ్రాయబడినవి. ఈ పుస్తకంలో శ్లోకాలకూ, వాటి పదచ్ఛేదనమున్న యాలకూ కొన్ని కథాంశాలకూ ప్రాముఖ్యం చూపబడింది. ఆరవభాగంలో ఐదవ పుస్తకంలో చెప్పినవే విశేష పద్ధతిలో ఉన్నవి. స్వయం కృషికి సరిపడిన వచన పాఠాలు చేర్చబడ్డాయి. శ్లోకాలకు అన్వయక్రమంలో అర్థం చూపబడినవి. ఏడవభాగంలో నామవాచకములకు ఏడు విభక్తుల రూపాలు ఏర్పడే పద్ధతి, క్రియా పదాల రూపాలూ వివరించబడ్డవి. ఎనిమిదవ భాగం ఏడవ భాగానికి పూరకం. ఇందులో విభక్తి రూపాల మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకోబడింది.

సులభంగా సంస్కృత భాషను ఇంటిలోనే—దేవనాగరి లిపితో అవసరం లేకుండా నేర్చుకొనదలచిన వారికి ఈ పాఠాలు ఉపకారకాలు. ఇవి శ్రీ శృంగేరి శంకరాచార్యస్వామి వారు మున్నగు మహామహుల ప్రశంసలు పొంది, చాలా సంస్కృత పాఠశాలల్లో పఠనీయంగా నిర్ణయింపబడ్డాయి. దీనిని బట్టే వీని ప్రాశస్త్యం వెల్లడి అవుతున్నది.

సంస్కృత భాషాభిమానం గల ఆంధ్రులందరూ ఈ పాఠాల పుస్తకాలు తగిన ఆదరవంతో ప్రోత్సాహమిస్తారని ఆశిస్తున్నాను.

—అంగీరస

చిత్ర ప్రభ

సచిత్ర సినిమా వారపత్రిక. సెప్టెంబరు 20 వ తేదీగల పత్రికను అక్కినేని జన్మదిన ప్రత్యేక సంచికగా వెలువరించారు. ఇందులో శ్రీ అక్కినేని నాగేశ్వరరావుపై వ్యాసాలు ప్రశంసలు వున్నాయి. ప్రతి పై. 25 పైసలు, సంపాదకులు శ్రీ యస్. రాజేశ్వరరావు, జి. టి. రోడ్, గుంటూరు—3.

Edited, Printed and Published by S. Radhakrishna at the Andhra Patrika Press; 6 & 7, Thambu Chetty Street, Madras-1. Chief Editor: S. Sambhu Prasad.


Remy®
Remy®
BORATED
TALCUM POWDER
BEAUTY AIDS